వాయిస్ (గత వారం గుండెల్లో పెట్టుకున్న ...)
ఇతర రాష్ట్రాలు, ప్రపంచ దేశాల ముఖ్యమైన పరిణామాలు
సామాజిక, ఆర్థిక, రాజకీయ పుస్తక సమీక్షలు
ప్రతి ఆదివారం 'వార్త' మెయిన్‌లో ఒక పూర్తి పేజీ

epaper.vaartha.com WWW.VAARTHA.COM

తెలుగు జాతీయ దినపత్రిక
# వార్త

తాడేపల్లిగూడెం
fb.com/vaartha

కోర్బా గ్యాంగ్ రేప్ కేసులో ఐదుగురికి మరణ శిక్ష
10 కోట్లు దాటిన మహాకుంభ్ సందర్శకులు
5

Published from Tadepalligudem, Vijayawada, Hyderabad, Visakhapatnam, Rajahmundry, Guntur, Nizamabad, Ongole, Warangal, Tirupathi, Kadapa, Kurnool, Anantapur, Karimnagar, Mahabubnagar, Khammam, Nellore, Nalgonda, Srikakulam

24-1-2025 శుక్రవారం సంపుటి: 30 సంచిక: 356 పేజీలు: 10+4 వెల: 6.50

## ఫిబ్రవరి 6న కేబినెట్ భేటీ

**విజయవాడ.జనవరి23,ప్రభాతవార్తప్రతినిధి:** ఎపి కేబినెట్ సమావేశం వచ్చే నెల 6న జరగనుంది. ఈ సమావేశంలో కీలక పథకాలకు గ్రీన్ సిగ్నల్ ఇవ్వనున్నట్లు తెలుస్తోంది. ప్రస్తుతం సిఎం చంద్రబాబు విదేశీ పర్యటనలో బిజీగా ఉండగా, రావడం రావడమే ఇచ్చిన హామీలను నెరవేర్చేం దుకు చంద్రబాబు కేబినెట్ సమావేశం నిర్వహిస్తు న్నట్లు సమాచారం. ఎన్నికల సమయంలో సూపర్ సిక్స్ హామీలను ఇచ్చిన సిఎంచంద్రబాబు వాటిలో దీపం 2.0 పథకాన్ని అమలు చేశారు. అలాగే రాష్ట్రంలో అధ్వాన్నంగా ఉన్న రహదారుల అభి వృద్ధికి శ్రీకారం చుట్టారు. అంతేకాకుండ ఉన్నత పాఠశాలల వరకు పరిమితమైన మధ్యాహ్న భోజనం స్కీమ్‌ను ఇంటర్‌కు పొడిగించారు. ధాన్యం అమ్మిన రైతులకు 24 గంటల్లో నగదు జమ చేశారు. అంతేకాదు రూ. 6600 కోట్ల రూపాయల వివిధ బకాయిలను కూడ క్లియర్ చేసినట్లు ప్రభుత్వం తెలుపుతోంది.

ఈ దశలో సూపర్ సిక్స్ హామీల అమలుపై వైసీపీ, కాంగ్రెస్ పార్టీలు విమర్శలకు పదును పెట్టాయి. దీనితో సాక్షాత్తు సిఎం చంద్రబాబు విమ ర్శలకు స్ట్రాంగ్ రిప్లై ఇచ్చారు. ఇచ్చిన ప్రతి హామీని నెరవేరుస్తామని, అందులో వెనుకడుగు వేసే ప్రసక్తే లేదన్నారు. ఓ వైపు రాజధాని నిర్మాణం, మరోవైపు అభివృద్ధి, ప్రజాసంక్షేమం కొన సాగిస్తామంటూ చంద్రబాబు అన్నారు. >>2

# ప్రపంచ వేదికపై 'ఎపి బ్రాండ్'



గురువారం దావోస్‌లో యూనిలీవర్ చీఫ్ సప్లైచైన్ ఆఫీసర్ విల్లెం ఉజ్జెన్‌తో సిఎం చంద్రబాబు భేటీ దృశ్యం

- డబ్ల్యుఇఎఫ్‌లో రాష్ట్రానికి ప్రత్యేక గుర్తింపు
- పెట్టుబడుల ఆకర్షణలో మరింత ముందుకు
- నం.1 కంపెనీల చీఫ్‌లు, సిఇఒలతో సిఎం చంద్రబాబు భేటీ
- దావోస్ నుంచి ఢిల్లీకి తిరుగు ప్రయాణం
- మార్క్‌నుంచి మైక్రోసాఫ్ట్ దాకా ప్రపంచ శ్రేణి సంస్థల పెట్టుబడులు

**విజయవాడ, జనవరి 23, ప్రభాతవార్తప్రతినిధి:** దావోస్ ప్రపంచ ఆర్థిక సదస్సు ద్వారా ఏపీ బ్రాండ్‌కు విశ్వవ్యాప్త ఇమేజ్.ఏపీ బ్రాండ్ ఇమేజ్‌ను పెంచడం, రాష్ట్రానికి భారీగా పెట్టుబడులు తీసుకు రావడం కోసం నెట్వర్క్ ను ఏర్పాటు చేసుకోవడం లక్ష్యంగా సాగిన ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు నాలుగురోజుల దావోస్‌పర్యటన విజయ వంతంగా ముగిసింది. ఈ నాలుగురోజులు ఒకవైపు ప్రపంచంలోని ప్రముఖ సంస్థల సిఇఒలుఅధిపతు లతో, పలుదేశాల ప్రతినిధులతో చర్చలు జరుపు తూనే... మరోవైపు రౌండ్ టేబుల్ సమావేశాలు, సదస్సుల్లో విరామం లేకుండా పాల్గొని ఆంధ్ర ప్రదేశ్‌ను, ఎపి బ్రాండ్‌ను ముఖ్యమంత్రి ప్రమోట్ చేశారు. ప్రపంచవ్యాప్యంగా వినియోగ వస్తువులు విక్రయించే యూనిలీవర్ చీఫ్ సప్లై చైన్ ఆఫీసర్ విల్లెం ఉజ్జెన్‌తో సిఎం చంద్రబాబు సమావేశమ య్యారు. ఫుడ్, హోమ్ కేర్, బ్యూటీ, పర్సనల్ కేర్ సంబంధిత ఉత్పత్తులకు పేరున్న సంస్థ యూనిలీవర్. భారత్‌లో హిందుస్థాన్ యూనిలీవర్ పేరుతో విక్రయాలు జరుపుతోంది. భారత్‌లో డిమాండ్‌కు అనుగుణంగా మరింతగా విస్తరించాలని చూస్తోంది. ఇందులో భాగంగా ఏపీలో రూ. 330 కోట్లతో పామాయిల్ ఇండస్ట్రీ ఏర్పాటు చేయాలని భావిస్తోంది. అలాగే బ్యూటీ పోర్ట్‌ఫోలియోకు సంబంధించి టెక్నాలజీ సెంటర్ ఏర్పాటుకు విశాఖ పట్నం అనుకూలంగా వుంటుందని విల్లెం ఉజ్జెన్‌కు ముఖ్యమంత్రి వివరించారు. రాష్ట్రంలో పెద్దఎత్తున వచ్చే వ్యవసాయ దిగుబడులను హిందుస్థాన్ యూనిలీవర్ వినియోగించుకోవచ్చని... ఫుడ్ ప్రాసెసింగ్, బ్యూటీ, హోమ్ కేర్ ఉత్పత్తుల తయా రీకి రాష్ట్రం అనుకూలంగా ఉంటుందని చెప్పారు. రాష్ట్రంలో పెట్టుబడులు పెట్టేందుకు ముందుకు రావాల్సిందిగా ముఖ్యమంత్రి కోరారు. ఆంధ్ర ప్రదేశ్‌ను ఆరోగ్య, విద్య, ఆవిష్కరణల కేంద్రంగా మార్చేందుకు సహకరించాలని మైక్రోసాఫ్ట్ వ్యవస్థా పకులు, బిల్ మిలిందా గేట్స్ ఫౌండేషన్ ఫౌండర్ బిల్ గేట్స్‌ను ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు కోరారు.

దావోస్‌లో జరుగుతున్న వరల్డ్ ఎకనామిక్ ఫోరం సదస్సులో బిల్ గేట్స్‌తో సమావేశమైన ముఖ్య మంత్రి పలుఅంశాలపై చర్చించారు. ఆంధ్రప్రదేశ్‌లో సెంటర్ ఆఫ్ ఎక్సలెన్స్ ఫర్ హెల్త్ ఇన్నోవేషన్, డయాగ్నోస్టిక్స్ ప్రారంభించాలని ఈ కేంద్రం ప్రజ లకు అధునాతన ఆరోగ్య సదుపాయాలు అందిస్తుం దని చెప్పారు. పపంచం దేశాల నుంచి దావోస్‌కు వచ్చిన పెట్టుబడిదారులను ఆకట్టుకోవడంలో చంద్రబాబు సంపూర్ణంగా సఫలమయ్యారు. వివిధ రంగాలకు చెందిన దాదాపు 15 ప్రపంచ అత్యు న్నత వాణిజ్య సంస్థల అధిపతులతో సమావేశమై ఆంధ్రప్రదేశ్‌లో పెట్టుబడులకు ఉన్న అనుకూలత లను వివరించారు. వాణిజ్యాభివృద్ధికి, పారిశ్రామిక వేత్తల కోసం రాష్ట్రం కొత్తగా తీసుకువచ్చిన పాల సీలు, స్వర్ణాంధ్ర 2047 ప్రణాళికలు, పెట్టుబడి దారులకు రాష్ట్ర ప్రభుత్వం అందిస్తున్న సహాయ సహకారాల గురించి వివరించారు. రాష్ట్రానికి వచ్చి అనుకూలతలను ప్రత్యక్షంగా పరిశీలించాలని వారిని ఆహ్వానించారు. దీంతో పలు ప్రముఖ సంస్థలు రాష్ట్రంలో తమ ప్రాజెక్టులను నెలకొల్పేందుకు ఆసక్తి కనబరిచాయి. స్వయంగా రాష్ట్రంలో పర్య టించి పెట్టుబడుల అంశాలన్ని ముందుకు >>2

## డ్రోన్ల తయారీ కేంద్రంగా ఎపి

### 300 ఎకరాల్లో ఏర్పాటు

**విజయవాడ.జనవరి23,ప్రభాతవార్తప్రతినిధి:** డ్రోన్‌ల తయారీ రంగంలో దేశంలోనే ఆంధ్రప్రదేశ్ అత్యుత్తమ కేంద్రంగా రూపొందించేలా ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం కృత నిశ్చయంతో పనిచేస్తోందని ఎపి డ్రోన్స్ కార్పొరేషన్ ఛైర్మన్ అండ్ మేనేజింగ్ డైరెక్టర్ కె. దినేష్ కుమార్ అన్నారు. ఇందుకోసం కర్నూలు జిల్లా ఓర్వకల్లులో 300 ఎకరాల సువిశాల ప్రాంగ ణంలో దేశంలోనే మొట్టమొదటి, అతి పెద్ద డ్రోన్ సిటీని ఏర్పాటు చేస్తున్నామని చెప్పారు. ఇప్పటికే అక్కడ స్థలసేకరణ పూర్తిచేశామని, అభివృద్ధి పనులు చేపట్ట బోతున్నామని తెలిపారు. ఎపిలో డ్రోన్ పరిశ్రమకున్న అనుకూల వాతావరణంపై ఆ రంగంలోని పెట్టుబడిదారులు, పారిశ్రామికవేత్తలతో గురువారం విజయవాడలో రౌండ్ టేబుల్ కాన్ఫ రెన్సు నిర్వహించారు. దేశవ్యాప్తంగాడ్రోన్ తయారీ, సేవలు, యాక్సిల్లరీ యూనిట్ల తయారీ తదితర రంగాల్లో పరిశ్రమలు నెలకొల్పి రాణిస్తున్న దాదాపు వంద మందికిపైగా పారిశ్రామికవేత్తలు ఈ సమా వేశంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా కె. దినేష్ కుమార్ మాట్లాడుతూ సిఎం చంద్రబాబు నాయుడు రాష్ట్రంలో డ్రోన్స్ రంగాన్ని అభివృద్ధి చేసి ఎపిని దేశానికే డ్రోన్స్ క్యాపిటల్‌గా చేయాలనే లక్ష్యంతో పనిచేస్తున్నారని వివరించారు. ఇప్పటికే ఓర్వకల్లులో 300 ఎకరాల్లో డ్రోన్ సిటీని ఏర్పాటు చేసే దిశగా పనులు మొదలెట్టామన్నారు. డ్రోన్లకు సంబంధించి తయారీనుంచి విడిపరికరాలు, మర మ్మత్తులు, పరీక్షించడం, పరిశోధన, అభివృద్ధి తది తర అన్ని సదుపాయాలు ఒకే చోట ఉండేలా ఈ సిటీని ప్రత్యేకంగా రూపొందిస్తున్నామని చెప్పారు. దేశంలోనే ఇలాంటి డ్రోన్ సిటీ మరెక్కడా లేదని తెలిపారు. ఈ డ్రోన్ సిటీ ద్వారా రాష్ట్రంలో 40 వేల ఉద్యోగావకాశాలు కల్పించాలనేది లక్ష్యమని చెప్పారు. ఏపీలో డ్రోన్ రంగంలో పెట్టుబడులు పెట్టడానికి, పరిశ్రమలు నెలకొల్పడానికి వచ్చే ప్రతి ఒక్కరికీ ప్రభుత్వం ప్రోత్సహకాలు కల్పిస్తోంద న్నారు. ఓర్వకల్లుతో పాటు రాష్ట్రంలో పెట్టుబడి దారులు తమకునచ్చిన జిల్లాల్లోకూడా డ్రోన్ పరిశ్ర మలు నెలకొల్పవచ్చని, వారికి కూడా ప్రభుత్వం ప్రోత్సాహకాలు ఇస్తుందన్నారు. డ్రోన్ రంగంలో ప్రపంచ దేశాలైనా చైనా, బెల్జియం, అమెరికా లాంటి వాటికి ధీటుగా ఇక్కడ పరిశ్రమలను ప్రోత్స హించాలని ప్రభుత్వం పనిచేస్తోందన్నారు. దీనికి పారిశ్రామికవేత్తలు, ఈరంగంలో అనుభవ జ్ఞులైన వారి సలహాలు, సూచనలు, సహ >>2



## కొత్త డిజిపిగా హరీష్ కుమార్ గుప్తా?

**విజయవాడ జనవరి 23 ప్రభాతవార్త ప్రతినిధి:** ఆంధ్రప్రదేశ్ నూతన డిజిపిగా హరీష్‌కుమార్ గుప్తా నియమితులయ్యే అవకాశముంది. 1992 బ్యాచ్‌కు చెందిన ఆయన ప్రస్తుతం విజిలెన్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ విభాగం డైరెక్టర్ జనరల్‌గా బాధ్యతలు నిర్వహిస్తున్నారు. ఈనెల31న ప్రస్తుత డిజిపి సిహెచ్ ద్వారకా తిరుమలరావు పదవీ విరమణ చేయనున్న నేపథ్యంలో హరీష్ కుమార్ గుప్తాను డిజిపిగా నియమించనున్నట్లు సమా చారం. తిరుమలరావు ప్రస్తుతం ఆర్టీసీ ఎండీగా పూర్తి అదనపు బాధ్యతలు నిర్వహిస్తు న్నారు. పదవీవిరమణ తర్వాత ఆయన్ను ఆ పోస్టులో కొనసాగించే అవకాశముంది. సార్వత్రిక ఎన్నికల సమయంలో హరీష్ గుపా కొన్ని రోజుల పాటు ఆ పోస్టులోకొనసాగారు. కూటమి అధికారంలోకి వచ్చాక తిరుమలరావును డిజిపిగా నియమిం చింది. సీనియారిటీ జాబితాలో 1991 బ్యాచ్‌కు చెందిన అగ్నిమాపక శాఖ డైరెక్టర్ జనరల్ మాదిరెడ్డి ప్రతాప్ మొదటి స్థానంలో ఉంటారు. హరీష్‌గుప్తా రెండోస్థానంలో ఉన్నారు.

## ప్రపంచం చూపు భారత్ వైపు

- గ్రీన్ హైడ్రోజన్, పునరుత్పాక ఇంధన రంగాల్లో విశేష కృషి
- ఏ రంగమైనా వారసత్వం మిథ్య
- ఆర్థిక ప్రయోజనాల కోసం రాజకీయాల్లోకి రాలేదు
- సేవ చేయడానికే లోకేష్ రాజకీయాల్లోకి వచ్చారు: దావోస్‌లో మీడియాతో సిఎం చంద్రబాబు



గురువారం దావోస్‌లో మీడియాతో మాట్లాడుతున్న సిఎం చంద్రబాబు


**విజయవాడ.జనవరి23,ప్రభాతవార్తప్రతినిధి:** అంతర్జాతీయంగా ఇండియా బ్రాండ్ అత్యంత పటిష్టంగా ఉందని ముఖ్యమంత్రి చంద్రబాబు అభిప్రాయం వ్యక్తం చేశారు. పనిచేసే యువత ఉన్న దేశంగా భారత్‌కు స్వర్ణయుగం మొదలైందని అన్నారు. దేశం వేగంగా అభివృద్ధి చెందుతోందని ఇక నుంచి అత్యంత వేగంగా అభివృద్ధి చెందుతుందని స్పష్టంచేశారు. దావోస్ వేదికగా భారత్ తరఫున నిర్వహించిన మీడియా సమావేశంలో తానెప్పుడూ జీవనోపాధి కోసం రాజకీయాలపై ఆధారపడలేదని చంద్రబాబు పేర్కొన్నారు. 33 ఏళ్ల క్రితం కుటుంబ వ్యాపారం ప్రారంభించినట్లు గుర్తుచేశారు. ఆంధ్రప్రదేశ్ పునర్నిర్మాణమే కూటమి ప్రభుత్వ ధ్యేయమని దానికి కేంద్రం ఎంతో సాయం చేస్తోందని వివరించారు. గుజరాత్‌లో ఐదుసార్లు వరుసగా బిజెపి గెలిచిందన్న సిఎం దీంతో అభివృద్ధి, సంక్షేమం పెద్దఎత్తున జరిగిందన్నారు. ఎన్డీయే ప్రభుత్వంపై ప్రజలు ఎంతో నమ్మకం పెట్టుకున్నారని మనసులోని మాట బయటపెట్టారు ముఖ్యమంత్రి. మళ్లీ జగన్ అధికారంలోకి వస్తే అన్న ప్రశ్నకు వివరణ ఇచ్చారు. ప్రజలను ఒక్కసారి మాత్రమే మోసం చేయగలరని అన్నారు. తమ ప్రభుత్వంలో ఎలాంటి రాజకీయ కక్ష సాధింపు ఉండదన్నారు. ఎవరు తప్పు చేసినా, చట్ట ప్రకారం వ్యవహరిస్తామన్నారు.పనిలోపనిగా అదానీ విద్యుత్తు ఒప్పందాలపై చర్యలు తీసుకుంటారా? అన్న ప్రశ్నకు బదులిచ్చారు. ఆ వ్యవహారం యూఎస్ కోర్టులో ఉందని, కచ్చితమైన సమాచారం ఉంటే చర్యలు తప్పవన్నారు సీఎం చంద్రబాబు. గతంలో దావోస్‌కు ఒకరిద్దరు సీఎంలు, కేంద్రమంత్రులు వచ్చేవారని చరిత్రలో మొదటిసారి భారత్ తరఫున అందరం కలిసి మాట్లాడుతున్నామని చంద్రబాబు చెప్పారు. దేశంలో వివిధ పార్టీల నుంచి వేర్వేరు రాష్ట్రాల నుంచి వచ్చినా ఇక్కడ అందరం ఒక్కటేనన్నారు. దావోస్ నుంచి పెట్టుబడులు రాబట్టేందుకు దేశంలో అన్ని రాష్ట్రాలు పోటీపడుతున్నా టీమ్ ఇండియాగా అందరిది ఒకే లక్ష్యమని తెలిపారు. ప్రపంచంలో ఇప్పుడు ఇండియా అన్ స్టాపబుల్ అని చంద్రబాబు వెల్లడించారు. గ్రీన్ హైడ్రోజన్, పునరుత్పాదక ఇంధన రంగంలో భారత్ విశేష కృషి చేస్తోంది. దాదాపు అన్ని టెక్ కంపెనీల సిఇఒలు భారత సంతతికి చెందినవారే. సాంకేతికతను ముందుగా అందిపుచ్చుకున్న దేశంగా భారత్ ప్రయోజనాలు పొందుతోంది. ప్రపంచం మొత్తానికి ఇండియా సేవలందిస్తోంది. ప్రధాని నరేంద్ర మోదీ సారథ్యంలో భారతదేశానికి స్వర్ణయుగం ప్రారంభమైంది. ఈ సమావేశమే దానికి ప్రత్యక్ష నిదర్శనం.మేం ఇక్కడినుంచి టెక్నాలజీని తీసుకెళ్లడం లేదు. ప్రపంచా నికే మన దేశం టెక్నాలజీని అందజేస్తోంది. ప్రధాని మోదీ టెక్నాలజీకి >>2

# తొక్కిసలాటకు అసలు కారణం?

### ఆరుగురి మృతికి దారితీసిన పరిస్థితులేమిటి!

### భద్రతలో పోలీసు, విజిలెన్స్, సెక్యూరిటీ వైఫల్యం

### న్యాయ విచారణకు జస్టిస్ సత్యనారాయణమూర్తి రాక



**తిరుపతి,జనవరి 23ప్రభాతవార్తప్రతినిధి:** హిందూధార్మికసంస్థ తిరుమల తిరుపతి దేవస్థానం తిరుమల శ్రీవేంకటేశ్వరస్వామి ఆలయంలో పదిరోజుల వైకుంఠద్వార దర్శనాలకు రమ్మనిపిలిచి సరైన సౌకర్యాలు,భద్రత కల్పించలేకపోవడమే తొక్కిస లాటకు కారణంగా మారిందనేది విశ్లేషకుల అంచనా. అంతా సవ్యంగానే ఉందని, భక్తుల రద్దీ నియంత్రణలో ఏమాత్రం నిర్లక్ష్యంవుండదనే టిటిడి అధికారులు, పోలీసు అధికారుల అతి విశ్వాసమే ఆరుగురు భక్తుల ప్రాణాలుతీయడం దేశవ్యాప్తంగా సంచలనంగా మారింది. ఈ ఘటనపై పూర్తిస్థాయిలో సమగ్రవిచారణకు తాజాగా రాష్ట్రప్రభుత్వం విశ్రాంత న్యాయమూర్తి జస్టిస్ ఎం.సత్యనారాయణమూర్తిని నియమించడంతో మళ్లీ తొక్కిసలాట ఘటన దర్యాప్తు మొదటికొచ్చింది. జనవరి 10వతేదీ నుండి 19వరకు పదిరోజులు తెరచివుంచిన వైకుంఠద్వార దర్శనాలకు ఆఫ్‌లైన్‌లో తిరుపతిలో ఎనిమిదిప్రాంతాల్లో 90కౌంటర్లలో మొదటి మూడురోజులకు 1.20లక్షల దర్శన టోకెన్లు జనవరి 9వతేదీ ఉదయం 5గంటల నుండి జారీచేస్తారని టిటిడి విస్తృత ప్రచారం చేసింది. అందుకనుగుణంగానే ఈనెల 8వతేదీనే తెలుగు రాష్ట్రాలు, తమిళనాడు,కర్నాటక, కేరళ, మహారాష్ట్ర, ఒరిస్సా నుండి పెద్దసంఖ్యలో భక్తులు తిరుపతికి చేరుకోవడం జరిగింది. తిరుపతిలో బైరాగిపట్టెడ పద్మావతి ఉద్యానవనంలో, ఇందిరా మైదానంకు సమీపంలో రోడ్డుపైనే, శ్రీనివాసం వసతి సముదాయం ప్రాంగణంలోపల, విష్ణునివాసంలోపల, సత్యనారాయణపురం ప్రాంతాల్లో ఇలా భక్తులను నిరీక్షింపజేశారు. 8వతేదీ మధ్యాహ్నం 12గంటలకే దాదాపు తమిళనాడు, కర్నాటక, తెలుగురాష్ట్రాల నుండి భక్తులు చేరుకోవడం జరిగింది. భక్తులందరికీ తగిన ఆహారం, తాగునీరు,టీ,కాఫీ వంటి సదుపాయాలుగానీ, విశాలమైన చోట్ల వసతి లేకపోయింది. మధ్యాహ్నం నుండి రాత్రివరకు టోకెన్లు జారీచేసే దాదాపు అన్ని కేంద్రాల్లో కనీసం సౌకర్యాలు లేకపోయాయి. దీంతో భక్తులు బైరాగిపట్టెడ, ఇందిరామైదానం, విష్ణునివాసం, శ్రీనివాసంలలోని క్యూలైన్ల నుండి చాలావరకు ఉన్నచోటు నుండి కదలలేకపోయారు. భారీగా భక్తులు తిరుపతిలో వేచిఉన్నారనే సమాచారం తెలుసుకున్న టిటిడి అధికారులు ఉన్నపళంగా 8వ తేదీ రాత్రి 9 గంటల ప్రాంతంలో టోకెన్లు జారీకి ఆదేశాలిచ్చారు. >>2

## మరో వైరస్ ముప్పు!

### జంతువులనుంచి మనుషులకు సోకుతున్న బర్డ్‌ఫ్లూ

**న్యూఢిల్లీ, జనవరి 23:** ప్రపంచాన్ని ఏటికేడాది భిన్నరకాల వైరస్‌లు వెంటాడుతున్నాయి. కరోనా మహమ్మారిని సమర్థవంతంగా ఎదుర్కొన్నామనుకుంటే అంతర్జాతీయంగా ఇప్పటికీ హెచ్‌ఎంపివి వైరస్ వెంటాడుతోంది. ప్రపంచ వ్యాప్తంగా ఆందోళనలు పెరిగినవేళ జనవరినుంచి ఈ వైరస్ కొంతమేర తగ్గిందనే అందరూ భావించారు. వైరస్‌నుంచి బయటపడేలోపే మరోవైరస్ వస్తోంది అనేక దేశాల్లో హెచ్5ఎన్1 కేసులు పెరుగుతున్నాయని ఆందోళనలు వ్యక్తం అవుతున్నాయి. హెచ్ంపివితోప్రపంచం భయపడుతుంటే మరోవైరస్ హెచ్‌ఒఎన్1 వైరస్‌జాతుల్లో తొమ్మిదికంటే ఎక్కువ ఉత్పరివర్తనాలున్నట్లు శాస్త్రవేత్తలు గుర్తించారు. కొత్తవేరియంట్లు వైరస్ వ్యాప్తిచేయడంతోపాటు కొత్తసమస్యలను ఎపెంచే అవకాశంఉందని నిపుణులఅంచనా. బర్డ్‌ఫ్లూ కారణంగా అమెరికాలో ఈనెలలో తొలిమరణం నమోద యింది. బర్డ్ ఫ్లూ, ఏవియేషన్ ఇన్‌ఫ్లుయేంజాపేరుతో హెచ్‌ఒఎన్1 వైరస్‌ను పిలుస్తారు. అయితే పక్షులు, జంతువుల్లో ఎక్కువ ఉంటే ఈ వైరస్ మనుషులకు కూడా సోకుతోంది. వైరస్ ఎక్కువగా కోళ్లపక్షులులు ఆవులు ఇతర జంతువులకుసైతం సోకడం ఆందోళన తెస్తోంది. కొన్నేళ్లుగా ఈవైరస్ మనుషులుకూడా సోకుతోంది. కానీ మరణాల రేటు తక్కువగానే ఉందని వైద్యనిపుణులు చెపుతున్నారు.

# 'కృష్ణా'పై మళ్లీ సుప్రీంకు

### ఫిబ్రవరి 13న విచారణ

**విజయవాడ,జనవరి23,ప్రభాతవార్తప్రతినిధి:** కృష్ణానది జలవివాదంపపై మరోసారి సుప్రీంకోర్టును ఎపి ప్రభుత్వం ఆశ్రయించింది. కృష్ణా ట్రిబ్యునల్‌పై సుప్రీంకోర్టులో ఫిబ్రవరి 13న విచారణ జరగనుంది. కృష్ణా ట్రిబ్యునల్ నీటి పంపకాల వ్యవహారంపై సుప్రీంకోర్టులో ఎపి ప్రభుత్వం మెన్షన్ చేసింది. ట్రిబ్యునల్ ముందు దాఖలైన రెండు రిఫరెన్స్‌ల విచారణ వ్యవహారంపై సుప్రీం కోర్టును ఎపి ప్రభుత్వం ఆశ్రయించింది. 2023 అక్టోబర్ 23వ తేదీన విడుదల చేసిన గెజిట్ నోటిఫికేషన్‌పై బ్రిజేష్ కుమార్ ట్రిబ్యునల్ ఇటీవల కీలక నిర్ణయం తీసుకుంది. విభజన చట్టంప్రకారం నీటి వాటాల పంపకంపై రెండు రిఫరెన్స్ లను ట్రిబ్యునల్‌లో రెండు తెలుగు రాష్ట్రాలు దాఖలు చేశాయి. మహారాష్ట్ర, కర్ణాటక, ఆంధ్రప్రదేశ్ మధ్య నీటి పంపకాలు చేస్తూ... ఇప్పటికే బ్రిజేష్ కుమార్ ట్రిబ్యునల్ తీర్పు వెలువరించింది. 2014లో రాష్ట్ర విభజన తర్వాత తలెత్తిన కృష్ణా నదీ నీటి పంపకాలపై ట్రిబ్యునల్‌ను తెలంగాణ ప్రభుత్వం ఆశ్రయించింది. కృష్ణానది తమ భూభాగంలోనే ఎక్కువ ప్రవహిస్తుంది కాబట్టి... రాష్ట్ర విభజన చట్టం ప్రకారం తమకు 70 శాతం నీటి వాటా ఉండాలని... లేనిపక్షంలో రెండు రాష్ట్రాలకు 50 శాతం చొప్పున నీటిని పంపిణీ చేయాలని తెలంగాణ ప్రభుత్వం కోరింది. ఈ వ్యవహారంపై ట్రిబ్యునల్ తేల్చక ముందే... 2023 అక్టోబర్ 10న కేంద్ర ప్రభుత్వం నోటిఫికేషన్ విడుదల చేసిన విషయం తెలిసిందే.

రాష్ట్ర విభజన చట్టం ప్రకారం ఎపి, తెలంగాణ మధ్యనే నీటి పంపకాలను తేల్చా లని, దానిపైనే విచారణ చేపట్టాలని కేంద్ర ప్రభుత్వం నోటిఫికేషన్ విడుదల చేసింది. కేంద్ర ప్రభుత్వం ఇచ్చిన నోటిఫికేషన్‌ను సవాల్ >>2

## ప్రతి పంచాయతీకి కార్యదర్శి

### క్లస్టర్ విధానం రద్దు

**విజయవాడ జనవరి 23 ప్రభాతవార్త ప్రతినిధి:** కొత్త ఆర్థిక సంవత్సరం నుంచి రాష్ట్రంలో పంచాయతీకో కార్యదర్శిని నియమించే విధానాన్ని పభుత్వం తీసుకురానుంది. మార్చి నుంచి ఈ నిర్ణయాన్ని అమలు చేయనున్నది. ప్రస్తుతం అమలులో ఉన్న రెండు మూడు పంచాయతీలకో కార్యదర్శి ఉండే క్లస్టర్ విధానం రద్దుకానుంది. ఈ అంశంపై ఇటీ వల పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి మంత్రిత్వ శాఖలను నిర్వహిస్తున్న డిప్యూటీ సిఎం పవన్ కల్యాణ్ స్పష్టీకరించారు. పంచా >>2

## క్లాస్ జరుగుతుండగా వచ్చి కాలేజీ పైనుంచి దూకాడు..

- ఇంటర్ విద్యార్థి ఆత్మహత్య
- అనంతపురంలో విషాదం

**అనంతపురం, జనవరి 23, ప్రభాతవార్త బ్యూరో:** జిల్లా కేంద్రమైన అనంత పురం శివారులో ఉన్న ఒక కార్పొరేట్ కళాశాలలో ఇంటర్ ఫస్టియర్ విద్యార్థి గురువారం ఆత్మహత్య చేసుకోవడం విద్యార్థులు, తల్లిదండ్రుల్లో చర్చనీ యాంశంగా మారింది.. తరగతి గదిలో నుంచి బయటికి వచ్చి ఆ విద్యార్థి మూడవ అంతస్తునుంచి దూకి ఆత్మహత్య చేసుకోవడం విషాదంగా మారింది. విద్యార్థి ఆత్మహత్య చేసుకున్న సంఘటన సోషల్ మీడియాలో వైరల్‌గా మారింది. అనంతపురం నగర శివారులోని సోమలదొడ్డి వద్ద ఉన్న ఒక కార్పొరేట్ కళాశాలలో బత్తలపల్లి మండలం రామాపురంకి చెందిన చరణ్ ఇంటర్మీడియట్ ఫస్టియర్ చదువుతున్నాడు. సంక్రాంతి సెలవులు అనంతరం గురువారం ఉదయం కళాశా లకు వచ్చాడు. క్లాస్ రూమ్ నుంచి ఉదయం 10:30 సమయంలో బయటకు వచ్చి కళాశాల మూడవ అంతస్తు పైనుంచి దూకి ఆత్మహత్య చేసుకున్నారు.. విద్యార్థిని ఆసుపత్రికి తీసుకెళ్లలోపే మరణించినట్లు సమాచారం. విషయం తెలుసుకున్న ఎస్ఎఫ్ఐ నాయకులు పరమేష్ ఆధ్వర్యంలో కళాశాల వద్ద >>2



గురువారం దావోస్‌లో స్విస్ పారిశ్రామికవేత్త హాండ్రీహాఫ్‌మెన్‌తో సీఎం చంద్రబాబు భేటీ దృశ్యం

# ప్రపంచ వేదికపై 'ఎపి బ్రాండ్'

>> తీసుకెళ్లేందుకు ఆయా సంస్థలు సంసిద్ధతను వ్యక్తం చేశాయి. వరల్డ్ ఎకనమిక్ ఫోరం సదస్సు తొలిరోజు పర్యటనలో ముందుగా జ్యూరిచ్‌లోని హిల్టన్ హోటల్‌లో స్విట్జర్లాండ్‌లోని భారత అంబాసిడర్ మృదుల్ కుమార్‌తో సమావేశమై రాష్ట్రానికి స్విట్జర్లాండ్ నుంచి పెట్టుబడులకు ఉన్న అవకాశాలపై చర్చించారు. ఆంధ్రప్రదేశ్‌లో ఫార్మాస్యుటికల్స్, మెడికల్ డివైజ్‌లు, టెక్నికల్ టెక్స్‌టైల్స్, రైల్ కాంపోనెంట్ వంటి తయారీ రంగంలో విస్తృతంగా అవకాశాలు ఉన్నాయని ముఖ్యమంత్రి తెలిపారు. ఏపీ, స్విట్జర్లాండ్ యూనివర్సిటీలు.. ఏపీలో ఏర్పాటు చేస్తున్న స్కిల్లింగ్, ఏఐ యూనివర్సిటీకి కలిసి పనిచేసేలా చూడాలని మృదుల్ కుమార్‌కు చెప్పారు.

**స్విట్జర్లాండ్ కంపెనీల సిఇఒ లతో భేటీ**

స్విస్‌మెన్, ఓర్లికాన్, ఆంగ్స్ ఫిస్టర్, స్విస్ టెక్స్‌టైల్స్ సీఈవోలతో సమావేశమై రాష్ట్రంలో పెట్టుబడులకు గల అవకాశాలను ముఖ్యమంత్రి వివరించారు. రాష్ట్రంలో పరిశ్రమల అభివృద్ధికి రీసెర్చ్ అండ్ డెవలప్‌మెంట్ సెంటర్ ఏర్పాటు, ఇన్నోవేషన్ హబ్‌లు ఇంక్యుబేటర్ల ఏర్పాటు, స్విస్ వెట్ తరహాలో రాష్ట్రంలో స్టాండింగ్ ల్యాబ్‌ల ఏర్పాటుకు, శిక్షణ కార్యక్రమాలకు'స్విస్‌మెన్ కంపెనీ ముందుకు రావాలని ముఖ్యమంత్రి కోరారు. స్విస్ టెక్స్‌టైల్:.. ఏపీ టెక్స్‌టైల్ రంగంలో కాంట్రాక్ట్ మాన్యుఫ్యాక్చరింగ్, రీసెర్చ్ అండ్ డెవలప్‌మెంట్, స్కిల్ డెవలప్‌మెంట్ ప్రోగ్రాం కోసం స్విస్ టెక్స్‌టైల్స్ ఆహ్వానం పలికారు.

**ఏపీలో పెట్టుబడులకు ఆసక్తి చూపిన మార్స్క్**

ప్రపంచంలోనే అతిపెద్ద సముద్ర రవాణా కంపెనీలలో ఒకటైన డెన్మార్క్‌కు చెందిన మార్స్క్ సంస్థ ఆంధ్రప్రదేశ్‌లో పెట్టుబడులు పెట్టేందుకు ఆసక్తి చూపింది. మార్స్క్ కంపెనీ సిఇఒ. విన్సెంట్ క్లర్క్‌తో చంద్రబాబు కీలక చర్చలు జరిపారు. 1000 కిలోమీటర్ల పైనే తీరప్రాంతం కలిగి ఉండటం, విస్తారంగా పోర్టులు ఉండటం... ఆంధ్రప్రదేశ్ బలమని, మానవ వనరులకు లోటు లేదని.విన్సెంట్ క్లర్క్‌కు తెలిపారు. సిస్కోడేటా సెంటర్లు, ఇంటర్నెట్ ఆఫ్ థింగ్స్‌లో పేరున్న మల్టీనేషనల్ టెక్నాలజీ సంస్థ సిస్కో ఛైర్మన్, సీఈవో చక్ రాబిన్స్‌తో ముఖ్యమంత్రి చంద్రబాబు సమావేశమయ్యారు. విశాఖ లేదా తిరుపతిలో గ్లోబల్ కేపబిలిటీ సెంటర్ (జిసిసి) ఏర్పాటుతో పాటు, నెట్‌వర్క్ ల్యాబ్‌ల ఏర్పాటుకు సిస్కోకు ఆహ్వానించారు.

**ఎల్జీ కెమ్:** దక్షిణ కొరియాలో అతిపెద్ద కెమికల్ కంపెనీ అయిన ఎల్జీ కెమ్ లిమిటెడ్ సిఇఒ. షిన్ హాక్ చియోల్‌తో చర్చలు జరిపిన ముఖ్యమంత్రి ఎల్జీ కెమ్ అనుబంధ సంస్థ ఎస్ఎల్ఐని రాష్ట్రంలో నెలకొల్పాల్సిందిగా కోరారు. అలాగే ఆంధ్రప్రదేశ్, దక్షిణ కొరియా మధ్య పెట్టుబడుల కోసం ఎల్జీ కెమ్ సీఈవోను అంబాసిడర్‌గా ఉండాలని అభ్యర్థించారు.

**కార్ల్స్‌బెర్గ్ గ్రూప్:** పళ్ల రసాలు, శీతల పానీయాలు, బీర్లు, ప్యాకేజ్డ్ డ్రింకింగ్ వాటర్, ఉత్పత్తి చేసే కార్ల్స్ బెర్గ్ గ్రూప్ సిఇఒ. జాకబ్ ఆరుప్ ఆండర్సన్‌తోనూ ముఖ్యమంత్రి చంద్రబాబు చర్చలు జరిపారు. ఇంటిగ్రేటెడ్ బ్రూవరీ, బాట్లింగ్ యూనిట్‌లను రాష్ట్రంలో ఏర్పాటు చేయమని అభ్యర్థించారు. ఇందుకోసం విశాఖపట్నం, కృష్ణపట్నం, శ్రీ సిటీలోని ఇండస్ట్రియల్ పార్కులను పరిశీలించమని చెప్పారు.

**ఆర్సెలర్ మిట్టల్ ప్రాజెక్టు:** అనకాపల్లిలో రూ. 1.4 లక్షల కోట్ల పెట్టుబడితో 17.8 మిలియన్ టన్నుల సామర్థ్యంతో ఏర్పాటు చేస్తున్న ఇంటిగ్రేటెడ్ స్టీల్ ప్రాజెక్టుపై ఆర్సెలార్ మిట్టల్/నిప్పన్ స్టీల్ ఎగ్జిక్యూటివ్ చైర్మన్ లక్ష్మీ ఎన్. మిట్టల్, సీఈవో ఆదిత్య మిట్టల్‌తో ముఖ్యమంత్రి చంద్రబాబు చర్చించారు. వెల్స్ పన్ వెల్స్ పన్ చైర్మన్ బీకే గోయింకాతో పెట్టుబడులపై ముఖ్యమంత్రి చర్చలు జరిపారు. మలేషియాకు చెందిన ఆయిల్ అండ్ నేచురల్ గ్యాస్ కంపెనీ పెట్రోనాస్ ప్రెసిడెంట్, గ్రూప్ చీఫ్ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ ముహమ్మద్ తౌఫిక్‌తో ముఖ్యమంత్రి చంద్రబాబు చర్చలు జరిపారు. గ్రీన్ అమ్మోనియా ఉత్పత్తి చేయాలని లక్ష్యంగా పెట్టుకున్న పెట్రోనాస్ కాకినాడ ప్లాంటులో రూ. 13,000 కోట్ల నుంచి రూ. 15,000 కోట్లు పెట్టుబడి పెట్టనుంది. పెట్రోకెమికల్ హబ్‌గా అవతరిస్తున్న మూలపేటలోనూ, అలాగే గ్లోబల్ కేపబిలిటీ సెంటర్లలోనూ భాగస్వామి కావాలని ముహమ్మద్ తౌఫిక్‌ను కోరారు. ప్రపంచంలో రెండో అతిపెద్ద ఫుడ్ బెవరేజెస్‌గా ఉన్న పెప్సీకో ఇంటర్నేషనల్ బెవరేజెస్ సిఇఒ. యూజీన్ విల్లెంసెన్, పెప్సీకో ఫౌండేషన్ చైర్మన్ స్టీఫెన్ కెహోతో ముఖ్యమంత్రి భేటీ అయ్యారు. ఇప్పటికే ఏపీలోని శ్రీసిటీలో బాట్లింగ్ ప్లాంట్ నిర్వహిస్తున్న పెప్సీకో బెవరేజెస్... విశాఖపట్నాన్ని గ్లోబల్ డెలివరీ సెంటర్‌గా చేసుకుని పెప్సీకో డిజిటల్ హబ్‌ను ఏర్పాటు చేయవచ్చని ముఖ్యమంత్రి సూచించారు. బహ్రెయిన్ ప్రైమ్ మినిస్టర్ కార్యాలయం ప్రతినిధి హమద్ అల్ మహ్మూద్, ముంతాలకత్ సీఈవో అబ్దుల్లా బిన్ ఖలీఫా అల్ ఖలీఫాతోనూ ముఖ్యమంత్రి సమావేశమయ్యారు. పారిశ్రామికాభివృద్ధికి రాష్ట్ర ప్రభుత్వం తీసుకొచ్చిన నూతన పాలసీలను వివరించారు.

**హిందుస్థాన్ యూనిలీవర్ :** ఫుడ్, హోమ్‌కేర్, బ్యూటీ, పర్సనల్ కేర్ సంబంధిత ఉత్పత్తులకు పేరున్న సంస్థ యూనిలీవర్ చీఫ్ సప్లై చైన్ ఆఫీసర్ విల్లెం ఉజ్జెన్‌తో ముఖ్యమంత్రి చంద్రబాబు చర్చలు జరిపారు. ఏపీలో రూ.330 కోట్లతో పామాయిల్ ఇండస్ట్రీ ఏర్పాటు చేయాలని భావిస్తున్న యూనిలీవర్‌ను బ్యూటీ పోర్ట్‌ఫోలియోకు సంబంధించి టెక్నాలజీ సెంటర్ ఏర్పాటుకు విశాఖపట్నం అనుకూలంగా వుంటుందని సిఎం అన్నారు.

**సెన్మెట్ :..** వరల్డ్ ఎకనమిక్ ఫోరమ్ ఎగ్జిక్యూటివ్ కమిటీ మెంబర్, సెంటర్ ఫర్ ఎనర్జీ అండ్ మెటీరియల్స్ (సెన్మెట్) హెడ్ రాబర్టో బోకాతో సమావేశమైన ముఖ్యమంత్రి.. గ్రీన్ హైడ్రోజన్, బ్యాటరీ స్టోరేజ్, సోలార్ మాన్యుఫ్యాక్చరింగ్ వంటి రంగాల్లో ఆంధ్రప్రదేశ్‌కు గ్లోబల్ కంపెనీల పెట్టుబడులు తరలివచ్చేలా సెన్మెట్ సహకారం అందించాలనికోరారు.

**సంస్కరణలు, స్థిరమైన వృద్ధి, సాంకేతికత మన బలం :..**

బ్లూమ్‌బెర్గ్ అంచనాల ప్రకారం 2028 నాటికి పెరుగుతున్న వృద్ధితో భారత్ అగ్రగామి దేశంగా ఎదుగుతుందని, ఇక తిరుగు ఉండదని చెప్పారు. ఆర్థిక సంస్కరణలు, స్థిరమైన వృద్ధి రేట్లు, అధునాతన సాంకేతిక వినియోగంలో భారత్ ఇప్పుడు ఉన్నత స్థానంలో ఉందన్నారు. ఆరోగ్యం, సామాజిక సంక్షేమం, ఇతర కీలకమైన రంగాల్లో అత్యుత్తమ ఫలితాలు సాధిస్తున్నామని చెప్పారు. భారతదేశం గ్రీన్ ఎనర్జీ, టెక్నాలజీకి కేంద్రంగా ఆవిర్భవిస్తుందని చెప్పారు. పలు గ్లోబల్ టెక్ కంపెనీల సీఈఓలు భారతీయ మూలాలకి చెందినవారేనని, అవిష్కరణలు,నాయకత్వంలో తమ ప్రతిభను భారతీయులు చూపిస్తారని... అందుకే ప్రపంచ దేశాలన్నీ భారతీయుల్ని అభినందిస్తున్నాయని చెప్పారు.

**2047 నాటికి అగ్రదేశంగా భారత్ :..**

భారతదేశ వృద్ధిలో ఈ కీలక సమయాన్ని సద్వినియోగం చేసుకోవాలని చంద్రబాబు ప్రపంచ పెట్టుబడిదారులను దావోస్ వేదికగా పిలుపునిచ్చారు. భారతదేశ భవిష్యత్తుపై విశ్వాసం వ్యక్తం చేసిన చంద్రబాబు.. భారత్ నేడు ప్రపంచంలో ఐదవ అతిపెద్ద ఆర్థిక వ్యవస్థగా ఉందని, బలమైన నాయకత్వం, టీమ్‌వర్క్‌తో... 2047 నాటికి ప్రపంచంలో అగ్రగామి ఆర్థిక వ్యవస్థగా భారత్ అవతరిస్తుందని ఆశాభావం వ్యక్తం చేశారు.

**1997 నుంచి నేటికి పోటీ పెరిగింది**

తాను 1997 నుంచి దావోస్ వరల్డ్ ఎకనామిక్ ఫోరం సదస్సులకు హాజరవుతున్నానని సీఎం చంద్రబాబు నాయుడు పునరుద్ఘాటించారు అప్పటికన్నా ఇప్పుడు పోటీ పెరిగిందని, అలాగే ఈసారి అపూర్వ ఆహ్వానం లభించిందని చెప్పారు. మహారాష్ట్ర, తెలంగాణ వంటి రాష్ట్రాలతో పోటీపడి ఆంధ్రప్రదేశ్‌ను ముందుకు తీసుకువెళ్లాల్సి ఉన్నారన్నారు. అందుకుతగ్గట్టుగా స్పష్టమైన విజన్‌తో కష్టపడుతున్నామని తెలిపారు. వచ్చేవన్నీ గ్రీన్ ఎనర్జీ, ఆర్టిఫిషియల్ ఇంటిలిజెన్స్ రోజులని.. అందుకే వాటికి అధికప్రాధాన్యత ఇస్తున్నామని అన్నారు. పర్యావరణ సుస్థిరత కోసం 165 గిగావాట్ల పునరుత్పాదక విద్యుత్ ఉత్పత్తిని లక్ష్యంగా పెట్టుకున్నామని ముఖ్యమంత్రి అన్నారు. మీడియా మీట్‌లో చంద్రబాబును మహారాష్ట్ర ముఖ్యమంత్రి దేవేంద్ర ఫడణవీస్.. టెక్నాలజీ మ్యాన్‌గా కొనియాడారు. పెట్టుబడులను ఆకర్షించడంలోనూ, సాంకేతికతను అందిపుచ్చుకోవడంలో చంద్రబాబు ఒక ఐకాన్‌గా అభివర్ణించారు.

**పర్యటన నాలుగవ రోజు,.తిరుగు ప్రయాణం వేళ భేటీలు**

దావోస్ నుంచి రాష్ట్రానికి తిరిగి వచ్చే ముందుక్షణం వరకు ముఖ్యమంత్రి వివిధ సంస్థల అధిపతులు, వివిధ రంగాల ప్రముఖులతో సమావేశమై రాష్ట్రాభివృద్ధి కోసం వారితో చర్చలు జరుపుతూనే ఉన్నారు. ప్రఖ్యాత స్విస్ వ్యవస్థాపకుడు, పర్యావరణవేత్త, చె హోల్డింగ్స్ వైస్‌ఛైర్మన్ ఆండ్రే హాఫ్‌మన్‌తో భేటీ అయ్యారు. అలాగే యూఎన్‌డీపీ అధిపతి అచిమ్ స్టెయినర్, సీఎన్ఎన్ బెకీ ఆండర్సన్‌తోనూ చర్చించారు.అనంతరం సిఎం బృందం దావోస్ నుంచి జ్యూరిచ్‌కు రోడ్డు మార్గంలో చేరుకున్నారు. అక్కడి నుంచి ఈ రోజు అర్ధరాత్రి తరువాత సిఎం ఢిల్లీ చేరుకోనున్నారు. మంత్రి లోకేష్ మరో రోజు అదనంగా దావోస్‌లో ఉండనున్నారు. ఈ రోజు మరికొంత మంది పారిశ్రామిక వేత్తలతో భేటీ అనంతరం లోకేష్ తిరుగుప్రయాణం కానున్నారు. నాలుగవసారి సిఎం అయిన తరువాత చేపట్టిన తొలి విదేశీ పర్యటన సంతృప్తినిచ్చిందని.రానున్న రోజుల్లో ఈ చర్చలు మంచి ఫలితాలను ఇస్తాయని ముఖ్యమంత్రి అభిప్రాయపడ్డారు



డిప్యూటీ సిఎం పవన్ కల్యాణ్‌తో భేటీ అయిన సింగపూర్ కాన్సల్ జనరల్ ఎడ్గార్ పాంగ్

# డిప్యూటీ సిఎం పవన్‌తో సింగపూర్ కాన్సల్ జనరల్ భేటీ

**విజయవాడ.జనవరి23,ప్రభాతవార్తప్రతినిధి:** సింగపూర్ కాన్సుల్ జనరల్‌తో ఆంధ్రప్రదేశ్ డిప్యూటీ సిఎం పవన్ కల్యాణ్ గురువారం భేటీ అయ్యారు. సింగపూర్ కాన్సుల్ జనరల్ ఎడ్గార్ పాంగ్, కాన్సుల్ వైష్ణవి వాసుదేవన్ మంగళగిరి క్యాంపు కార్యాలయంలో సమావేశమయ్యారు. ఇరుదేశాల మధ్య స్నేహపూర్వక సంబంధాలు, ప్రజల సహకార, సంయుక్త అభివద్ధి, అవకాశాలను అన్వేషించే మార్గాలు తదితర అంశాలపై చర్చించారు. రాష్ట్రంలో పారిశ్రామిక రంగాభివృద్ధి,నూతన సాంకేతిక విధానాలు, గ్రామీణాభివృద్ధి చర్యలు ఇతర అంశాలపై పవన్ కల్యాణ్ సింగపూర్ కాన్సుల్ జనరల్‌తో ప్రస్తావించారు.శరవేగంగా రాష్ట్రాభివృద్ధి తీసుకుంటున్న చర్యలు.రాజధాని నగర నిర్మాణంతో సహా పలు అంశాలు ఈ సమావేశంలో ప్రస్తావనకు వచ్చాయంటున్నారు. రాష్ట్రాభివృద్ధి సహకరించాలన్నారు. పెట్టుబడులకు ముందుకు వచ్చేవారి మౌలిక సదుపాయాలు కల్పిస్తుందన్నారు.ఈ భేటీ అనంతరం.. సింగపూర్ దౌత్య కార్యాలయం ఓ ప్రకటన విడుదల చేసింది. తమకు ఘనమైన ఆతిథ్యం ఇచ్చినందుకు ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్‌కు కతజ్ఞతలు తెలుపుకుంటున్నామని పేర్కొంది. సింగపూర్ ఆంధ్రప్రదేశ్ మధ్య సుదీర్ఘ మైత్రి ఉందని పేర్కొంది. ఎపి, సింగపూర్ సంబంధాల బలోపేతం దిశగా ఈ భేటీ జరగడం అభినందనీయమని సింగపూర్ కాన్సుల్ జనరల్ ఎడ్గార్ పాంగ్ తెలిపారు.

# ప్రతి పంచాయతీకి కార్యదర్శి

>> యతీ నిధుల వ్యయంలో దుబారానూ నిరోధించేలా ప్రత్యేక మార్గదర్శకాలూ జారీ కానున్నాయి. వివిధ పద్దుల కింద పంచాయతీలకు వచ్చే ఆదాయంలో 1/3 వంతు మాత్రమే సిబ్బంది జీతాలు, ఇతర నిర్వహణకు ఖర్చుచేయాలి. మిగతా నిధులను ప్రజలకు సౌకర్యాలు కల్పించేందుకు, అభివృద్ధి పనులకు వెచ్చించాలి. గత ప్రభుత్వం ప్రవేశపెట్టి, అమలు చేసిన పంచాయతీ క్లస్టర్ వ్యవస్థతో నెలకొన్న గందరగోళ పరిస్థితికి కూటమి ప్రభుత్వం తెర దించాలని నిర్ణయించింది. క్లస్టర్ విధానంలో కొందరు కార్యదర్శులపై పనిభారం ఎక్కువ ఉంటే. ఇంకొందరికి తగినంత పని ఉండటం లేదు. కొత్త విధానంలో జనాభా ఆధారంగా పంచాయతీలకు గ్రేడ్లు నిర్ణయించి ఉన్న కార్యదర్శులనే నియమిస్తారు. పెద్ద పంచాయతీలకు గ్రేడ్-1, గ్రేడ్-2, అంతకంటే తక్కువ జనాభా గల పంచాయతీల్లో గ్రేడ్-3 కార్యదర్శులు ఉంటారు. మరీ తక్కువ జనాభా ఉన్న పంచాయతీల్లో గ్రేడ్-4 , గ్రేడ్-5 కార్యదర్శులను నియమించే అవకాశాలున్నాయి. అత్యంత తక్కువ జనాభా కలిగిన గిరిజన ప్రాంతాల్లో ఒకట్రెండు పంచాయతీలకో కార్యదర్శిని పెట్టే వీలుంది. జనాభాకు తగ్గట్లుగా సిబ్బంది నియామకం ద్వారా గ్రామాల్లో తాగునీటి సరఫరా పారిశుద్ధ్యం, వీధిదీపాల నిర్వహణలో ఇబ్బందులను అధిగమించొచ్చని ప్రభుత్వం భావిస్తోంది. రాష్ట్రంలో గ్రామ పంచాయతీ వ్యవస్థ వర్గీకరణకు నలుగురు అధికారులతో ప్రభుత్వం బుధవారం ప్రత్యేక కమిటీని నియమించింది. కమిటీ ఛైర్మన్‌గా పంచాయతీరాజ్ శాఖ అదనపను కమిషనర్ డి.సత్యనారాయణ కన్వీనర్‌గా ఉప కమిషనర్ వి.నాగార్జునసాగర్ వ్యవహరిస్తారు. పంచాయతీరాజ్‌శాఖ కమిషనర్ ఓఎస్‌డీ కె. ఆనంద్ పంచాయతీరాజ్ శాఖ సహాయ కమిషనర్ కె.శ్రీదేవి సభ్యులుగా ఉంటారు. పంచాయతీల వర్గీకరణపై కలెక్టర్లు ఇచ్చే సమాచారన్ని మదించి వచ్చే నెల 28 లోగా సమగ్ర నివేదక సమర్పించాలని కమిటీని ప్రభుత్వం ఆదేశించింది.

# ప్రపంచం చూపు భారత్ వైపు

>> బలమైన పునాది వేశారు. వారసత్వంపై సీఎం చంద్రబాబు కీలక వ్యాఖ్యలు చేశారు. తన దృష్టిలో వారసత్వం ఓ మిథ్య అన్నఆయన అవకాశాలు అందిపుచ్చుకున్నవారే ఏ రంగంలోనైనా రాణిస్తారని స్పష్టం చేశారు. దావోస్ పర్యటనలో భాగంగా కొన్ని జాతీయ,అంతర్జాతీయ మీడియాలకు ఇచ్చిన ఇంటర్వ్యూల్లో ముఖ్యమంత్రి చంద్రబాబు పలుఅంశాలపై మాట్లాడారు. విలేకర్లు అడిగిన పలు ప్రశ్నలకు ఆయన సమాధానాలిచ్చారు. వ్యాపారం, సినిమాలు, రాజకీయం, కుటుంబం ఏరంగమైనా వారసత్వం అనేది మిథ్యని వ్యాఖ్యానించారు. సీఎం, పార్టీ అధినేతగా లోకేశ్ వారసత్వంపై విలేకర్లు అడిగిన ప్రశ్నకు స్పందిస్తూ చుట్టూ ఉన్న పరిస్థితుల వల్ల అవకాశాలు వస్తుంటాయని చెప్పారు. ఎవరైనా వాటిని అందిపుచ్చుకుంటేనే రాణించగలరని అన్నారు.తానెప్పుడూ జీవనోపాధి కోసం రాజకీయాలపై ఆధారపడలేదని చంద్రబాబు పేర్కొన్నారు. తాము 15శాతం వృద్ధిసాధనే లక్ష్యంగా 2047 స్వర్ణాంధ్ర విజన్ డాక్యుమెంట్ రూపొందించుకున్నామని సీఎం తెలిపారు. అప్పటికల్లా 45,000ల డాలర్ల తలసరి ఆదాయం సాధించాలనేది లక్ష్యమని ఉద్ఘాటించారు. వనరులను పెద్దఎత్తునలూటీచేసి డబ్బుసంపాదించడం దేశాభివృద్ధికే విఘాతమని పేర్కొన్నారు. రాజకీయాలైనా, వ్యక్తిగత జీవితంలోనైనా విలువలు ఉండాలన్నారు. భారత ప్రజలు ప్రపంచ వ్యాప్తంగా అందరి ఆమోదం పొందుతున్నారంటే మనకున్న విలువలే కారణమని చంద్రబాబు చెప్పారు.

వైఎస్సార్సీపీ ప్రభుత్వ హయాంలో జరిగిన అవినీతి, అక్రమాలపై విచారణ చేసి చట్టపరంగానే చర్యలు తీసుకుంటామని చంద్రబాబు వివరించారు. గత సర్కార్‌లో జరిగిన అదానీ విద్యుత్ కాంట్రాక్టులపై చర్యలు తీసుకుంటారా? అని విలేకర్లు ప్రశ్నించగా అది యూఎస్‌లో కోర్టులో పెండింగ్‌లో ఉందని కచ్చితమైన సమాచారం ఉంటే చర్యలు తీసుకుంటామని చెప్పారు. దావోస్ వేదికగా భారత్ తరఫున నిర్వహించిన మీడియా సమావేశంలో కేంద్ర మంత్రులు అశ్వినీ వైష్ణవ్, రామ్మోహన్‌నాయుడు, మహారాష్ట్ర సీఎం దేవేంద్ర ఫడణవీస్, తెలంగాణ మంత్రి శ్రీధర్‌బాబు, తమిళనాడు, కేరళ మంత్రులతో కలిసి ఆయన మాట్లాడారు. నాయకత్వ వికాసాన్ని పెంపొందించడానికి స్విట్జర్లాండ్‌కు చెందిన ఐఎండీ బిజినెస్ స్కూల్, జీఎల్‌సీ మధ్య అవగాహన కలిగిందన్నారు. సంక్లిష్ట సమస్యలను పరిష్కరించడానికి, దైనందిన జీవితాన్ని మెరుగు పరచడానికి ఏఐ, రియల్ టైమ్ డేటావంటి సాంకేతిక పరిజ్ఞానాన్ని ఉపయోగించాల్సిన అవసరాన్ని చంద్రబాబు వివరించారు.

**దావోస్ నుంచి నేటి నేరుగా ఢిల్లీకి సీఎం చంద్రబాబు**

ముఖ్యమంత్రి చంద్రబాబు ఢిల్లీ కేంద్రంగా కీలక నిర్ణయం తీసుకోనున్నారు. ప్రస్తుతం దావోస్ పర్యటనలో ఏపీకి పెట్టబడుల కోసం పలువురు ప్రముఖులతో చంద్రబాబు వరుస సమావేశాలు నిర్వహిస్తున్నారు. తిరుగు ప్రయాణంలో ఢిల్లీలో సీఎం చంద్రబాబు కేంద్ర మంత్రులతో సమావేశం కావాలని నిర్ణయించారు. ఆయన 24 నాటికి ఢిల్లీ చేరుకునే అవకాశం ఉంది.అక్కడ కేంద్రమంత్రులనను ఆయన కలుసుకుంటారు.ఈ నెల 25న మీడియా సమావేశం ఏర్పాటు చేస్తారు.ఫిబ్రవరి 1న కేంద్రం 2024-25 బడ్జెట్ ను ప్రవేశ పెట్టనుంది. ఇదే సమయంలో ఏపీకి కేటాయింపుల పైన చంద్రబాబు చర్చలు చేయనున్నారు.

# డ్రోన్ల తయారీ కేంద్రంగా ఎపి

>> కారం అవసరమని చెప్పారు. ఓర్వకల్లులో డ్రోన్ పరిశ్రమలు నెలకొల్పడానికి వచ్చే వారికి వారి ప్లాంటుకు అనుగుణంగా స్థలాలు కేటాయిస్తామన్నారు. అనుమతులు కూడా ఎలాంటి అడ్డంకులు లేకుండా వెంటనే లభించేలా సరళీకృత విధానం అమలు చేస్తున్నామనితెలిపారు. మిగిలిన రంగాల్లో పెట్టుబడులు పెట్టేవారికి ఎలాంటి ప్రోత్సహకాలైతే ఇస్తున్నామో డ్రోన్ రంగంలో పెట్టుబడులు పెట్టేవారికి కూడా అదేతరహా ప్రోత్సహకాలు ఇస్తామన్నారు. నైపుణ్యాభివృద్ధి ఇంత పెద్ద డ్రోన్ సిటీని ఏర్పాటు చేస్తున్నప్పుడు దానికి అనుగుణంగా అవసరమైన మానవ వనరులను కూడా ప్రభుత్వం సిద్ధం చేస్తోందని వెల్లడించారు.

డ్రోన్ రంగంలో ఇంజినీరింగ్, పాలిటెక్నిక్ కళాశాలల్లోని విద్యా ర్థులు, ఔత్సాహిక యువతకు ప్రత్యేకంగా నైపుణ్యా భివృద్ధి శిక్షణ ఇస్తున్నామని చెప్పారు. ఇప్పటికే కర్నూలులోని ఇండియన్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ, డిజైన్ అండ్ మాన్యు ఫ్యాక్చరింగ్ సంస్థ భాగస్వామ్యంతో శిక్షణ కార్యక్రమాలు కూడా నిర్వహిస్తున్నామని తెలిపారు.

ప్రభుత్వ శాఖల్లో డ్రోన్‌వినియోగం రాష్ట్ర ప్రభుత్వంలోని అన్ని శాఖలు కూడా అక్కడి అవసరాలను బట్టి డ్రోన్ సేవలు వినియో గించుకోనున్నాయని డ్రోన్ కార్పొరేషన్ సీఎండీ కె. దినేష్ కుమార్ తెలిపారు. డ్రోన్‌ల ద్వారా ప్రభుత్వ సేవలను మరింత మెరుగ్గా, ప్రజలకు మరింత చేరువయ్యేలా చేసే దిశగా పనిచేస్తున్నామన్నారు.

## కాలేజీ పైనుంచి దూకాడు..

>> విద్యార్థులు ఆందోళనకు దిగారు. రక్తపు మరకలు తుడిచివేసి ఈసంఘటన ఎందుకు బయటకు రానికుండా చేశారని ప్రశ్నించారు. ఫీజుల వేధింపులతోనే విద్యార్థి ఆత్మహత్య చేసుకున్నాడని... దీనిపై సమగ్ర విద్య దర్యాప్తు చేయాలని ఎస్ఎఫ్ఐ నాయకులు పరమేష్ డిమాండ్ చేశారు. ఇందుకు బాధ్యులైనవారిపై క్రిమినల్ కేసు నమోదు చేయాలని ఆయన డిమాండ్ చేశారు.. మరోవైపు ఆత్మహత్య చేసుకున్న విద్యార్థి చరణ్ తల్లిదండ్రులు ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తామని అనంతపురం డిఎస్పి వెల్లడించారు.

# 'కృష్ణా'పై మళ్లీ సుప్రీంకు

>> చేస్తూ సుప్రీంకోర్టులో ఎపి ప్రభుత్వం పిటిషన్‌ను దాఖలు చేసింది. తమ ముందు ఉన్న రెండు రిఫరెన్స్‌లలో... 2023లో కేంద్రం విడుదల చేసిన గెజిట్ నోటిఫికేషన్ రిఫరెన్స్ పైనే ముందుగా విచారణ చేపడుతామని ఈనెల 16న కృష్ణా ట్రెబ్యునల్ తేల్చి చెప్పింది. ట్రిబ్యునల్ తీసుకున్న నిర్ణయాన్ని సుప్రీంకోర్టులో ఎపి ప్రభుత్వం ప్రస్తావించింది. ఫిబ్రవరి 19న ట్రిబ్యునల్ రెండు రిఫరెన్స్‌లనే విచారణకు తీసుకుంటామని చెప్పిన విషయాన్ని సుప్రీంకోర్టు దృష్టికి తీసుకెళ్లింది. తమ పిటిషన్‌పై త్వరగా విచారణ చేపట్టాలని ఎపి న్యాయవాదులు కోరారు. ఎపి ప్రభుత్వం ప్రస్తావనను పరిగణనలోకి జస్టిస్ సూర్యకాంత్ , జస్టిస్ కోటేశ్వర్ సింగ్‌ల ధర్మాసనం తీసుకుంది. ఫిబ్రవరి 13న మధ్యాహ్నం 2గంటలకు తదుపరి విచారణను చేపట్టనున్నట్లు సుప్రీంకోర్టు ప్రకటించింది.

# పోయాడు! మళ్లీ లేచాడు..

## శ్రీకాకుళం జిల్లాలో అందరినీ ఆశ్చర్యంలో ముంచిన ఘటన



**శ్రీకాకుళం, జనవరి 23 ప్రభాతవార్త ప్రతినిధి:** రచితమో... విరచితమో.. యాధృచ్ఛికమో గానీ సినిమాల్లో ఉండే సన్నివేశం లాంటి సంఘటన నిజంగా జరిగింది.విగతజీవుడయ్యాడనుకున్న మనిషి అందర్నీ విస్తుబోయేలా చేస్తూ ఒక్కసారిగా లేచి కూరు ్చన్నాడు..అనూహ్యామైన ఈ సంఘ టన బుధవారం శ్రీకాకుళం జిల్లా జి.సిగడాం మండలంలో జరిగింది. వివరాల్లోకి వెళితే...ఆయనకు వయసు పైబడింది...పైగా అనారోగ్యం వెంటాడుతోంది..ప్రైవేట్ ఆస్పత్రిలో చేర్పించి చికిత్స అందించినా ఇక బతకడం కష్టమేనని డాక్టర్లు తేల్చి చెప్పేశారు. చివరికి ఆ 85ఏళ్ల వృద్ధుడు చనిపోయాడని అందరూ అనుకున్నారు. అంత్య క్రియలకు కూడా ఏర్పాట్లు చేసేశారు.చివరిగా శ్మశానానికి తరలిద్దామనే లోగా ఆ వృద్ధుడు ఠక్కున లేచి కూర్చున్నాడు!

**దహన సంస్కారాలకు ఏర్పాట్లు**

జి.సిగడాం మండలం సీతంపేటకు చెందిన ధర్మవరపు అప్పారావు (85) గత కొంతకాలంగా అనారోగ్యంతో బాధపడుతున్నాడు. ఈ నేపథ్యంలో కుటుంబ సభ్యులు ఆయన్ని జిల్లా కేంద్రంలో ఉన్న ఓ ప్రైవేట్ ఆస్పత్రిలో చేర్పించారు. పరీక్షల అనంతరం చికిత్సకు ఆయన శరీరం స్పందించడం లేదని గుర్తించారు. మరి కొద్ది సేపట్లో చనిపోతాడని కూడా ధృవీకరించారు. దీంతో కుటుంబ సభ్యులు అప్పారావును అంబులెన్స్‌లో ఎక్కించి గ్రామానికి బయలుదేరారు. మార్గమధ్యంలో ఆయన ప్రాణం పోయిందని భావించిన కుటుంబ సభ్యులు దహన సంస్కారాలకు ఏర్పాట్లు చెయ్యాలని బంధువులకు పురమాయించారు.

**ఒక్కసారిగా లేచి కూర్చున్నాడు**

అంబులెన్స్ గ్రామంలోని ఇంటి వద్దకు చేరుకోగానే అప్పారావును చూసిన వారంతా భోరుమన్నారు. చనిపోయాడని భావిస్తూ వచ్చిన కుటుంబ సభ్యులు అప్పారావును శ్మశానానికి తీసుకెళ్లడానికి అన్ని ఏర్పాట్లు చేశారు..సరిగ్గా ఈ సమయంలోనే విచిత్రం జరిగింది. అప్పారావు ఒక్కసారిగా కళ్లు తెరవడంతో పాటు కాళ్లుకూడా కదిలించాడు. ఇదంతా కళ్లారా చూసిన వాళ్లంతా నిర్ఘాంతపోయారు. ఆశ్చర్యం నుంచి తేరుకునేలోపు అప్పారావు పదిహేను నిముషాల్లో లేచి కూర్చున్నాడు.. దీంతో.. కుటుంబ సభ్యులతోపాటు బంధువులు ఆశ్చర్యంతోపాటు ఆనందం వ్యక్తంచేస్తూ ఔరా.. అనుకున్నారు.!

## వారం - వర్జ్యం

తేది : 24-01-2025, శుక్రవారం
శ్రీ క్రోధి నామ సంవత్సరం,
పుష్యమాసం, ఉత్తరాయణం,
హేమంత ఋతువు, కృష్ణపక్షం,
దశమి రా.7.26,
అనూరాధ పూర్తి
వర్జ్యం : ఉ.9.27-11.11
దు.ఉ.9.04-9.49, 2) మ.12.50-1.35
శుభసమయం: ఉ.8.00-9.00
సా.4.50-5.30
రాహుకాలం - ఉ.10.30-12.00

## వార్తాఫలం

**మేషం :** కొనుగోలు, అమ్మకాలకు సంబంధించిన అంశాలలో కొంత సందిగ్ధత, స్తబ్ధత చోటు చేసుకుంటాయి.

**వృషభం :** ముఖ్యమైన పనులు నిదానంగా పూర్తి చేస్తారు. వివాదాలకు, కోపతాపాలకు దూరంగా ఉండండి.

**మిథునం:** బంధువులను, సన్నిహితులను కలిసి ముఖ్యమైన విషయాలు చర్చిస్తారు. వస్తు సేకరణ.

**కర్కాటకం:** అస్తవ్యస్తంగానున్న చాలా వ్యవహారాలను మీ వ్యక్తిగత ప్రతిభతో చక్కదిద్దుతారు.

**సింహం:** నష్టాలను ఆదిలోనే వారించ గలుగుతారు. ఆత్యాశకు పోరు. కలిగిన దానితోనే తృప్తిపడుతారు.

**కన్య :** కుటుంబ వ్యవహారాలు సైతం సానుకూలంగా ఉంటాయి. నూతన ఉద్యోగ ప్రయత్నాలను ముమ్మరం చేస్తారు.

**తుల :** వాయిదా పడుతూ వస్తున్న విషయాలలో తెగించి నిర్ణయాలను తీసుకుంటారు.

**వృశ్చికం:**సాంప్రదాయాలకు విలువనిచ్చి ఆధునిక పోకడలకు దూరంగా ఉంటారు. వాహన యోగం.

**ధనుస్సు:** మంచి వ్యక్తిగా సమాజంలో గుర్తింపు పొందడానికి కావలసిన విధంగా నడుచుకుంటారు.

**మకరం:** పరపతి కలిగిన సమాజంలోని ఉన్నత స్థాయి వ్యక్తులతో సంప్రదింపులు జరిపి లాభపడతారు..

**కుంభం :** సంతాన అవసరాలను దృష్టిలో ఉంచుకొని తగు వసతులు కల్పించ డానికి అవిశ్రాంతంగా కృషి చేస్తారు.

**మీనం :** వృత్తి, ఉద్యోగ, వ్యాపారాల పరంగా సానుకూల ఫలితాలు గోచరిస్తున్నాయి. శుభవార్తలు.

- శ్రీమతి ములుగు శివజ్యోతి, కోఠి, హైదరాబాద్

# తొక్కిసలాటకు అసలు కారణం?

>> అయితే ఎక్కడికక్కడ పోలీసులు, విజిలెన్స్ సెక్యూరిటీ సిబ్బంది అప్రమత్తంగా లేకున్నా ఒక్కసారిగా నిరీక్షణ ప్రాంతం నుండి క్యూలైన్లలోనికి చేరుకునేందుకు తోపులాట జరిగింది. అప్పటికే కొందరు భక్తులు పలు రకాలుగా క్రిందపడటంతో వారిపైనే వెనుకదూసుకువచ్చిన భక్తులు తొక్కిసలాట చేసుకుంటూ వెళ్లారనేది గాయపడిన భక్తుల వాదన. అదే సమయంలో బైరాగిపట్టెడ పద్మావతిపార్కులో కూడా తొక్కిసలాట జరిగి ముగ్గురు వరకు అక్కడికక్కడే స్పృహ కోల్పోవడం, ఆస్పత్రికి తరలించేలోపు ప్రాణాలు గాల్లో కలిసిపోయాయి. ఇలా వరుసగా శ్రీనివాసంలో కూడా ఇదేరీతిలో తొక్కిసలాటలో కొందరు తీవ్రంగా గాయపడి స్పృహలేకపోవడంతో రుయా,స్విమ్స్ ఆస్పత్రులకు తరలించారు. చికిత్స పొందుతూ మృతి చెందారు. మొత్తంమీద ఆ రోజు కొన్నిగంటల్లోనే ఆరుగురు భక్తులు ప్రాణాలు కోల్పోయారనేది సంచలనంగా మారింది.

**తొక్కిసలాటకు ప్రధాన కారణమెవ్వరు!?:**

మోక్షమార్గం వైకుంఠద్వారంలో దేవుని దర్శనం కోసం వచ్చిన భక్తుల భద్రతలో, రద్దీని నియంత్రించడంలో టిటిడి అధికారులు, బందోబస్తుకు వచ్చిన పోలీసులు, రెవెన్యూ విభాగం కూడా పూర్తిగా విఫలమైందనేది ప్రధాన ఆరోపణ, ఈ కారణంతోనే 50మందివరకు భక్తులు తీవ్రంగా గాయపడటం, ఆరుగురు ప్రాణాలు కోల్పోవడం జరిగిందనేది సిఎం చంద్రబాబుకు, డిప్యూటీ సిఎం పవన్‌కల్యాణ్‌కు బాధితుల వాదన వినిపించారు. అక్కడ పోలీసులు,సెక్యూరిటీ సిబ్బంది క్యూలైన్లను నియంత్రించలేకపోవడం, దూసుకువచ్చిన వారిని క్రమబద్దీకరించలేదని ఆరోపించారు. ఏకంగా జిల్లా కలెక్టర్ డాక్టర్ వెంకటేశ్వర్, టిటిడి ఇఒ. శ్యామలరావుపై ఆగ్రహం వెలిబుచ్చారు. ఈ నేపథ్యంలో 8వతేదీ ఘటనలో విశాఖపట్నం తాటిచెట్లపాలెంకు చెందిన లావణ్యస్వాతి, కంచర్ల పాలెంకుచెందిన శాంతి, మద్దెలపాలెంకుచెందిన రజని, నరసరావుపేట రామచంద్రా పురంకు చెందిన బాబునాయుడు, తమిళనాడు సేలంజిల్లా మేదారి గ్రామంకు చెందిన మల్లిగ, పొల్లాచ్చికి చెందిన నిర్మల కుటుంబసభ్యులకు ఒక్కొక్కరికి టిటిడి 25లక్షల రూపాయలు పరిహారం కూడా అందజేసింది. ఆ కుటుంబాల్లో ఒక్కొక్కరికి టిటిడిలో కాంట్రాక్టు ఉద్యోగం కల్పిస్తారు. తీవ్రంగా క్షతగాత్రులైన 31మందికి 5లక్షలు రూపాయలు, క్షతగాత్రులైన 20మందికి 2లక్షల రూపాయలు పరిహారం చెల్లించిన విషయం విదితమే. ఇప్పటికే ఈ విషాద ఘటనలో టిటిడి జెఇఒ గౌతమి, సివిఎస్ఒ శ్రీధర్, తిరుపతి జిల్లా ఎస్పీ సుబ్బరాయుడు, తిరుపతి టౌన్ డిఎస్పీ వెంకటనారాయణపై బదిలీ వేటు పడింది. బైరాగిపట్టెడలో బందోబస్తు పర్యవేక్షణలో ఉన్న తిరుపతి క్రైమ్ డిఎస్పీ రమణకుమార్, టిటిడి గోశాల డైరెక్టర్ హరనాథరెడ్డి సస్పెన్షన్‌కు గురయ్యారు.

**న్యాయవిచారణతో పోలీసులు,రెవెన్యూ ఉద్యోగుల్లో ఆందోళన:**

ఆఫ్‌లైన్‌లో 90కౌంటర్లలో దర్శన టోకెన్లు జారీచేసేలా చర్యలు తీసుకున్నా, ఆయా ప్రాంతాల్లో పటిష్టంగా భద్రతను కట్టుదిట్టం చేయడంలో టిటిడి విజిలెన్స్, జిల్లా పోలీసులు విఫలమయ్యారనేది ప్రధాన ఆరోపణ. ఇంకా భారీగా తరలివచ్చిన సామాన్యభక్తులకు ఎక్కడ నుండి ఎటు వెళ్లాలి, ఉన్నచోట నుండి బయటకు పంపడంలో జాగ్రత్తలు, సూచనలు చేయడంలో కూడా తప్పిదాలు జరిగాయనేది తెలుస్తోంది. తిరుపతిలో మూడురోజులు భద్రతకు, బందోబస్తు విధులకు బయటనుండికూడా పోలీసుఅధికారులు, పోలీసులను విధుల్లోకి తీసుకున్నారు. వీరికి టిటిడి సెక్యూరిటీసిబ్బంది, హోంగార్డులు సహాయకులుగా నియమించారు. అయితే అందరూకలిసి ఎవరికివారేఅన్నట్లు చేతులెత్తే యడంతో ఆఖరునిమిషంలో భక్తులు తోపులాట,తొక్కిసలాట చోటుచేసుకుంది. ఈ మొత్తం విషాద ఘటనపై మరింత లోతుగా పూర్తిస్థాయిలో విచారణకు హైకోర్టు విశ్రాంత న్యాయమూర్తి జస్టీస్ ఎం.సత్యనారాయణమూర్తి నేతృత్వం వహిస్తుండటంతో ఎంతమందికి నోటీసులు ఇవ్వనున్నారు.ఎవరెవరిని విచారణకు పిలవనున్నారనేది ఇప్పుడు పోలీసు వర్గాల్లోనేగాక టిటిడిలోకూడా గుబులురేకెత్తిస్తోంది. న్యాయవిచారణ తదుపరి మరికొందరు అధికారులపై చర్యలకు అవకాశం ఉందనేది చర్చమొదలైంది.

# 6న కేబినెట్ భేటీ

>> ఇటీవల పెట్టుబడుల సాధనే లక్ష్యంగా సిఎం చంద్రబాబు, మంత్రి నారా లోకేష్ దావోస్ పర్యటనకు వెళ్లారు. ఇప్పటికే ఈ పర్యటనలో ఎన్నో కోట్ల పెట్టుబడులను సాధించడమే కాక, ప్రపంచ స్థాయి కంపెనీలు ఎపి వైపు అడుగులు వేసేలా చర్చలు జరుపుతున్నారు.విదేశీ పర్యటన ముగించుకున్న అనంతరం మహిళలకు ఫ్రీ బస్ స్కీమ్, రైతులకు అందించే ప్రోత్సాహం, ఇలా ఒక్కొక్క హామీని నెరవేర్చే దిశగా ప్రభుత్వం చర్యలు తీసుకోనున్నారు. ప్రధానంగా వాట్సాప్ గవర్నెన్స్‌పై ప్రభుత్వం దృష్టి సారించింది. వాట్సాప్ ద్వార ఏకంగా 150 సేవలను అందించే దిశగా ప్రభుత్వం చర్యలు తీసుకోనుంది. ఈమేరకు ఇప్పటికే వాట్సప్ సంస్థతో సంప్రదింపులు జరిపిన ప్రభుత్వం, ప్రజలకు అన్ని రకాల సేవలు మరింత చేరువ చేయనుంది. కాళ్లరిగేలా ఆఫీసుల చుట్టూ తిరగకుండ, రెవిన్యూ, సచివాలయం ద్వారా అందే సేవలను మొబైల్ ద్వారానే ప్రజలు పొందే అవకాశం దీని ద్వార కలుగుతుంది. ఈ కేబినెట్ భేటీలో మరిన్ని అభివృద్ధి అంశాలతో పాటు సూపర్ స్కీమ్ పథకాల అమలుపై చర్చించి కీలక ప్రకటనను ప్రభుత్వం చేసే అవకాశం ఉందని సమాచారం.

# తిరుపతి ఐఐటిలో పాన్-ఐఐటి వరల్డ్ ఆఫ్ టెక్నాలజి

## పూర్వ విద్యార్థులు, శాస్త్రవేత్తల సమ్మేళనం



తిరుపతి ఐఐటి పివోట్ శాటిలైట్ ఈవెంట్‌కు పాల్గొన్న దేశ విదేశాల ప్రతినిధులు

**శ్రీకాళహస్తి,జనవరి 23 ప్రభాతవార్త** తిరుపతి ఐఐటి క్యాంపస్‌లో గురువారం పాన్-ఐఐటి వరల్డ్ ఆఫ్ టెక్నాలజీ కార్యక్రమాలను డైరెక్టర్ ప్రొఫెసర్ సత్యనారాయణ పర్యవేక్షణలో నిర్వహించారు. విద్యా,పరిశ్రమలు, ప్రభుత్వాలకు చెందిన ఆలోచనా పరులు,నిపుణులు, ఆవిష్కర్తలను ఒక చోట చేర్చే మహాత్తర కార్యక్రమాలకు శ్రీకారం చుట్టారు. ప్రపంచ వ్యాప్తంగా ఉన్న ప్రముఖ శాస్త్రవేత్తలు,ఐఐటి పూర్వ విద్యార్థులు, అధ్యాపకులు సుమారు 100 మంది ఈ సమావేశానికి హాజరయ్యారు. వీల్స్ గ్లోబల్, కాన్ఫెడరేషన్‌ఆఫ్ ఇండియన్ ఇండస్ట్రీ సహకారంతో నిర్వహించిన కార్యక్రమాల నుద్దేశించి డైరెక్టర్ ప్రొఫెసర్ కెఎన్ సత్యనారాయణ ప్రారంభోన్యాసం లో సిఐఐ ఆంధ్రప్రదేశ్ అధ్యక్షుడు డాక్టర్ వి మురళి,రతన్ ఆగర్వాల్, వీల్స్ ఎఫౌండేషన్ నుంచి యాదవ్‌మూర్తి శంకరన్‌లు హాజరు కావటం సమావేశానికి కొత్తదనం తెచ్చిందన్నారు. తిరుపతి ఐఐటి వీల్స్ మధ్య ఎంఓయుపై గ్లోబల్ ఎంగేజ్‌మెంట్ డీన్ శశీధరన్‌గుమ్మా, వీల్స్ ఫౌండేషన్ అధ్యక్షుడు రతన్ ఆగర్వాల్‌లు సంతకం చేయటం శుభశూచకమన్నారు. 'వీక్షిత్ బారత్ కోసం పరిశ్రమ-అకాడమి' సహాకారంపై విస్తృత స్థాయి చర్చ జరిగింది. సైద్ధాంతిక పరిశోధనలు ఆచరణాత్మక అనువర్తనాల మధ్య అంతర్యాన్ని తగ్గింగటంపై చర్చలు ఏర్పాటు చేసారు. యూనివర్శిటీ ఆఫ్ మేరీల్యాండ్ బాల్టిమోర్‌కౌంటీ నుంచి డాక్టర్‌గోవిందరావు, శ్రీనివాసరాజు,శ్రీ సిటి ఇంటిగ్రేటెడ్ బిజినెస్ సీటి అధ్యక్షుడు సతీష్ కామత్ లు విఘాతం కల్గించే ఆవిష్కరణల నుంచి స్థిరమైన అభివృద్ధికికి సంబంధించి ఆలోచనాత్మక సందేశాలను ఇచ్చారు.

**బ్రిడ్జింగ్ టెక్నాలజీ రూరల్ డెవలప్‌మెంట్:** నేడు సమాజంలో జెట్ వేగంగా సాగుతున్న పరిణామాల దృష్ట్యా బ్రిడ్జింగ్ టెక్నాలజీ ఎంతో అవసరం అన్నారు. పట్టణాల పరిస్థితి మారుతున్న నేపథ్యంలో గ్రామీణాభివృద్ధి దిశగా అడుగులు వేయాల్సి ఉందన్నారు. గ్రామీణాభివృద్ధిలో సాంకేతికను అందించటం అనేది ఉపన్యాసాలు, సమావేశాలు,సమీక్షలకే పరిమితమౌతుందని నిపుణులు అభిప్రాయ పడ్డారు. గ్రామీణాభివృద్ధిలో సాంకేతికతను జోడించటం ఎంతో అవసరం అన్నారు.ఈ సందర్భంగా స్టార్టప్ ఎకోసిస్టమ్ గురించి రమాకాంత్ దేశాయ్ వివరించగా డాక్టర్ రాఘవన్ రమణన్ పర్యావరణ పరిరక్షణ ఎంత అవసరమనే అంశంపై విశదీకరించారు.సామాజిక పాలన ప్రభావం కోసం విద్యా పరిశ్రమ భాగస్వామ్యాన్ని అన్వేషించటం ఎంతో అవసరం అని వివరించారు.ఈ సందర్భంగా ఏర్పేడులో వెలసిన తిరుపతి ఐఐటిలో వచ్చిన అతిధులు పర్యటించి పరిశీలించారు. ఇక్కడ ల్యాబ్‌లు,విద్యార్థులకు వసతులు,విద్యార్థులు చేపట్టిన విన్నూత్న ప్రాజెక్టులకు సంబంధించిన పరిశోధనా పోస్టర్ల అవిష్కరణను అభినందించారు. చివరగా డైరెక్టర్ సత్యనారాయణ మాట్లాడుతూ పైవోట్ శాటిలైట్ ఈవెంట్ విజయవంతంగా నిర్వహించటానికి సహాకరించిన ప్రతి ఒక్కరికి అభినందించారు. తిరుపతి ఐఐటి ప్రతిభావంతమైన పరిశోధనలు నడపటం, ఆవిష్కరణలను ప్రోత్సహించటానికి ప్రపంచ సవాళ్ళను పరిష్కరించటానికి విద్యా మరియు పరిశ్రమల మధ్య వంతెనలను తన నిబద్దతను ప్రదర్శిస్తూ ముందుకు సాగటం తనకు ఎంతో సంతోషంగా ఉందని సత్యనారాయణ అన్నారు.



## రైల్వే సమస్యలపై డిఆర్‌ఎంను కలిసిన ఎమ్మెల్యే జయరాం

**గుంతకల్లు రైల్వే,జనవరి 23,ప్రభాతవార్త** దక్షిణ మధ్య రైల్వే డివిజనల్ కేంద్రమైన గుంతకల్లు పట్టణంలో దీర్ఘకాలంగా అపరిష్కృతంగా ఉన్న రైల్వే సమస్యలను పరిష్కరించాలని ఎమ్మెల్యే గుమ్మనూరు జయరాం డిఆర్‌ఎం చంద్రశేఖర్ గుప్తాను కోరారు. గురువారం సాయంత్రం ఎమ్మెల్యే జయరాం,మున్సిపల్ కమీషనర్ సిఎంఎ నయీమ్‌తో కలిసి డిఆర్‌ఎం గుప్తాతో సమావేశమయ్యారు. ఈ సందర్భంగా ఆయన దీర్ఘకాలంగా అపరిష్కృతంగా ఉన్న పలు సమస్యలను ఆయనతో చర్చించారు. భవిష్యత్తు అవసరాలను దృష్టిలో ఉంచుకుని పట్టణంలోని ధర్మవరం గేట్ వద్ద నిర్మించనున్న రోడ్ అండర్‌బ్రిడ్జి(ఆర్‌యుబి)ని ఎత్తు వెడల్పులను పెంచి నిర్మాణపు పనులను చేపట్టాలని కోరారు. అలాగే కసాపురం వెళ్లే మార్గంలోని వంతెనతో పాటు బళ్లారి హైవేపై నిర్మించనున్న ఆర్‌ఓబి, రోటరీ స్కూల్,నాయీబ్రాహ్మణ కాలనీలకు వెళ్లే మార్గాల్లో ఆర్‌యుబిలను నిర్మించాలని ఆయన డిఆర్‌ఎంకు వినతిపత్రం అందచేశారు. డిఆర్‌ఎంను కలిసిన వారిలో రాంబాబు,టిడిపి నాయకులు గుమ్మనూరు నారాయణస్వామి, గుమ్మనూరు ఈశ్వర్,బండారు ఆనంద్, మస్తానప్ప, తెదేపా శ్రేణులు పాల్గొన్నారు.

## యువతకు నేతాజీ స్ఫూర్తి!

### - ఆర్‌పిఎఫ్ సీనియర్ ఎస్‌సి మురళీకృష్ణ




మారథాన్ రన్ గుంతకల్లుకు చేరుకున్న దృశ్యం

**గుంతకల్లు రైల్వే,జనవరి 23,ప్రభాతవార్త** ఆంగ్లేయుల దాస్య శృంఖలాలు నుంచి భరతమాత విముక్తి కోసం నిత్యం తపించిన స్వాతంత్ర్య సమరయోధుడు,సాయుధ పోరాటం ద్వారానే తెల్లదొరల పాలన అంతమొందుతుందని నమ్మిన పోరాటధీరుడు అజాద్ హింద్ ఫౌజ్ వ్యవస్థాపకుడు నేతాజీ సుభాష్ చంద్రబోస్ యువతకు స్ఫూర్తి అని దక్షిణ మధ్య రైల్వే గుంతకల్లు డివిజనల్ సీనియర్ డిఎస్‌సిటి మురళీక్రిష్ణ అన్నారు. పరాక్రమ్ దివాస్ సందర్భంగా గురువారం తెల్లవారుజామున స్థానిక రైల్వే స్టేషన్ వద్ద జరిగిన కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ భారత జాతీయ సైన్యాధిపతి నేతాజీ సుభాష్ చంద్రబోస్ 128వ జయంతిని పురస్కరించుకుని మంగళవారం సాయంత్రం 4గంటలకు స్థానిక డిఆర్‌ఎం కార్యాలయం నుంచి ప్రారంభమైన మారథాన్ రన్ గాంధీ చౌక్ భగత్‌సింగ్ విగ్రహం,పాత గుంతకల్లు, హనుమాన్ సర్కిల్,కోనకొండ్ల,పెంచలపాడుల మీదుగా బంటనహాళ్ళు(22కి.మీలు),చిప్పగిరి(32కి.మీలు),గుంతకల్లు రైల్వేస్టేషన్ వరకు మరో (10కి.మీలు) వెరసి మొత్తం 42.2కి.మీల మేర మరథాన్ రన్ చేస్తూ గురువారం తెల్లవారు జామున 2గంటలకు గుంతకల్లు రైల్వేస్టేషన్‌కు చేరుకుంది. గుంతకల్లు డివిజనల్ సీనియర్ డివిజనల్ సెక్యూరిటీ కమీషనర్ టి మురళీక్రిష్ణ ఆద్వర్యంలో జరిగిన మారథాన్ రన్ గుంతకల్లు, పాతగుంతకల్లు,హనుమాన్ సర్కిల్, కొనగొండ్ల, పెంచలపాడు,చిప్పగిరిలలో ఈ సందర్భంగా జరిగిన కార్యక్రమాల్లో వక్తలు మాట్లాడుతూ నేతాజీ సుభాష్ చంద్రబోస్ నేటితరం యువతకు స్ఫూర్తి అని వివరించారు. ఈ కార్యక్రమంలో ఏఎస్‌సీలు అనిల్ కుమార్ సింగ్, రాజగోపాల్‌రెడ్డి,వసంతకుమార్,ఆనందప్ప,అధిక సంఖ్యలో ఆర్‌పిఎఫ్ సిబ్బంది పాల్గొన్నారు.

## కేంద్రమంత్రి పీయూష్ గోయల్‌తో పసుపు బోర్డు చైర్మన్ గంగారెడ్డి, ఎంపి అరవింద్ భేటీ

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైద రాబాద్, జనవరి 23:** పసుపు రైతుల సంక్షేమానికి తోడ్పడాలని కేంద్ర మంత్రి పీయూష్ గోయల్ అన్నారు. నిజామాబాద్ పార్లమెంట్ సభ్యుడు అరవింద్ ధర్మ పురి, జాతీయ పసుపు బోర్డు చైర్మన్ పల్లె గంగారెడ్డి గురు వారం ఢిల్లీలోని కేంద్ర వాణిజ్య శాఖ కార్యాలయంలో మంత్రి పీయూష్ గోయల్‌ను మర్యాద పూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా జాతీయ పసుపు బోర్డు చైర్మన్‌గా ఎన్నికైన పల్లె గంగారెడ్డికి మంత్రి శుభాకాంక్షలు తెలిపారు. దశాబ్దాల కల సాకార మైందని, పసుపు రైతుల సంక్షేమానికి పాటుపడాలని మంత్రి సూచించారు. అంతే కాకుండా పసుపు ఎగుమతులు, మార్కెటింగ్ తదితర అంశాలపై చర్చించారు. ఈ సందర్భంగా జాతీయ పసుపు బోర్డు చైర్మన్‌గా తనను నియమించినందుకు కేంద్ర మంత్రికి కృతజ్ఞతలు తెలిపారు.

# తిరుమల సమాచారం

## రథసప్తమిరోజు భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా ఏర్పాట్లు

### - అధికారులతో అదనపు ఇఓ చౌదరి, సివిఎస్‌ఓ చందోలు

**తిరుమల,జనవరి 23ప్రభాత వార్తప్రతినిధి:** ఒకేరోజు ఏడువాహనాలపై మలయప్పస్వామి ఫిబ్రవరి 4వతేదీ రథసప్తమిన దర్శనమివ్వ నుండటంతో భక్తులకు అసౌకర్యం లేకుండా సౌకర్యాలు కల్పించాలని, భద్రతకు మరింతగా చర్యలు తీసుకోవాలని టిటిడి అదనపు ఇఓ చిరమామిళ్ళ వెంకయ్యచౌదరి, ఇన్‌ఛార్జి సివిఎస్‌ఓ మణికంఠ చందోలు ఆదేశించారు. మినీబ్రహ్మోత్సవంగా పిలిచే రథసప్తమిన మాఢవీధుల్లో స్వామివారి వాహనసేవలు జరుగుతాయని, అన్ని రకాలుగా భక్తులకు సేవలందించేందుకు టిటిడి అధికారులు, ఉద్యోగులు, పోలీసుయంత్రాంగం,టిటిడి విజిలెన్స్ సిబ్బంది సిద్ధంకావాలని సూచించారు. ఆ ఒక్కరోజు భక్తులకు అసౌకర్యం లేకుండా ఆలయంలో స్వామివారి దర్శనంతోబాటు మాఢవీధుల్లోని గ్యాలరీల్లో భద్రతను కట్టుదిట్టం చేయాలన్నారు. దేవుని చెంత విధులు నిర్వహించే భాగ్యం కలగడం అదృష్టం,అవకాశమని, ఆ సేవలను భగవంతుని సేవతో సమానంగా భక్తులకు అవసరమైన సేవలు మర్యాదపూర్వకంగా ,మంచిమాటతో అందించాలని తెలిపారు. గ్యాలరీల్లో, క్యూలైన్లలో భక్తుల తోపులాటలు, తొక్కిసలాటలకు అవకాశం లేకుండా నిరంతరాయంగా పర్యవేక్షణ ఉండాలన్నారు. తిరుమలలో పక్కాగా పార్కింగ్ ఏర్పాట్లు చేయాలన్నారు. మాఢవీధుల్లోని గ్యాలరీల్లో వాహనసేవల వీక్షణకు 1.25లక్షలమంది భక్తులు ఉండే అవకాశం ఉందని, భద్రతను మరింతగా అప్రమత్తంగా వ్యవహరించాలన్నారు. ఈ సమావేశంలో తిరుమల అదనపు ఎస్పీ రామకృష్ణ, డిఎస్పీ విజయశేఖర్, ఆలయ డిప్యూటీ ఇఓ లోకనాథం, టిటిడి విఎస్‌ఓ ఎస్టీవిరామ్‌కుమార్, సురేంద్ర, సిఐలు విజయకుమార్, రాముడు, తదితరులు పాల్గొన్నారు.




## స్వామివారి ఆశీస్సులతో అంతామంచి జరుగుతోంది


### - అపోలో ఆస్పత్రి చైర్మన్ డాక్టర్ ప్రతాప్‌రెడ్డి



**తిరుమల,జనవరి 23ప్రభాతవార్తప్రతినిధి:** తిరుమల శ్రీవేంకటేశ్వరస్వామి ఆశీస్సులతోనే అంతా మంచి జరుగుతుందని అపోలా ఆస్పత్రి చైర్మన్ డాక్టర్ ప్రతాప్‌సిరెడ్డి తెలిపారు. , ప్రజలు సుఖసంతోషాలతో ఉండాలని వేడుకున్నట్లు తెలిపారు. గురువారం ఉదయం దంతపతులు ఇద్దరూ ఆలయంలోనికి చేరుకున్నారు. శ్రీవారిని దర్శించుకుని తీర్థప్రసాదాలు అందుకున్నారు.

## తిరుమల మొదటి ఘాట్‌లో ఏనుగులు

### - భయంతో పరుగులుతీసిన వాహనదారులు



**తిరుమల,జనవరి 23ప్రభాతవార్తప్రతినిధి:** వేసవిప్రారంభానికి ముందే శేషాచలంఅడవుల్లో ఏనుగులు, చిరుతపులులు జనాన్ని భయపెడుతున్నాయి. ఇటీవల కాలంలో తిరుపతి పరిసరాల్లోని గ్రామాల సమీపంలోని అడవుల్లో ఏనుగులగుంపు సంచరించడం, ఏకంగా ఓ వ్యక్తిని తొక్కిహతమార్చిన సంగతి తెలిసిందే. తాజాగా గురువారం మధ్యాహ్నం తిరుమల మొదటిఘాట్‌లో తిరుపతికి వెళ్ళే మార్గంలో ఏడవమైలు సమీపంలో అడవిలో ఏనుగులు సంచారం జరిగింది. ఒక్కసారిగా పదివరకు ఏనుగుల గుంపు అడవిలోంచి దారితప్పి నీటికోసం వెతుక్కుంటూ ఘాట్‌రోడ్డుపైకి వచ్చేశాయి, ఏనుగులు గుంపుగా ఉంటూ అక్కడ చెట్లు, భారీ వృక్షాలను విరిచి తినడం కనిపించింది. తిరుపతికి వాహనాల్లో దిగుతున్న భక్తులు భయంతో వాహనాల వేగం పెంచి కదిలారు. భక్తులు అటవీఅధికారులకు సమాచారం అందించడంతో అక్కడకు చేరుకుని అడవిలోపలకు తరిమే ప్రయత్నాలు చేశారు. కాగా తిరుమల మొదటి ఘాట్‌లో తరచూ ఏనుగులు రోడ్డుదాటుతూ భక్తులను భయాందోళనకు గురిచేస్తున్న విషయం తెలిసిందే. ఏనుగుల పాదముద్రలు, అవి వేసిన పేడ ఆధారాలతో పదివరకు ఏనుగుల గుంపు ఇటుగా దారితప్పి వచ్చినట్లు కనుగొన్నారు. తిరుమల శేషాచలం అడవిలో ఏనుగులు సంచారం ఉంది. ప్రతి ఏడాది వేసవిలో నీటికోసం ఏనుగులు దారితప్పి సమీపంలోని శ్రీగంధవనంలోకి, పార్వేటమండపం ప్రాంతంలోకి వచ్చేస్తుంటాయి.

## నిబంధనలు అతిక్రమించిన మఠానికి నోటీసులు

**తిరుమల,జనవరి 23ప్రభాతవార్తప్రతినిధి:** తిరుమలకొండపై బాగల్కోటి బసవేశ్వర వీరశైవవిద్య వార్ధకసంఘ్ మఠం టిటిడి నిబంధనలకు విరుద్ధంగా భవన నిర్మాణం చేస్తున్నారనే సామాజిక మాధ్యమాల ప్రచారంపై టిటిడి రెవెన్యూ అధికారులు గురువారం తనిఖీ చేశారు. టిటిడి ఆమోదించిన భవన నిర్మాణ ప్రణాళికకు భిన్నంగా ఐదు అంతస్థుల భవనం నిర్మిస్తున్నారని, నిర్మాణ ఎత్తు 18మీటర్లు నిర్మాణం జరిగిందని పిర్యాదు అందింది. దీనిపై గురువారం సాయంత్రం టిటిడి రెవెన్యూ,పంచాయతి అధికారులు సర్వేయర్, ఇంజనీర్ కలసి మఠం తనిఖీ చేశారు. అయితే నిర్మాణప్రణాళిక మేరకు 4అంతస్థులు మాత్రమేనని, ఖాళీస్థలంలో కూలీల కోసం తాత్కాలిక రేకుల షెడ్డును నిర్మిస్తున్నారన్నారు. దీనిపై ఎత్తు అతిక్రమణ విషయమై ఆ మఠం యాజమాన్యానికి సంజాయిషీ కోరుతూ నోటీసు జారీచేస్తామని టిటిడి తెలిపింది.

# ఎమ్మెల్యే అమిలినేని ఆధ్వర్యంలో మంత్రి లోకేష్ జన్మదిన వేడుకలు

- రక్తదాన శిబిరానికి పోటెత్తిన నాయకులు, కార్యకర్తలు, అభిమానులు
- మహిళలకు చీరలు పంపిణీ చేసిన ఎమ్మెల్యే అమిలినేని, అధ్యక్షుడు వెంకట శివుడు



సర్టిఫికెట్లను పంపిణీ చేస్తున్న అమిలినేని సురేంద్రబాబు

**అనంతపురం, జనవరి 23 ప్రభాతవార్త బ్యూరో** తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి, రాష్ట్ర విద్యా, ఐటి శాఖ మంత్రి వర్యులు నారాలోకేష్ బాబు జన్మదిన వేడుకలను అనంతపురం జిల్లా కళ్యాణదుర్గం ఎ మ్మెల్యే అమిలినేని సురేంద్రబాబు గురువారం అంగరంగ వైభవంగా నిర్వహించారు. కళ్యాణదుర్గంలో ఎమ్మెల్యే కార్యాలయం ప్రజావేదిక వద్ద స్వాతంత్ర్య సమరయోధుడు సుభాస్‌చంద్రబోస్ జయంతిని పురస్కరించుకొని ఆయన చిత్రపటానికి ఎమ్మెల్యే అమిలినేని సురేంద్రబాబు టిడిపి జిల్లా అధ్యక్షులు వెంకట శివుడు యాదవ్, ఇతర టిడిపీ సీనియర్ నాయకులు పూలమాలలు వేసి నివాలులు అర్పించారు. ఇదే సమయంలో కళ్యాణదుర్గం శాసనసభ్యులు అమిలినేని సురేంద్రబాబు, జిల్లా తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు వెంకట శివుడు యాదవ్‌లు యువనేత మంత్రి నారాలోకేస్ పుట్టిన రోజు వేడుకల్లో భాగంగా మెగా రక్తదానం, శిబిరంలో పాల్గొన్న రక్త దాతలను పేరుపేరున పలకరిస్తూ మరింత ఉత్సాహాన్ని నింపారు. అనంతరం నారాలోకేష్‌బాబు పుట్టినరోజు కోసం ప్రత్యేకంగా తయారు చేయించిన కేకును ఎమ్మెల్యే సురేంద్రబాబు కట్ చేసి టిడిపి కార్యకర్తల మధ్య ఆనందంతో గడిపారు. మంత్రి నారాలోకేష్ పుట్టిన రోజు పురస్కరించుకొని పెద్ద ఎత్తున మహిళలను సమీకరించి వారికి చీరలను ఉచితంగా ఎమ్మెల్యే సురేంద్రబాబు పంపిణీ చేయడం విశేషం. నియోజకవర్గంలోని 10వేల మంది పేద మహిళలకు చీరలను పంపిణీ చేసినట్లు నిర్వాహకులు చెబుతున్నారు. మంత్రి నారాలోకేష్ పుట్టినరోజు పురస్కరించుకొని పెద్ద ఎత్తున మహిళలకు చీరలు పంపిణీ చేయడంతో వారు ఆనందంతో ఇంటి ముఖం పట్టారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే అమిలినేని సురేంద్రబాబు మాట్లాడుతూ.. రాష్ట్రం అన్ని రంగాల్లోను అభివృద్ధి చేయాలనే లక్ష్యంతో పరిశ్రమలు తీసుకురావడం తద్వారా ఉద్యోగ, ఉపాధి అవకాశాలు కల్పించాలనే కష్టపడుతున్న రాష్ట్ర యువనేత నారాలోకేస్ జన్మదినం ఇంత ఘనంగా నిర్వహించడం చాలా గొప్ప విషయం అన్నారు. రక్తదాన శిబిరానికి స్వచ్ఛందంగా వచ్చి రక్తం ఇచ్చిన ప్రతి ఒక్కరికి పేరు పేరున ధన్యవాదులు తెలుపుతున్నా..

ఎన్ని ఇబ్బందులు వచ్చిన మన కళ్యాణదుర్గం అభివృద్ధి కోసం మేము కూడా యువనేత లోకేష్‌బాబు బాటలోనే నడుస్తామని ఎమ్మెల్యే చెప్పారు. వచ్చే రెండేళ్లలో బిటిపి కాలువ పూర్తి చేసి నీటిని తీసుకువచ్చి ఈ ప్రాంతాన్ని అభివృద్ధి బాటలో నడుపుతామని తెలిపారు. కార్యక్రమానికి నియోజకవర్గంలోని సీనియర్ టిడిపి నాయకులు, కూటమి నాయకులు, కార్యకర్తలు, మహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.


# ఆస్కార్ నామినేషన్లకు పోటాపోటీగా చిత్రాలు




**లాస్‌ఏంజెల్స్, జనవరి 23:** సినీప్రియులు ఎంతో ఉత్కంఠతో ఎదురుచూసే ఆస్కార్స్ 2025 అవార్డులకోసం పోటీపడుతున్న చిత్రాల జాబితాను అకాడమీ ప్రకటించింది. లాస్‌ఏంజెల్స్‌లో దావానలంగా వ్యాపించిన కార్చిచ్చుకారణంగా నామినేషన్ల కార్యక్రమం వాయిదాపడుతూ వచ్చింది. చివరకు గురువారం 97వ అకాడమీ అవార్డులకోసం పోటీపడుతున్న చిత్రా జాబితా విడుద లయింది గోల్డెన్‌గ్లోబ్ అవార్డుల్లో సత్తాచాటిన 'దిబ్రూటలిస్ట్' 'ఎమి లియా పెరెజ్' చిత్రాలు అత్యధిక కేటగిరీల్లో నామి నేషన్స్ సొంతం చేసు కున్నాయి. తర్వాత స్థానాల్లో కాన్‌క్లేవ్, అనోరా, ది సబ్‌స్టాన్స్, ది రియల్‌పెయిన్, వక్డ్, ఎ కంప్లీట్ అన్నో న్, డ్యూన్ పార్ట్2 చిత్రాలున్నాయి. ఇక ఇండియన్ షార్ట్‌ఫిలిమ్ అనోజా ఉత్తమ షార్ట్‌ఫిలిం కేటగిరీలోనామినేషన్ సొంతంచేసుకుంది. ఆడమ్ జగ్రేవ్స్ దర్శకత్వంలో వచ్చిన ఈచిత్రానికి ప్రియాంక చోప్రా జోన్స్ఎగ్జిక్యూటివ్‌ప్రొడ్యూసర్‌గా ఉన్నారు. ఈ ఏడాది మార్చి 2న అవార్డులప్రధానోత్సవంజరగనున్నది. కోనన్ ఒబ్రియాన్ ఈకార్యక్రమానికి వ్యాఖ్యాతగా ఉన్నారు. జాబితాపరంగాచూస్తే ఉత్తమ చిత్రం కేటగిరీలో అనోరా, దిబ్రూటలిస్ట్, ఎ కంప్లీట్ అన్నోన్,కాన్‌క్లేవ్, డ్యూన్ పార్ట్2లుతోపాటు ఎమిలియా పెరెజ్,ఐయామ్‌స్టిల్ హియర్,నికెల్‌బాయ్స్, ది సబ్‌స్టాన్స్,విక్డ్ చిత్రాలున్నాయి. ఉత్తమ దర్శకుల కేటగిరీలో సీన్ బేకర్ ఆనోరా, దిబ్రూటలిస్టు దర్శకుడు బ్రాడీ కార్బెట్,ది కంప్లీన్‌అ న్నోన్ దర్శకుడు జేమ్స్‌మ్యాన్‌గోల్డ్, ఎమిలియా పెరెజ్ దర్శకుడు జాక్వెస్ అడియార్డ్, సబ్‌స్టాన్స్ దర్శకుడు కోరల్లీ ఫార్గేట్‌లు ఉన్నారు. ఉత్తమ నటుల కేటగిరీలో ఆడ్రియాన్‌బ్రాడీ(ది బ్రూటలిస్టు), ది కంప్లీట్ అన్నోన్ నటుడు తిమోతి చాలమెట్, సింగ్‌సింగ్ నటుడు కోల్‌మెన్ డొమినింగో, కన్‌క్లేవ్ నటుడు రే ఫియెన్నెస్, ది అప్రెంటిస్ నటుడు సబాస్టియన్‌స్టాన్‌లున్నారు. ఇక ఉత్తమ నటి కేటగిరీలో విక్డ్ చిత్రంలో సింథియా ఎరివో, ఎమిలియా పెరెజ్ నటి కార్లా సోఫియా గాస్కన్, అనోరా నటి మికెమాడిసన్, ది సబ్‌స్టాన్స్ నటి డెమిమూర్, ఐయామ్ స్టిల్ హియర్ ఫెర్నాండా టోర్రెస్‌లున్నారు. ఉత్తమ సహాయనటులుగా యురా బోరిసోవ్ అనోరా చిత్రంలోనటనకు వచినచంది. ది రియల్‌పెయిన్ చిత్రనటుడు కిరెన్ కల్కిన్,ది కంప్లీట్ అన్నోన్ ఎడ్వర్డ్ నార్తన్, దిబ్రూటలిస్టు నటుడు గాయ్‌పియర్స్, ది అప్రెంటిస్ నటుడు పెరీమీ స్ట్రాంగ్‌లకు లభించింది. ఇక ఉత్తమ సహాయనటిగా ది కంప్లీట్ అన్నోన్‌నటి మోనికా బార్బరో, విక్డ్ నటి ఆరియానా గ్రాండే, దిబ్రూటలిస్టుచిత్రనటి ఫెసిలిటీ జోన్స్, కాన్‌క్లేవ్ నటి ఇసబెల్లా రోస్సె లిని, ఎమిలియా పెరెజ్‌నటి జోయా సాల్దానాలు దక్కించుకున్నారు.

# నేతాజీ చరిత్ర నేటితరానికి స్ఫూర్తి

### పరాక్రమ్ దివస్ సందర్భంగా ప్రధాని మోడీ



**న్యూఢిల్లీ, జనవరి 23:** వికసిత్‌భారత్ లక్ష్య సాధన కోసం దేశప్రజలంతా సమైక్యంగా నిలిచి కృషిచేయాలని సమిష్టికృషితోనే వికసిత్ భారత్ సాధించగలమని ప్రధాని నరేంద్రమోడీ అన్నారు. నేతాజీ సుభాష్‌చంద్రబోస్ జయంతి సందర్భంగా ఆయనకు నివాళులర్పించిన అనంతరంమోడీ మాట్లాడుతూ కొన్ని శక్తులు దేశాన్ని నిర్వీర్యం చేయాలని, మన ఐక మత్యాన్ని బలహీనపరచాలని కృషి చేస్తున్నా యని అన్నారు. నేతాజీ జయంతిని పరాక్రమ్‌దివస్‌గా జరుపుతున్న సంగతి తెలిసిందే. నేతాజీ జీవితం దేశ ప్రజలకు స్ఫూర్తిదాయకమని అనుసరణీయమని అన్నారు. జయంతిసందర్భంగా ఆయన వర్చువల్‌గా మాట్లాడుతూ నేతాజీని బోస్ అని ఎంతో గౌరవంగా పిలుచుకుంటామని దేశ స్వాతంత్ర్యం కోసం ఆయన అనితరసాధ్యమైన పోరాటంచేసారన్నారు. ఆయన ఎప్పుడ శ్రేయోదాయకజోన్‌లోకి వెళ్లలేదని అదేవిధంగా ఇపుడు మనం ఉన్న శ్రేయోదాయకజోన్‌నుంచి బయటకు వచ్చి వికసిత్‌భారత్ సాధించాలని పిలుపునిచ్చారు. మనదేశం గ్లోబల్‌గా ఎంతోమంచిదేశంగా పేరురావాలని కోరారు. సామర్థ్యం పెంపుపై దృష్టి సారించాలని కొత్త కొత్త అన్వేషణలు తీసుకు రావాలన్నారు. భారత్‌లో ఐకమత్యం ఎలా ఉండాలనేందుకు బోస్ జీవితాన్ని స్ఫూర్తిగా తీసుకోవాలని తద్వారానే వికసిత్ భార్ సాధించగలమని అన్నారు. అప్పుడే బోస్‌కు మనం నిజమైన నివాళి అర్పించినట్లవుతుందన్నారు. నేతాజీ తన ప్రసంగాల్లో నిరంతరం భారత్ వాసరత్వ సంస్కృతిని ప్రశంసించేవారని, భారతలో సుసంపన్నమైన ప్రజాస్వామిక చరిత్రను ప్రస్తావించి ప్రజలు వీటినుంచే స్ఫూర్తి పొందాలని కోరుకునేవారన్నారు. 25 కోట్లమంది ప్రస్తుతం పేదరికం నుంచి విముక్తిపొందారని, సాయుధదలాలకు అత్యాదునిక మౌలిక వనరులు కల్పిస్తున్నామని గడచిన దశాబ్దకాలంగా ఎంతో కృషి జరిగిందన్నారు. ప్రపంచ వ్యాప్తంగా భారత్ శక్తివంతమైన వాణి వినిపిస్తోందని భారత ప్రగతికి ప్రపంచవ్యాప్తంగా సానుకూల స్పందన వస్తోందన్నారు. అండమాన్‌లో ద్వీపానికి బోస్‌పేరు పెట్టినట్లు గుర్తుచేసారు. ఇండియా గేట్‌వద్ద బోస్ అతిపెద్ద విగ్రహం ఏర్పాటయిందని, ఆయన జయంతిని పరాక్రమ్‌దివస్‌గా కొనాగిస్తున్నామని ఆయన దేశానికి చేసిన సేవలకు గుర్తుగానే ఇవన్నీ అమలుచేసామన్నారు. పార్లమెంటులో కూడా బోస్ సంస్మరణ జరిగింది. మోడీ తన సహచర కేబినెట్‌సభ్యులతోపాటు వివిధ పార్టీల నాయకులు కాంగ్రెస్ అధ్యక్షుడు మల్లికార్జున్‌ఖర్గేతో కలిసి ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

## ముడా కుంభకోణంలో కర్ణాటక సిఎం సిద్ధరామయ్యకు క్లీన్‌చిట్



**బెంగళూరు, జనవరి 23:** ముడా కుంభకోణంలో కర్ణాటక లోకాయుక్త ముఖ్యమంత్రి సిద్ధ రామ య్య, ఆయన భార్య పార్వతిల పాత్ర ఏమీలేదని ఎలాంటి అవక తవ కలకు వారు పాల్ప డలేదని క్లీన్‌చిట్ ఇచ్చింది. విచారణలో సిఎం పాత్ర ఉందనడానికి ఎలాం టి ఆధారాలు లేవని లోకాయుక్త తేల్చింది. అయితే ముడా అదికారులు కొన్ని నిబంధనలు ఉల్లంఘించారని ముడా అధికారులు, రెవెన్యూ సిబ్బంది కూడా భూమి డీనోటిఫి కేషన్, బదలాయించేప్రక్రియలో నిబందనలు పాటించలేదని గుర్తిం చింది. ఈ అధికారుల అవకతవకలతో కొన్ని నిబంధనలు కూడా పట్టించు కోలేదని లోకాయుక్త తన నివేదికను సిద్ధంచేసింది. ఇందుకోసం న్యాయ నిపుణుల కమిటీని కూడా సంప్రదించింది. తదుపరి చర్యలు ఏం తీసుకోవాలన్న అంశంపై న్యాయనిపుణులను లోకాయుక్త సంప్రదిస్తోంది. ఈ కుంభకోణంలో అదికారులు సిబ్బంది నేరపూరిత చర్యలపై ఖచ్చితంగా శిక్షలుండాలని భావిసెట్టంది. విచారణపరంగా లోకాయుక్తఎస్పీ టిజె ఉదేశ్ ఇందుకు సంబంధించి సమగ్ర నివేదికను రూపొందించారు. ఈ నివేదికను సోమవారం కోర్టుకు సమర్పిస్తారని అంచనా. ముడాపరిధిలో ఉన్న పాలనా పరమైన లోపాలను ఎత్తిచూపించిన నివేదిక ఆధారంగా తదుపరి చర్యలు కూడా ఉంటాయని చెపుతున్నారు.

## మార్చి 6 నుంచి ఎస్‌ఎస్‌సి ప్రీఫైనల్ పరీక్షలు

### షెడ్యూల్‌ను ప్రకటించిన పాఠశాల విద్య డైరెక్టర్ నరసింహారెడ్డి

**హైదరాబాద్, జనవరి 23, ప్రభాతవార్త:** రాష్ట్రంలో మార్చి 21 నుంచి జరగ నున్న 10వ తరగతి పరీక్షలకంటే ముందుగా వారికి ప్రీఫైనల్ పరీక్షలను నిర్వహించనున్నారు. ప్రీఫైనల్ పరీక్షలను మార్చి 6 నుంచి ప్రారంభించ నున్నారు. మార్చి 6 నుంచి 15 వరకు పరీక్షలను నిర్వహించడానికి పాఠశాల విద్య డైరెక్టర్ ఈవీ నరసింహారెడ్డి షెడ్యూల్‌ను జారీ చేశారు. పరీక్షలను మధ్యాహ్నం 1.15 గంటల నుంచి సాయంత్రం 4.15 గంటల వరకు నిర్వహించనున్నారు. ఫిజిక్స్, బయాలజీ పరీక్షలను మధ్యాహ్నం 1.15 గంటల నుంచి మధ్యాహ్నం 2.45 గంటల వరకు నిర్వహిస్తారు.

వార్త

పొరపాట్లు చేయకుండా ఉండటానికి ఏకైక మార్గం అనుభవం సంపాదించడం, కానీ పొరపాట్లు చేయకుండా అనుభవం సంపాదించడం సాధ్యంకాదు.

న-ఎమ్. షాగిన్యాన్

# ఆదరణ తగ్గుతున్న ప్రభుత్వ విద్య


ఒకనాడు ఎంతో పవిత్రంగా భావించి ఆరాధించి పూజించిన విద్య రానురాను అంగడి సరుకుగా మారిపోతున్నది. ప్రస్తుతం విద్య ఒక వ్యాపారంగా రూపుదాల్చింది. అన్నింటికంటే ముఖ్యంగా ప్రభుత్వ విద్య రానురాను ప్రజాదరణ కోల్పోతున్నదేమోననిపిస్తున్నది. అందుకు ప్రభుత్వరంగంలో ఉన్న విద్యాసంస్థల నుంచి ప్రైవేట్ రంగంలోకి చేరుతున్న విద్యార్థుల సంఖ్యనే ఉదహరించవచ్చు. మరోకపక్కప్రైవేట్ రంగంలో విద్యావ్యాపారం వెర్రితలలు వేస్తున్నది. లాభసాటిగా ఉన్న ఈవ్యాపారంలో గతంలో ఇతర వ్యాపారాలు చేసేవారు, కాంట్రాక్టర్లు, అన్నింటికంటే ముఖ్యంగా రాజకీయ నాయకులు నేరుగా భాగస్వాములు అవుతున్నారు. విద్యాశాఖలో పటిష్టమైన చట్టాలున్నా అమలు చేయగలిగిన సామర్థ్యంగల అధికారగణం ఉన్నా పరిస్థితి రానురాను అగమ్యగోచరంగా మారుతున్నది. వాస్తవంగాచూస్తే ఒకనాడు ప్రభుత్వ పాఠశాలలే తప్ప ప్రైవేట్‌బడులులేవు. ఎక్కడో పట్టణాల్లో, నగరాల్లో ప్రైవేట్ బడులు నడిచేవి. వాటిలో కూడా వ్యాపార ధోరణులు కన్పించేవికావు. లాభనష్టాలతో సంబంధం లేకుండా కేవలం సేవాదృక్పథంతో విద్యాసంస్థలు సేవలు అందించేవి. నిర్వాహకులు సామాజిక బాధ్యతగా భావించి బడులు నడిపేవారు. అందువల్ల ఆనాటి ప్రైవేట్ పాఠశాలలను అరికట్టే అవసరం లేకుండా పోయింది. అందుకే చట్టాల అవసరం అప్పట్లో తలెత్తలేదు. ఇక ప్రభుత్వరంగంలో కూడా ఆనాడు అంతో ఇంతో ప్రతిష్టంగా నడిచేవి. రాజకీయ జోక్యం ఉండేది కాదు. కానీ రానురాను పరిస్థితులు మారిపోయాయి. పాలకుల అశ్రద్ధ, అరకొర నిధులు, అవినీతి, వీటన్నింటిని మించిన రాజకీయ జోక్యంతో విద్యాప్రమాణాలు అడుగంటిపోతున్నాయి. రాబోయే రోజుల్లో పరిస్థితి ఎలా ఉంటుందనే ఆందోళనలు కూడా వ్యక్తమవుతున్నాయి. బీదాబిక్కి జనం కూడా నాణ్యమైన విద్య ప్రైవేట్ పాఠశాలల్లోనే దొరుకుతుందనే నమ్మకంతో ఆ వైపే మొగ్గు చూపుతున్నారు. ఏమాత్రం ఆర్థిక వసతులు లేనివారు, మరోదారి లేక విధిలేని పరిస్థితుల్లోనే ప్రభుత్వ పాఠశాలల బాటపడుతున్నారు. ఇటీవల కాలంలో గ్రామాలకు కూడా ఈ ప్రైవేట్ విద్యావ్యాపారం విస్తరించింది. ఇక ప్రభుత్వ పాఠశాలల పరిస్థితి ఏమిటనేది ప్రశ్నార్థకంగా కన్పిస్తున్నది. ఇటీవల కాలంలో యేడాది యేడాదికి ప్రభుత్వ పాఠశాలలో చదువుతున్న విద్యార్థుల సంఖ్య తగ్గిపోతుంటే ప్రైవేట్ రంగంలో పెరిగిపోతున్నారు. ఇటీవల సాక్ష్యాత్తు తెలంగాణ ప్రభుత్వం పాఠశాలల విద్యకు సంబంధించిన వివరాలు అసెంబ్లీలో వెల్లడించింది. 2021-22 విద్యాసంవత్సరంలో ప్రభుత్వబడులలో విద్యార్థులు ముప్పైలక్షల డెబ్బైఎనిమిదివేల నూట ఎనభైతొమ్మిది మంది ఉండగా ప్రైవేట్ బడుల్లో ఇరవై ఎనిమిది లక్షల అరవైయేడు వేల ఐదువందల తొంభైయేడు మంది ఉన్నారు. అయితే 2022-23 విద్యా సంవత్సరం నాటికి ప్రభుత్వ స్కూళ్ల విద్యార్థుల సంఖ్య తగ్గి ప్రైవేట్ రంగంలో పెరిగిపోయింది. సర్కారు బడుల కంటే ప్రైవేట్‌స్కూళ్లల్లో దాదాపు రెండు లక్షల మందికి పైగా విద్యార్థులు అదనంగా అడ్మిషన్లు తీసుకున్నారు. 2023-24 సంవత్సరంలో ప్రభుత్వ స్కూళ్లలో చేరేవారి సంఖ్య మరింత తగ్గిపోయింది. ప్రభుత్వ పాఠశాలల్లో ఇరవైఆరు లక్షల ముప్పైఆరువేల ఆరువందల ముప్పైకి పరిమితం కాగా, ప్రైవేట్ బడుల్లో ముప్పైనాలుగు లక్షలకుపైగా ప్రవేశాలు పెరిగిపోయాయి. అంటే దాదాపు ప్రభుత్వ స్కూళ్ల కంటే ఏడు లక్షలకుపైగా ఎక్కువ మంది చేరారు. ఈయేడాది విద్యాసంవత్సరం కూడా అదే పరిస్థితి. ఇలాగే ప్రభుత్వరంగంలో విద్యార్థుల సంఖ్య తగ్గిపోతుంటే ఆ పాఠశాలల పరిస్థితి ఎటువైపు దారిస్తుందో? ఎందుకు ఈ పరిస్థితి? కారకులు ఎవరు? కారణాలు ఏమిటి? అనేది అటు అధికార వర్గాలకు కానీ, పాలకుల కానీ తెలియందికాదు. మధ్యాహ్నభోజనం అందిస్తాం, పుస్తకాలు ఉచితంగా ఇస్తాం, బోధన ఫ్రీగా చేస్తామంటూ సకల విధాల ప్రాధేయపడుతూ ప్రభుత్వ పాఠశాలల్లో చేర్పించేందుకు ప్రయత్నం చేస్తున్నా భరించలేని ఫీజులు ప్రైవేట్ రంగంలో కట్టాల్సి వస్తున్నా అటువైపే మొగ్గు ఎందుకు చూపుతున్నారో పాలకులు ఆలోచించాలి. అంతే కాదు ప్రైవేట్ రంగంలో కంటే శిక్షణ పొందిన ఉన్నత చదువులు చదివిన ఎందరో ఉపాధ్యాయులు ప్రభుత్వ రంగంలో ఉన్నారు. ప్రభుత్వ పథకాలు ఆశయాలు కాగితాల వరకే బాగానే ఉంటున్నాయి. ఆచరణకు వచ్చేసరికి అసలు సమస్యలే గుదిబండలా మారుతున్నాయి. అన్నింటికంటే ముఖ్యంగా పాఠశాలల్లో కనీస వసతుల కొరత తీవ్రంగా కన్పిస్తున్నది. తెలంగాణ రాష్ట్రం వరకు పరిశీలించినా వేలాది ఉపాధ్యాయ పోస్టులు ఖాళీగా ఉన్నాయి. మంచినీరు, మరుగుదొడ్లు వంటి కనీస వసతులు లేకపోవడం ప్రత్యేకంగా బాలికలు పడుతున్న ఇబ్బందులు అన్నీ ఇన్నీ కావు. ఎనిమిది దశాబ్దాలు కావస్తున్నా అందరికి విద్య అందించాలనే లక్ష్యం కనుచూపుమేరలో కన్పించడం లేదు. దేశాభివృద్ధికే కాదు మానవజాతి అభ్యున్నతికివిద్య పునాది అనేది నిర్వివాదాంశం. ఆరేళ్ల నుంచి పద్నాలుగు యేళ్ల బాలబాలికలందరికీ ఉచిత విద్య అందించాలనే కార్యక్రమాన్ని పదేళ్లలో పూర్తి చేయాలని స్వాతంత్ర్యం రాగానే పెద్దలు నిర్ణయించారు. ఆ సంకల్పం కాగితాల్లోనే కనుమూసింది. ఇక డిపెప్, ఎపెప్ సర్వశిక్ష అభియాన్ వంటి కార్యక్రమాలు చేపట్టి దేశవ్యాప్తంగా లక్షలాది కోట్ల రూపాయలు వెచ్చిస్తున్నా లక్ష్యాన్ని చేరుకోలేకపోతున్నారు. ఇప్పటికైనా పాలకులు కళ్లు తెరవాలి. బాలబాలికలను భావిపౌరులుగా తీర్చిదిద్దాల్సిన ప్రభుత్వరంగంలోని విద్యావ్యవస్థను ఇంతటి దారుణపరిస్థితుల్లోకి నెట్టడం ఏమాత్రం సమంజసం కాదు.

దుష్టులకు బలం హింస, రాజులకు రక్షించడమే బలం, గుణవంతులకు సహనమే బలం.



హెచ్ లాంగ్‌ఫెలో

నీ తోటి మనుషులతో నీవే ఎక్కువ తెలివైనవాడిగా, ఎక్కువ చదువుకున్న వాడిగా ఎప్పుడూ వ్యవహరించకు.



బెర్నార్డ్ షా

## ప్రజావాక్కు



### కానరాని క్లోరినేషన్!

గత సంవత్సరం అక్టోబర్ నెలలో విజయనగరం జిల్లా, గుర్ల గ్రామంలో కలుషితనీరుతో అతిసార వ్యాధి విజృంభించి పలువురు గ్రామస్థులు ఆసుపత్రి పాలవడంతో ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ గ్రామాన్ని సందర్శించి రాష్ట్రంలో చెరువులు, నీటి ట్యాంకులు పరిశుభ్రంగా ఉంచుతామని, క్లోరినేషన్ నిర్దేశిత ప్రమాణాలతో క్రమం తప్పకుండా చేయిస్తామని చెప్పారు. అయినా, మూడు నెలలు గడిచినా పరిస్థితిలో మార్పు రాలేదు! ఇప్పటికీ గ్రామాల్లో చెరువుల్లో పసరు నీళ్లే ప్రజలకు దిక్కయ్యాయి! ఉపముఖ్యమంత్రి చెప్పినట్లు క్లోరినేషన్ జరగటం లేదు! ట్యాంకులు శుభ్రం చేయడం లేదు! ఆపైన ప్లాస్టిక్, ఇతర వ్యర్థాలు నదులు, కాలువలు, చెరువుల్లో చేరుతున్నాయి. ఉపముఖ్యమంత్రి పరిస్థితి తీవ్రత గుర్తించి తక్షణం తాగు నీటి సరఫరా వ్యవస్థపై దృష్టి సారించాలి.

-గరిమెళ్ల రామకృష్ణ, ఏలూరు, ఏలూరు జిల్లా

### యువతలో నశిస్తున్న ఓపిక

జనవరి 26, 2025 తేదీన భారతదేశం 76వ రిపబ్లిక్ దినోత్సవం జరపుకుంటున్నది. అంటే అనేక మేధావుల కృషి, శ్రమ,వివిధ దేశాలరాజ్యాంగాల పరిశీలనల ఫలితంగా భారత రాజ్యాంగం రాయబడింది. స్వాతంత్ర్య దినోత్సవం, రిపబ్లిక్‌డేలను లోపలన్నజాతీయ జెండాను, గాంధీగారి ఫోటోను బయటకుతీసి దుమ్ము దులిపి పొడవాటి స్తంభానికి కట్టి, ఎగురవేసి స్వీట్లు, హాట్లు తినేసి వచ్చేస్తున్నాం. పెద్దలు ఎవరయినా ఆ రోజు ప్రాముఖ్యతను వివరించి చెప్తారా అంటే అదీలేదు. పోనీ చెప్పాలని ఈ తరం వారికి తెలియాలని ఒకరిద్దరు ముందు కొస్తే వినేవారు కనుమరుగవుతున్నారు. ఈనాటి యువతలో ఓపిక నశిస్తోంది. క్రమశిక్షణ కరువవుతోంది.

-ఎన్. రామలక్ష్మి, సికింద్రాబాద్

### ఉచిత పథకాలకు అర్హత ఉండాలి

గ్రామసభలో గందరగోళంలో అయోమయంగా దామెర కుంట ప్రజలున్నారు. అప్లికేషన్ లిస్టు తయారీకే భారీగా ప్రజలు హాజరయ్యారు. సెలక్షన్ లిస్ట్ మాత్రం కాదు. ఉన్నత విద్యావంతులు ఆస్తిపారులు భూమికలిగి వారు కూడా మేము మాకు అర్హత ఉన్నది అంటే మేము సైతం అన్నట్లుగా పరేషాన్ అవుతున్నారు.

-సింగు. లక్ష్మీనారాయణ, భూపాలపల్లి

### ట్రంప్ స్పీడు ఇదేగా!

రెండోసారి అమెరికా అధ్యక్షునిగా ప్రమాణం చేసిన డోనాల్డ్ ట్రంప్ స్పీడుని ఏస్పీడో మీటర్లూ కొలవలేవు. పదవీ బాధ్యతలు తీసుకున్న క్షణమే టన్నులకొద్దీ నిర్ణయాలు చకచకా తీసుకున్నారు. కొన్ని ఎన్నికల్లో చెప్పినవీ, మరి కొన్ని అప్పటికప్పుడే చెప్పినవి. ఆయన సంతకాలతో దేశం లోపలా, బయటా షాకులే. అమెరికాను మళ్లీ ఘనతపొందిన దేశంగా చేస్తానంటూ ఆయన వస్తూనే డజన్ల కొద్దీ ఆదేశాలపై సంతకాలు చేశారు. అందులో గత ప్రభుత్వం ఇచ్చిన 78ఆదేశాల రద్దుతో మొదటిపద్దు మొదలెట్టారు. తర్వాత ముఖ్యమైన నిర్ణయం అమెరికాలో పుట్టిన వారికి ఆటోమేటిక్‌గా వర్తించే పౌరసత్వపు హక్కు రద్దు. తర్వాత ప్రపంచ ఆరోగ్య సంస్థ నుండి వైదొలగడం. పర్యావరణ రక్షణ బాధ్యత పూచీపడాల్సిన పారిస్‌ఒప్పందం నుండి తప్పుకోవడం.

-డా.డి.వి.జి. శంకరరావు, మాజీ ఎంపీ

### స్వయం ఉపాధికి రుణాలు

పేదరిక నిర్మూలనలో భాగంగా ఏపిప్రభుత్వం బిసిఈ బిసి కులాల్లో అర్హులకుస్వయం ఉపాధినిమిత్తం కొత్తరుణాన్ని లబ్దిదారుల వాటాలేకుండా ఇవ్వనుంది. హెచ్చుశాతం ఉన్నబిసి కులాల్లో పిల్లలు ప్రతిభతోపాటు నిరుద్యోగులుగా ఉన్నారు. వీరికి కేంద్ర స్థాయిలో ఉద్యోగాల్లో రిజర్వేషన్ పెంచితే మంచిది. దీనికి ఎన్నో సుదీర్ఘ పోరాటాలు చేస్తున్నారు. ఉన్నత స్థాయి పోటీ పరీక్షలకు ఈ మధ్య ఏర్పాటు చేసిన కోచింగ్ సెంటర్లో బాగా శ్రమిస్తే ఫలితందక్కుతుంది. ఇంటిపోషణలో యజమానికి కొండంత మేలు, తద్వారా ఆర్థిక,సామాజిక అభివృద్ధి సాధ్యం. ఈ దిశలో రాష్ట్రప్రభుత్వాలు కేంద్రానికి నివేదికలతో వారి అవసరాలను, అభిప్రాయాలను ఇవ్వడం,పేదరిక నిర్మూలని చాలా వరకు సాధ్యం చేసే మహోన్నత కార్యక్రమ ఫలాలు ప్రజలకు త్వరగా అందించగలరు.

-బొల్లోజుమెఘనాథం విశాఖపట్నం

### సమన్వయంతో సమస్యకు పరిష్కారం

ఇటీవల ఇందిరమ్మ పేరుతో తీసుకొచ్చిన పథకాల ఉద్దేశం బాగానే ఉన్నప్పటికీ గ్రామసభలలో జరుగుతున్న పరిణామాలు విచారం కలిగిస్తున్నాయి. గ్రామసభలు ఆధిపత్యానికి వేదికలుగా మారుతున్నాయి. అయితే ప్రభుత్వ పథకాల కేటాయింపులో పారదర్శకత ఉండేలాచూడాలి. అంతమాత్రమేకాదు ఉద్యోగులు చేసిన సర్వేలో తప్పొప్పులు చెప్పి సంయమనంతో ఐక్యతగా ముందుకు సాగాలి. సంయమనం ఐక్యతతో ఈ సమస్యకు పరిష్కారం లభించే అవకాశం ఉంది.

-భారత అవినాష్, జనగామ

మన వి

ఎడిట్ పేజీకి..

ఆర్థిక, సామాజిక, రాజకీయ విశ్లేషణాత్మక రచనలు పంపగోరు రచయితలు మాకు పంపే వ్యాసాలు ఇతర పత్రికలకు కూడా పంపడం సరైన విధానం కాదు. సహకరిస్తారని ఆశిస్తాం. -ఎడిటర్

(e-mail: editpage@vaartha.com)

# బాలికా విద్యతోనే దేశ పురోగతి

**సమాజంలో చైతన్యం నింపాలంటే ముందు మహిళ జాగృతం కావాలి. స్త్రీ కళ్లు తెరిస్తే కుటుంబం, దానితో పాటు గ్రామం, రాష్ట్రం, దేశం పురోగతి బాటపడతాయి' అని భారత తొలి ప్రధాని జవహర్‌లాల్ నెహ్రూ గతంలో చేసిన వ్యాఖ్యలు గుర్తుంచుకోవాలి. కౌమారదశలో ఆడపిల్లలు,యువ తులు ఎదుర్కొనే వివిధ రకాల హింసను అంతం చేయాలి. బాలికలు వారి చట్టపరమైన హక్కులు, జీవిత వాస్తవాలను గురించి తెలుసుకోవాలి. వారు మంచి విద్య,పోషణ, ఆరోగ్య సంరక్షణ హక్కులను కలిగి ఉంటారని అవగాహన కల్పించాలి. గృహ హింస చట్టం 2009, చైల్డ్ మ్యారేజ్ యాక్ట్ 2006 నిషేధించడం, వరకట్న నిషేధ చట్టం 2006వంటి చట్టాల గురించి తెలియచేయాలి.**



రామ కిష్టయ్య సంగన భట్ల

జాతీయ బాలికా దినోత్సవం ప్రతి సంవత్సరం జనవరి 24న నిర్వహించబడుతుంది. సమాజంలో బాలికల సంరక్షణ, హక్కులు, ఆరోగ్యం, విద్య, సామాజిక ఎదుగుదల మొదలైన అంశాలపై ఈ బాలికా దినోత్సవం రోజున అవగాహన కల్పిస్తారు. బాలికలపట్ల వివక్ష, అసమానత, చిన్నచూపు, లైంగికవేధింపులు, అత్యాచారాల నుండి రక్షించడానికి కుటుంబం, మిత్రులు, సమాజం సన్నద్ధం కావాల్సిన అవసరం ఎంతైనా వుంది. ఆడపిల్ల అనగానే సమాజంలో చిన్నచూపు చూస్తున్నారు. అంతేకాకుండా కడుపులో బిడ్డ ఆడపిల్ల అని తెలియగానే భ్రూణ హత్యలకు పాల్పడుతున్నారు. పుట్టిన తరువాత అనేక ఆంక్షలు విధిస్తున్నారు. వాటిని నిర్మూలించి ఆడపిల్లలపై ప్రత్యేక దృష్టిసారించే దిశగా భారత ప్రభుత్వం 'నేషనల్ గర్ల్స్ డెవలప్మెంట్ మిషన్' పేరుతో ఒక కార్యక్రమం రూపొందించింది. అందులో భాగంగా 2008లో స్త్రీ, శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంతో జాతీయ బాలికా దినోత్సవాన్ని ప్రారంభించడం జరిగింది. సమాజంలో బాలికలుఎదుర్కొన్న సమస్యలు గురించి ప్రజలలో అవగాహన పెంచడానికి జరుపుకుంటారు. బాలిక శిశువు గురించి అసమానత్వం, విద్య, పోషణ, చట్టపరమైన హక్కులు, వైద్య సంరక్షణ, రక్షణ, గౌరవం, బాల్య వివాహాల గురించి అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తారు. బాలికల రక్షణ కోసం కేంద్ర ప్రభుత్వం 'నేషనల్ గర్ల్స్ డెవలప్‌మెంట్ మిషన్' పేరుతో ఓ కార్యక్రమం తెచ్చింది. బాలికల సంపూర్ణ ఎదుగుదల కోసం రకరకాల సదుపాయాలు కల్పిస్తోంది. వాటిలో భాగమే జాతీయ బాలికా దినోత్సవం. 2008 నుంచీ దీన్ని ఏటా నిర్వహిస్తోంది. సమాజంలో బాలికల సంరక్షణ,వాళ్ల హక్కులు, ఆరోగ్యం, విద్య, సామాజిక ఎదుగుదల అంశాలపై ఈ రోజున అవగాహన కల్పిస్తోంది. కేంద్రంలో నరేంద్రమోదీ ప్రధాని అయ్యాక 'బేటీ బచావో బేటీ పడావో' స్కీం తెచ్చారు. తద్వారా బాలికల చదువు, పెంపకంపై మరిన్ని జాగ్రత్తలు తీసుకునేలా చేస్తున్నారు. సమాజంలో మహిళల హోదాను ప్రోత్సహించటానికి జరుపుకుంటారు. బాలికలు సాధారణంగా వారి జీవితంలో ఎదుర్కొనే వివిధరకాల సాంఘిక వివక్ష, లైంగిక దోపిడీని నివారించడం అత్యవసరం. సమాజంలో మహిళల ప్రాధాన్యత, భాగస్వామ్యం గురించి అవగాహన పెంచడానికి, ప్రభుత్వ, ప్రభుత్వేతర సంస్థలు,వివిధ రాజకీయ, సామాజిక, స్వచ్ఛందసంస్థలు బాధ్యులు. సమాన విద్య, ప్రాథమిక స్వేచ్ఛ కోసం వివిధ కార్యక్రమాల ద్వారా వివరించడం జరుగుతుంది. బాలికల కంటే అబ్బాయిలకే ఎక్కువ ప్రాధాన్యత అధికంగా ఇవ్వడం సర్వత్రా వ్యక్తమవుతున్నది. ఇటీవల కాలంలో ఆడపిల్లగా పుట్టడం, పుట్టినా సురక్షితంగా మనుగడ సాగించడమే దుర్భరమైన దురవస్థ ఉంది. చైనామొదలు అమెరికాతో సహా ఆధునికత వైపు అడుగులువేస్తున్న భారత్‌లోనూ అమ్మాయిలపట్ల వివక్ష ఉంటుందని గ్లోబల్ ఎర్లీ అడలెసెంట్ స్టడీపేరిట నిర్వహించిన ఒక అధ్యయనంలో భాగంగా అమ్మాయిలు పదహారేళ్ల వయసుకు చేరుకున్నప్పటికీ మానసిక ఒత్తిడికి గురవుతున్నారని తేలింది. ప్రపంచ ఆరోగ్య సంస్థ, జాన్‌హాఫ్‌కిన్స్ బ్లూమ్ బెర్గ్ స్కూల్ ఆఫ్ పబ్లిక్ హెల్త్ కిడ్స్ సంయుక్తంగా 15 దేశాల్లో నిర్వహించిన సర్వేలో అమ్మాయిలు శారీరకంగా బలహీనులనే విషయం చిన్న వయసులోనే ముద్ర పడేలా చేయడంలో తల్లిదండ్రులు, బంధువులు, మిత్రులు, టీచర్లు



కీలకపాత్ర పోషిస్తున్నట్టు తేలింది. నేడు మహిళా సంఘాలు, ప్రభుత్వ యంత్రాంగం నిత్యం ఎన్నోచర్యలు తీసుకుంటున్నా మైనర్లపై అత్యాచారాలు ఆగడంలేదు. సమాజంలో అమ్మాయిలు, మహిళలకు రక్షణ కరవవుతున్నది. ఎంతో మంది ఆడపిల్లలు ఈలోకంలో అడుగుపెట్టక ముందే బలవంతపు మరణాలకు బలవుతున్నారు. ఆధునిక పరిజ్ఞానం ఎంత పెరిగినా మానవతా విలువలు మాత్రం పెరగడం లేదు. దానికి నిదర్శనం భ్రూణహత్యలు. గర్భస్త శిశువుల లింగ నిర్ధారణను నిషేధించి తద్వారా ఆడపిల్లల భ్రూణ హత్యలు నివారణ కోసం 1994లోనే చట్టం తెచ్చినా అది ఏనాడూ పకడ్బందీగా అమలైన జాడలు లేవు. దేశంలో నానాటికీ అడపిల్లల సంఖ్య తగ్గిపోతూ, ఇది ఇలాగే కొనసాగితే చాలా సమస్యలను ఎదుర్కోవాల్సి వస్తుందనేది కాదనలేని వాస్తవం. ఇదేకాక ప్రపంచంలో జరుగుతున్న బాల్య వివాహాల్లో 40శాతంపైగా భారతదేశంలోనే జరుగుతున్నాయని ఇటీవలే యూనిసెఫ్ గణాంకాలను వెల్లడించింది. బాలికల ఉన్నత విద్య మరో సమస్యగా మారింది, ఇప్పటికీ అధిక రాష్ట్రాల్లో 40శాతానికి పైగా పదో తరగతి కంటే ముందే బడిమానివేస్తున్నారు. ప్రభుత్వాలు ఎన్ని కార్యక్రమాలు చేసినా ఎన్ని సంక్షేమ పథకాలు అమలుచేస్తున్నా, ఉన్నత విద్యలో డ్రాపౌట్స్ తగ్గడంలేదు. బాల్య వివాహం కారణంగా రాష్ట్రంలోని 28శాతం మంది బాలికలకు పద్దెనిమిది సంవత్సరంలోపే వివాహాలు చేస్తున్నారు. యునెస్కో వెలువరించిన ప్రపంచ విద్య నివేదిక ప్రకారం భారత దేశంలో వయోజన నిరక్షరాస్యులలో మహిళలు 68 శాతం వున్నారు. పంతొమ్మిది ఏళ్ల నిండకముందే దాంపత్య జీవితంలో అడుగుపెడుతున్నారు. బాలికల సంఖ్య41 శాతం అని జనగణనలో తేలింది. బాల్య వివాహాలు, పాఠశాలలు చేరువ, అందుబాటులో పూర్తిస్థాయిలో లేకపోవడం, బాలికలకు ప్రత్యేక మరుగుదొడ్ల కొరత, లైంగిక విచక్షణ వంటి సమస్యలు భారతావనిలో బాలిక విద్యకు శాపంగా పరిణమించింది. పోషకాహార లోపం కారణంగా రక్తహీనతతో బాధపడుతున్న బాలికల సంఖ్య దేశంలో దాదాపు డెబ్బై శాతం అన్న అంచనాలు తీవ్రంగా కలవరపరుస్తున్నాయి. మహిళా కార్మిక శక్తి, వారి ఆదాయం, అక్షరాస్యత స్థాయి, జననాల విషయం, తదితర అంశాల్లో అధమస్థాయిలోవున్న 20 దేశాల్లో మన దేశం ఒకటికావడం ఆందోళనకర అంశం. మహిళలు పురుషులకన్నా ఎందులోనూ తక్కువ కాదు. ఆడపిల్లలు ప్రతిరంగంలో, చదువులో మొదలుకుని ఆటల దాకా రాణిస్తున్నారు. పురుషులతో పోటీ పడుతున్నారు. బాలికలు ఎదుర్కొంటున్న సమస్యల గురించి తెలియ చేయడమే కాకుండా, ఆ సమస్యలు పరిష్కరించబడినప్పుడు జరిగే పరిణామాల గురించి కూడా అవగాహన పెంచడానికి ఈ దినోత్సవం ఉపయోగపడుతున్నది. ఆడపిల్లలకి తప్పనిసరి అవసరమైన భద్రత, సాంకేతిక విజ్ఞానాన్ని సేవల్ని అందుబాటులో వుంచాలి. బాలికలను విద్యావంతులను చేసి, బాల్య వివాహాలు తగ్గించడంలో, విద్యను అభ్యసించిన బాలికలు అధిక వేతనాలతో ఉద్యోగాలు పొందడంలో మార్గదర్శకంగా నిలవడం ద్వారా మహిళల ఆర్థిక వ్యవస్థను బలోపేతం చేయడానికి కూడా సహాయపడుతున్నది. ప్రపంచవ్యాప్తంగా బాల్య వివాహాల్లో నలభై శాతంకి పైగా భారత్‌లోనే జరుగుతున్నాయన్న చేదు నిజాన్ని యునిసెఫ్ స్పష్టం చేసింది. సమాజంలో చైతన్యం నింపాలంటే ముందు మహిళ జాగృతం కావాలి. స్త్రీ కళ్లు తెరిస్తే కుటుంబం, దానితో పాటు గ్రామం, రాష్ట్రం, దేశం పురోగతి బాటపడతాయి' అని భారత తొలి ప్రధాని జవహర్‌లాల్ నెహ్రూ గతంలో చేసిన వ్యాఖ్యలు గుర్తుంచుకోవాలి. కౌమారదశలో ఆడపిల్లలు,యువతులు ఎదుర్కొనే వివిధ రకాల హింసను అంతం చేయాలి. బాలికలు వారి చట్టపరమైన హక్కులు, జీవిత వాస్తవాలను గురించి తెలుసుకోవాలి. వారు మంచి విద్య,పోషణ, ఆరోగ్య సంరక్షణ హక్కులను కలిగి ఉంటారని అవగాహన కల్పించాలి. గృహ హింస చట్టం 2009, చైల్డ్ మ్యారేజ్ యాక్ట్ 2006 నిషేధించడం, వరకట్న నిషేధ చట్టం 2006వంటి చట్టాల గురించి తెలియచేయాలి. వారు సరైనహక్కులుపొంది జీవితంలో అన్నిసవాళ్లను ఎదురుకొని ముందుకు వెళ్లాలి. ●

# జీవన సరళిని మార్చిన శాస్త్రసాంకేతిక విప్లవం

బి. మధుపాళి

వ్యక్తులు, పౌర సమాజం అన్ని రంగాల్లో అభివృద్ధి నమోదు చేసుకోవడానికి విద్య అనే పదునైన సాధనం దోహదపడుతున్నది. విద్య మనందరి ప్రాథమిక హక్కు. "విద్య లేని వాడు వింత పశువు" అన్నారు పెద్దలు. నేడు అత్యాధునిక శాస్త్రసాంకేతికత అద్భుతాలను సృష్టిస్తూ భూగోళాన్ని కుగ్రామంగా మార్చి వేసింది. ప్రపంచంలోని 820 కోట్ల మానవాళి క్షణాల్లో స్మార్ట్‌ఫోన్ లేదా అంతర్జాల వేదికల్లో కలుసుకోగలుగుతున్నారు. కృత్రిమ మేధ లేదా ఆర్టిఫీషియల్ ఇంటెలిజెన్స్(ఏఐ)"తో పాటు ఆటోమేషన్ వలయంలో చిక్కి నేటి ఆధునిక మానవుడు తనను తాను మైమరిచిపోతున్నాడు. ఆధునిక విద్య కొరవడిన వ్యక్తి మూగ, చెవిటివాడిగా మిగిలిపోయే దుస్థితులు వచ్చాయి. ప్రజా సంక్షేమ వారధి విద్య మాత్రమే అని తేలిపోయింది. డబ్బుతో సాధించలేనివి విద్యతో సుసాధ్యం అవుతున్నాయి. విద్యావంతుల జనాభా కలిగిన దేశం అభివృద్ధి పథంలో వడివడిగా పయనిస్తున్నది. నాణ్యమైన విద్య కల్పించాల్సిన బాధ్యత ప్రధానంగా ప్రభుత్వాల పైన, తర్వాత ప్రైవేట్ సంస్థల పైన ఆధారపడుతున్నది. విద్య ద్వారా విషయపరిజ్ఞానం, వివేకం, నైపుణ్యాలు, జీవన విలువలు, సాధారణ జ్ఞానం అందుతాయి. ప్రజా సమస్యలకు చక్కటి పరిష్కారాలు, సరళ జీవన విధాన రీతులకు విద్య దోహదపడుతుంది. పేదరిక నిర్మూలన, లింగ సమానత్వం, అసమానతల తొలగింపు, సామాజిక సమ్మిళిత అభివృద్ధి, శాస్త్ర సాంకేతిక ప్రగతి పరుగులు, కుటుంబ సంక్షేమం లాంటిప్రధాన ప్రయోజనాలు విద్య వల్ల ఒనగూడుతాయి. విద్య ప్రాముఖ్యతను సాధారణ ప్రజలకు వివరించడానికి, సమాజ చైతన్యానికి ప్రతియేటా 24 జనవరి రోజున ఐరాస నేతృత్వంలో 2019 నుంచి ప్రపంచ దేశాలు అంతర్జాతీయవిద్యా దినోత్సవం జరుపుకుంటున్నాయి. ఆటోమేషన్ ప్రపంచంలో మానవ గుర్తింపును సంరక్షించడం అనే అంశాన్ని తీసుకున్నారు. అత్యాధునిక ఏఐతో పాటు ఆటోమేషన్ రంగం



కలిసి మానవుడి జీవన సరళిని సమూలంగా మార్చి వేసే స్థాయి వచ్చింది. మనిషి కనుగొన్న ఏఐఆటోమేషన్ పరిజ్ఞానాలు మానవ గుర్తింపు లేదా హ్యూమన్ ఐడెంటిటీని ప్రశ్నార్థకం చేస్తున్నట్లు తోస్తున్నది. మానవ హక్కుల పరిరక్షణ, సమస్యల పరిష్కారాలతో ఐరాస సూచించిన సుస్థిరాభివృద్ధి లక్ష్యాల సాధన సుసాధ్యం అవుతున్నది. ఇలా అత్యాధునిక విద్యతో మానవ ప్రగతి వాయు వేగంతో పరుగులు పెడుతున్నది. విద్య ప్రాధాన్యాలను అవగాహన పరచడం, యువత/బాలలకు నాణ్యమైన విద్యను అందించడం, సృజనకు పదును పెట్టడం, వినూత్న అవిష్కరణలకు పట్టం కట్టడం, సమాజ స్థితిగతులు/సవాళ్లను అధ్యయనం చేయడం, జీవనశైలిని మార్చడం, సామాజిక సంబంధాలను ప్రభావితం చేయడం, మన వ్యక్తిగత వివరాలను బహిర్గతం చేయడం, మనిషి ఆలోచనలను కట్టడి చేయడం, జ్ఞాపకశక్తిని పలుచబరచడం, సంక్లిష్ట సమస్యలకు సత్వర పరిష్కారాలు చూపడం లాంటిచర్చలను అంతర్జాతీయ విద్యా దినోత్సవ వేదికగా నిర్వహించాలి. మానవుడు అందించిన ఏఐ, కల్పన (ఆల్‌గారిథమ్స్) గణిత సాంకేతిక సూచనలతో పని చేస్తున్న టెక్నాలజీ, మానవ ఆలోచనలు, భావోద్వేగాలు, సృజన, వినూత్న ఆవిష్కరణలు, అవగాహనలను ఏ నాడు అధిగమించలేదని, మానవ గుర్తింపును లేదా మానవ చాతుర్యాలను మసకబార్చడం అసాధ్యమని తెలుసుకోవాలి. శాస్త్ర సాంకేతిక సృష్టి మనిషి ఇచ్చే ఆదేశాలమీద మాత్రమే ఆధారపడి ఉంటుందని తెలుసుకోవాలి. విద్యా వృక్షపు వేర్లుచేదుగా ఉన్నప్పటికీ అది అందించే పండ్లు మాత్రం తియ్యగాఉంటాయి. ప్రపంచ సానుకూల మార్పులకు సరైన విద్య అనే పదునైన ఉపకరణం మాత్రమే. విద్యలో పెట్టుబడికి అత్యధిక వడ్డీ చెల్లించబడుతుంది. అజ్ఞాన చీకట్లను చిదిమే ప్రకాశవంతమైన దివ్వె విద్య మాత్రమే. ఒక వ్యక్తి విద్యావంతుడు అయితే అనేక అపూర్వ అవకాశాలు ఆయన వెంట పడతాయి. ఇలాంటి అత్యంత శక్తివంతమైన విద్యను అందరూ సొంతం చేసుకొని, కుటుంబాలు, పౌర సమాజం, ప్రపంచ అభివృద్ధికి కృషి చేయాలని సవినయంగా కోరుకుందాం. విద్యను అందరికీ అందుబాటులో ఉంచుదాం. ●

# వ్యవసాయ రంగానికి పారిశ్రామిక హోదా కల్పించలేరా?

తరిగోపుల నారాయణ స్వామి

భారతదేశంలో 60 శాతం పైబడి ప్రజలు వ్యవసాయం మీద ఆధారపడి జీవిస్తున్నారు. కానీ భారతదేశాన్ని పాలిస్తున్న పాలకులు మాత్రం ఈ రంగాన్ని నిర్లక్ష్యం చేస్తున్నారు. అదే పారిశ్రామిక రంగాన్ని మాత్రం, అనేక ప్రోత్సాహకాలు ఇస్తూ ఆహ్వానిస్తున్నారు. పాలకులు పారిశ్రామికవేత్తలకు భారతదేశంలో వేలాది ఎకరాలు భూమిని కేటాయిస్తూ, విద్యుత్తు, నీరు వంటి మౌలిక వసతులు కల్పించినప్పటికీ, వారు ఏమాత్రం ఉపాధి అవకాశాలు కల్పించకుండా, ఆ భూమిని పెట్టుబడిగా పెట్టి, వేలాది కోట్లు పారిశ్రామికవేత్తలు అక్రమంగా, నిబంధనలకు విరుద్ధంగా సంపాదిస్తున్నారు. కానీ 60శాతం పైబడి ఆధారపడి జీవిస్తున్న వ్యవసాయ రంగానికి మాత్రం పరిశ్రమ హోదా ఇవ్వడం లేదు. కోట్లాది ప్రజలకు ఆహార భద్రతను కల్పిస్తున్న వ్యవసాయ రంగాన్ని పాలకులు ప్రోత్సహించకపోతే, భారతదేశంలో ఉపాధి అవకాశాలు కల్పించడం చాలా కష్టమవుతుంది. వ్యవసాయ రంగంలో ప్రధానమైన సమస్య, గిట్టుబాటు ధర కల్పించడం. రైతులకు పెట్టుబడి పోను అదనపు ఆదాయంకల్పించుట ప్రభుత్వ బాధ్యతగా భావించాలి. దీనికి ఒకటే మార్గం రైతులు పండించిన ఆహార ఉత్పత్తులు కచ్చితంగా ప్రభుత్వమే కొనాలి. అప్పుడే రైతుకు పెట్టుబడి పోను అదనపు ఆదాయం కల్పించి ప్రోత్సహించినట్లు అవుతుంది. ప్రభుత్వం ఆహార ధాన్యాలను తిరిగి వినియోదారునికి ఇవ్వడంలో ఒక స్థిరమైన ధరతో ఇవ్వాలి. రైతుకు చెల్లించినటువంటి అదనపు వ్యయం, ప్రభుత్వం సబ్సిడీగా భావించాలి. ఉచిత పథకాల రూపంలో ప్రజాధనాన్ని దుర్వినియోగం చేస్తున్న ప్రభుత్వాలు, రైతుకుసబ్సిడీ రూపంలో ఇవ్వడం తప్పేమీ కాదు. పైగా భారతదేశంలాంటి విశాలమైనటువంటి దేశంలో ఉపాధి అవకాశాలు మెరుగుగా ఉండాలంటే, వ్యవసాయ రంగాన్ని ఆదుకోవడమే ప్రధానమైన అంశం. ఈ రంగం ప్రధానంగా తుపానులు, వరదలు వంటి ప్రకృతి విపత్తులతో పాటు అతివృష్టి,అనావృష్టి వలన రైతాంగం తీవ్రంగా నష్టపోతున్నది. వీటి నుంచి రక్షణ పొందడానికి ప్రభుత్వం కేవలం బీమారంగాన్ని మాత్రమే ప్రోత్సహిస్తున్నది. ఈరంగం వలన ఇలాంటి ప్రకృతి విపత్తు నుండి రైతాంగం పూర్తిగా కోలుకోలేదు. రైతుకు ఎలాంటి నష్టం జరగకుండా ఉండాలి అంటే పంట ద్వారా రైతుకు ఆదాయం రాని, రాకపోని అంతే ఆదాయం ప్రభుత్వం కల్పించాలి. అప్పుడు భారతదేశం సస్యశ్యామలంగా ఉంటుంది. అప్పుడే అనేకమంది ఈరంగంమీద ఆసక్తి చూపుతారు. ఈ రంగంలో పగలు రాత్రి, ఎండనక వాననక కష్టపడిన రైతు కన్నా దళారీలే అతి సులభంగా అధిక ఆదాయాన్ని పొందుతున్నారు. ఇది తీవ్రంగా పరిగణించవలసిన అంశం. రైతుల వద్ద వ్యాపారులు అనేకమైన, అక్రమార్గాలలో మోసం చేస్తున్నారు. వీరిమోసాల వలన రైతులు తీవ్రంగా నష్టపోతున్నారు. ఇటీవలకాలంలోఅనంతపురం జిల్లాలో ఉరవకొండ ప్రాంతంలో కొంతమంది వ్యాపారస్తులు సాంకేతికతను ఉపయోగించి, రైతుల వద్ద బరువులలో భారీ మోసం చేసినట్టు బయటపడినది. అలాగే తేమశాతం ఆధారం చేసుకుని కూడా వ్యాపారస్తులు రైతుల ను మోసం చేస్తున్నారు. రైతుల బలహీనతలను ఆసరాగా చేసుకుని, కష్టపడిన రైతుకు తక్కువ ఆదాయాన్నిఇస్తూ, వారుమాత్రం బహిరంగ మార్కెట్లలో అధిక ఆదాయం పొందుతున్నారు. ఇలాంటి వాటి నుండి రైతాంగాన్ని రక్షించాలి అంటే రైతు పండించిన మొత్తంధాన్యాలను ప్రభుత్వం కొనడమే మార్గం. అప్పటివరకు రైతాంగాన్ని వ్యాపారస్తులు మోసం చేస్తూనే ఉంటారు. రైతన్నకి మరో ప్రధాన సమస్య, పంట చేతికి వచ్చినప్పుడు ధర లేకపోవడం, పంట వ్యాపారస్తుని చేతికి వెళ్లగానే, అధిక ధర పలకడం విచిత్రం. దీనికి పరిష్కారం ప్రతి నియోజకవర్గ కేంద్రంలోనూ వీలైతే మండల కేంద్రాలలో కూడా ప్రభుత్వ ఆధ్వర్యంలో శీతల గిడ్డంగులను నిర్మించి, రైతాంగం పంటను అందులో భద్రపరచుకొనుటకు అవకాశం కల్పించాలి. ఆసక్తి ఉన్న రైతాంగం శీతల గిడ్డంగులను నిర్మించుకొనుటకు వీలుగా ప్రభుత్వం సబ్సిడీతో లోన్స్ సౌకర్యం కూడా కల్పించాలి. అప్పుడే రైతు పండించిన ధాన్యాన్ని అందులో నిల్వ ఉంచుకొని, తనకు గిట్టుబాటు అయ్యే సమయంలో పంటను అమ్ముకుంటాడు. ఈ రంగంలోఉన్నటువంటి కష్టాలను ఒకసారి మనం పరిశీలిస్తే, వ్యవసాయం చేస్తున్న యువతకు వివాహాలు కూడా కాలేదు. దీనికి కారణం ఆడపిల్లల తల్లిదండ్రులు ఈ రంగంలో ఉన్న యువతకు పిల్లను ఇచ్చివివాహం చేయకపోవడమే కారణం. ఈరంగం మీద ఎలాంటి భావన ఉన్నదో సమాజానికిమనం అర్థం చేసుకోవచ్చు. ఒక చిన్నపాటి దుకాణం నిర్వహిస్తున్న యువకుడికి ఆడపిల్లను ఇచ్చి వివాహం చేస్తున్నారే కానీ, అనేకమంది ఆకలి తీరుస్తున్న రైతన్న యువతకు ఆడపిల్లల ఇచ్చి వివాహం చేయడానికి వెనుకాడుతున్నారు అంటే,లోకం తీరు ఎంత విచిత్రంగా ఉన్నదో మనం అర్థం చేసుకోవచ్చు. అందుకే ప్రభుత్వం కచ్చితంగా వ్యవసాయ రంగానికి, పారిశ్రామిక హోదా ఇవ్వవలసిన ఆవశ్యకత ఉన్నది. అప్పుడే ఈ వ్యవస్థకు శోభిత చేకూరుతుంది. ఈ రంగం ద్వారా కూడా ప్రభుత్వం కొంతమందికి ఉపాధి అవకాశాలు కల్పించవచ్చు. వేలాది ఎకరాలు ప్రభుత్వ ఆధీనంలో భూమి ఉన్నది. ఆ భూమిని కొంతమంది వ్యక్తులకు లబ్ధి జరిగే పారిశ్రామిక రంగానికి కేటాయించకుండా, ప్రభుత్వమే ప్రజల ద్వారా ఆ భూమిలో వ్యవసాయం చేస్తే, అందులో కొంతమందికి ఉపాధి అవకాశాలు వస్తాయి. అంతేకాకుండా, పండించిన ఆహారధాన్యాల వలన ప్రభుత్వానికి కూడా ఆదాయం వస్తుంది. శ్రమ వలన ప్రభుత్వం కొంతమందికి ఆదాయం ఇచ్చినట్లు అవుతుంది. ఇది ఉచితంగా ఇవ్వడం కన్నా అనేక రెట్లు శ్రమను గౌరవించి ఇచ్చినట్లుగా భావించవచ్చు. పాలకులు ఈవిధంగా విభిన్నంగా ఆలోచించి ఏదోఒక రూపంలో ప్రజలకు పని కల్పించి తత్ఫలితంగా ఆదాయాన్ని ఇవ్వవలెను. యూరోపియన్ దేశాలలో శ్రమద్వారా మాత్రమే ఆదాయం కల్పిస్తున్నారు .అందుచేత యూరోపియన్ దేశాలలో ఉచితం అనే మాటే వినిపించదు. ●

# కోర్బా గ్యాంగ్‌రేప్ కేసులో ఐదుగురికి మరణశిక్ష

## ఆరోగ్య కారణాలరీత్యా ఒకరికి జీవిత ఖైదు



**కోర్బా, జనవరి 23:** పదహారేళ్ల బాలికపై సామూహిక అత్యాచారంచేసిన కేసులో దోషులు ఐదుగురికి స్థానిక న్యాయస్థానం మరణశిక్ష విధించింది. ఆమెపై సామూహిక అత్యాచారం చేయడంతోపాటు ఆమె కుటుంబసభ్యులు ఇద్దరిని దారుణంగా హత్యచేసిన కేసులో స్థానిక కోర్టు ఈశిక్ష విధించింది. సంత్రామ్ మంజ్‌వార్, అబ్దుల్ జబ్బార్, అనిల్‌కుమార్ సారథి, పరదేశిరామ్, ఆనంద్‌రామ్ పాణికలు ఈకేసులో దోషులుగా నిర్ధారించారు. ఐపిసిలోని 302, 376(2)(జి)సామూహిక అత్యాచారం, ఎస్సీఎస్టీ అత్యాచార నిరోధక చట్టం, మైనర్లపై లైంగిక దాడుల నిరోధక చట్టం పోక్సో వంటివి నమోదు చేసారు. కోర్బాజిల్లాలోని ఫాస్ట్‌ట్రాక్ కోర్టు ఈమేరకు గురువారం తీర్పును వెలువరించింది. నిందితులు ఆరుగురిలో ఉమాశంకర్ యాదవ్‌కు జీవిత ఖైదు విధించారు. ఆతనికి ఆరోగ్య కారణాలరీత్యా మరణశిక్ష కాకుండా జీవితఖైదు విధించినట్లు తెలిపారు.

ఈ మరణశిక్షలను ఛత్తీస్‌గఢ్ హైకోర్టు ధృవీకరించాల్సి ఉంది. వచ్చే సోమవారం నాటికి అధికారిక కాపీ వెలువరిస్తామని కోర్టులోప్రకటించారు. తండ్రిఎదుటే ఆ 16ఏళ్ల బాలికపై సామూహిక అత్యాచారంచేసారు. హత్యకు ముందు ఈ దారుణానికి ఒడిగట్టారు. వారిని ఎట్టిపరిస్థితుల్లోను క్షమించకూడదని మరణశిక్ష ఒక్కటే మార్గమని, జీవితఖైదు వారికి తక్కువేనని జడ్జి వ్యాఖ్యానించారు. సంత్రామ్ అబ్దుల్ జబ్బార్ ఒకరితర్వాత ఒకరు ఆ బాలికపై అత్యాచారం చేసారని, మిగిలిన నిందితులుకూడా వారికి మద్దతిస్తూ ఈచర్యల్లో పాల్గొన్నట్లు తెలిపారు. అమానవీయమైన చర్యలకు పాల్పడ్డారని, అత్యంత హేయకరమైన జుగుప్సాకరమైన పిరికిపందల చర్యలకు పాల్గొనడంతోపాటు ముగ్గురు అమాయకులను అందులోనూ బలహీనులను చంపివేసారని, వారి కుతితీర్చుకోడానికి అహంకారం ప్రదర్శించేందుకే ఇలాచేసారని చెపుతున్నారు. నిందితులు బాలికతండ్రితోపాటు మూడున్నరేళ్ల బాలికను కూడా హత్యచేసారు. అదనపు సెషన్స్‌జడ్జి డా.మమతా భోజ్వాని నిందితులకు ఇదే సరైన శిక్ష అని అభిప్రాయపడ్డారు. 2021జనవరి 29వ తేదీ ఈ దారుణ సంఘటన జరిగింది.

నిందితులు పహాడి కోర్వా గిరిజన తెగకు చెందినవారు కాగా మంజ్‌వార్ వారికి లిఫ్ట్ ఇవ్వడంతో వారంతా ఇంటికి బయలు దేరారని, బాలిక తండ్రిని 2020నుంచి మంజ్‌వార్ పనిలో పెట్టుకున్నాడు.కోర్లై గ్రామం వద్ద ఆపి మంజ్‌వార్ మద్యంసేవించాడని, మరో ఇద్దరు ఆతనితో చేరారని ప్రాసిక్యూషన్ ఆరోపించింది. గఢుప్రోడా ప్రాంతంలోని దట్టమైన అటవీప్రాంతానికి తీసుకువెళ్లి 16 ఏళ్ల బాలికపై అత్యాచారంచేసారని ఆరోపించింది.


టీనేజి బాలికపై రాళ్లతో దాడిచేసి చంపివేసారని, కోర్బాజిల్లాలోని లెమ్రూ పోలీస్ స్టేషన్‌పరిధిలో ఈ సంఘటన జరిగింది. మంజ్ వార్ తన రెండో భార్యగా ఉండాలని బాలికను వత్తిడిచేసాడని, బాలిక కుటుంబం అభ్యంతరం చెప్పిందని, దీనితో నిందితుడు ఐదుగురు సహచరులు కూడా ఆమెను బలాత్కరించి చంపారని, ఆమెతోపాటు ఆమె ఇద్దరికుటుంబసభ్యులను కూడా చంపేసారని ఆరోపించారు. నిందితులు ఇలాంటి ఘోర చర్యలకు పాల్పడ్డారని, వారిని సమాజంలోకి అనుమతిస్తేమళ్లీ ఇలాంటి చర్యలకే పాల్పడతారని ప్రాసక్యూషన్ వాదిస్తూ వారికి మరణశిక్షే సరైన శిక్ష అని వాదించింది. జాతీయ స్థాయిలో నిరసన వెల్లువెత్తి ఈ సంఘటన ఆందోళనలకు దారితీసింది. కేసుపూర్వాపరాలను పరిశీలించిన తర్వాత నిందితులకు మరణశిక్ష ఒక్కటే సరైన శిక్షఅని ఉమాశంకర్ మినహాయించి మిగిలిన ఐదుగురికి కూడా మరణశిక్ష విధిస్తున్నట్లు న్యాయమూర్తిప్రకటించారు.



# అభివృద్ధిలో మాజీ సిఎం షీలాదీక్షిత్‌ను మించినవారులేరు!

## ప్రచారంలో ప్రధాని మోడీ, కేజ్రీవాల్‌పై రాహుల్ విసుర్లు

**న్యూఢిల్లీ, జనవరి 23:** దేశరాజధాని ఢిల్లీకి మాజీ ముఖ్యమంత్రి షీలాదీక్షిత్ తరహా సుపరిపాలన అవసరమని అవాస్తవ ప్రచారాలతో పరిపాలన కాదని, ప్రధానిమోడీ, ఆప్ కన్వీనర్ అరవింద్ కేజ్రీవాల్‌ల కల్లబొల్లి హామీలతో కాదని ఎఐసిసి నాయకుడు రాహుల్ గాంధీ ఆరోపించారు. ద్రవ్యోల్బణం, నిరుద్యోగం, కాలుష్యం, అవినీతి అంశాలతోప్రధానంగా రాహుల్ తన ప్రచారానికి సంబంధించిన విడియోను ఫేస్‌బుక్‌లో పోసు చేసారు. నాసిరకం నిర్మాణాలు, మురికి, ద్రవ్యోల్బణం, నిరుద్యోగం, వాతావరణ కాలుష్యం, అవినీతితో ఢిల్లీప్రభుత్వం నిండిపోయిందని ఢిల్లీ ప్రజలకు సుపరిపాలన అందడంలేదని కాంగ్రెస్ మాజీ ఛీఫ్ అన్నారు. ఆనాటి సిఎం షీలాదీక్షిత్ చేసిన నిరంతర అభివృద్ధి తరహా మోడల్ ఇపుడు ఢిల్లీకి అవసరమని అంతేకానీ పబ్లిక్ రిలేషన్స్ మోడల్‌తో ఉన్న మోడీ, కేజ్రీవాల్ ప్రభుత్వాలు కాదని రాహుల్ స్పష్టంచేసారు. అస్వ స్థతకు గురికావడంతో సదర్‌బజార్‌లో బహిరంగసభలో పాల్గొనలేకపోయారు. అయితే పార్టీ విజయానికి ప్రతి ఒక్కరూ కృషిచేయాలని ఆయన పిలుపునిచ్చారు. అస్వతస్థత కారణంగానే జైబాపు, జైభీమ్, జైసంవిదాన్ ర్యాలీ నిర్వహిస్తున్న కర్ణాటకలోని బెలగావికి కూడా వెళ్లలేకపోయారు. అంతకుముందు ఇదేనెలలో ప్రధానిమోడీపైన, ఢిల్లీ సిఎం కేజ్రీవాల్‌పైనా విమర్శనాస్త్రాలతో ప్రనచారంలో చెలరేగిపోయారు. వారికి వెనుకబడిన తరగతులు, దళితులు, గిరిజనులు, మైనార్టీలు అవసరం లేదని ఎద్దేవాచేసారు. తన మొదటి బహిరంగసభలోనే కేజ్రీవాల్‌పై రాహుల్ విమర్శల దాడి ప్రారంభించారు. ఆ తర్వాతప్రధానిమోడీపైనా విమర్శలు గుప్పిస్తూ వాతావరణకాలుష్యం, అవినీతి, ద్రవ్యోల్బణం ఢిల్లీలో స్థిరాస్తులుగా మారిపోయాయన్నారు. కాంగ్రెస్‌ప్రభుత్వం ఏర్పాటుచేసిన వెంటనే ఢిల్లీలో కులగణన నిర్వహిసానతమని అన్నారు. షీలాదీక్షిత్ మూడుపర్యాయాలు సీఎంగా చేసిన సమయంలో ఉన్న అభివృద్ధి ఎనలేనిదని కేజ్రీవాల్‌కానీ, బిజెపి కానీ కాంగ్రెస్ రికార్డును సమంచేయలేవని ఎద్దేవాచేసారు.



# నా నాయకత్వంలో ఉక్రెయిన్ సంక్షోభం వచ్చేది కాదు..

## యుద్ధాలపై ట్రంప్ వ్యాఖ్య

**మాస్కో, జనవరి 23:** మూడేళ్ల కాలంగా ఉక్రెయిన్, రష్యా యుద్ధం కొనసాగుతోంది. ఈ యుద్ధాన్ని ముగించేలా ఒప్పందానికి రష్యా ముందుకు రాకపోతే ఆ దేశంపై ఆంక్షలు విధిస్తానని అమెరికా కొత్త అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ హెచ్చరించారు. దీనిపై తాజాగా పుతిన్ ప్రభుత్వం స్పందించింది. ఆ మాటల్లో కొత్తేం లేదని అధ్యక్ష కార్యాలయం క్రెమ్లిన్ ప్రతినిధి దిమిత్రీ పెస్కోవ్ అన్నారు. అలాగే పుతిన్‌తో తాను చర్చలకు సిద్ధంగా ఉన్నానని ట్రంప్ వెల్లడించిన సంగతి తెలిసిందే. దీనిపై పెస్కోవ్ స్పందిస్తూ పరస్పర గౌరవప్రదమైన చర్చలకు సిద్ధంగా ఉన్నాం. అందుకు సంకేతాల కోసం ఎదురుచూస్తున్నాం. ఆ దిశగా ఇప్పటివరకు ఎలాంటి సమాచారం లేదు అని బదులిచ్చారు. ఉక్రెయిన్, రష్యా యుద్ధాన్ని ముగిస్తానంటూ అమెరికా కొత్త అధ్యక్షుడు పలుమార్లు ప్రకటనలు చేసిన సంగతి తెలిసిందే. ఈ అంశంపై ట్రంప్, పుతిన్ ఫోన్‌కాల్‌లో మాట్లాడుకుంటారన్న వార్తలు వస్తున్నాయి. ఇదిలా ఉంటే వైట్ హౌస్‌లో ట్రంప్ విలేకరులతో మాట్లాడుతూ యుద్ధం అనేది అసలు మొదలు కాకూడదు. నేను అధ్యక్షుడిగా ఉంటే ఉక్రెయిన్‌లో సంక్షోభం వచ్చేది కాదు. రష్యా, ఉక్రెయిన్‌ల మధ్య నెల కొన్న ఉద్రిక్తతలకు త్వరలోముగింపు పలుకుతా. పుతిన్‌తో నాకు చాలా బలమైన అవగాహన ఉంది. చాలా తెలివైన వ్యక్తి. ఆయనకు అమెరికా మాజీ అధ్యక్షుడు జోబైడెన్‌పై గౌరవం లేదు. పుతిన్‌తో కలిసి పనిచేసేందుకు సిద్ధంగా ఉన్నా. కీవ్‌తో శాంతి ఒప్పందంపై చర్చలకు రాకపోతే రష్యాపై ఆంక్షలు విధిస్తా అని ఇటీవల వ్యాఖ్యలు చేసిన సంగతి తెలిసిందే.

# 10 కోట్లు దాటిన మహాకుంభ్ భక్తులు!



**మహాకుంభ్‌నగర్, జనవరి 23:** ప్రయాగరాజ్‌లో కొనసాగుతున్న మహాకుంభ్‌లో ఇప్పటివరకూ పదికోట్లమందికిపైగా యాత్రీకులు పుణ్యస్నానాలు ఆచరించినట్లు అదికారిక గణాంకాలు విడుదలయ్యాయి. గంగా యమున, సరస్వతి నదుల సంగమం అయ్యేచోట యుపిలో ఈ మహాకుంభ్ జరుగుతున్న సంగతి తెలిసిందే. గురువారం 12 గంటల సమయానికి పదికోట్లమంది భక్తులు స్నానమాచరించినట్లు యుపి ప్రభుత్వం ప్రకటించింది. ఈనెల 13వ తేదీనుంచి ప్రారంభించిన ఈ పవిత్రమహాకుంభ్ ఫిబ్రవరి 26వ తేదీవరకూ కొనసాగుతాయి. యాత్రీకులు రానురాను పెరుగుతున్నారని, పుణ్యస్నానాలుచేసేందుకే ఎక్కువ మంది వస్తున్నట్లు తెలిపారు. ఇక పండుగలు పవిత్ర దినాలు ఉన్నందున ఈ సంఖ్య మరింతపెరుగుతుందని అధికారులు చెబుతున్నారు. యోగి ప్రభుత్వం మహాకుంభ్‌కు ఈ సారి 45కోట్లమందికిపైగా యాత్రీకులు రావచ్చని అంచనావేసింది. దేశవ్యాప్తంగానే కాకుండా వివిధ దేశాలనుంచి కూడా వచ్చి భక్తులు త్రివేణిసంగమంలో స్నానమాచరిస్తున్నారు. ఒక్క గురువారమే 30 లక్షలమంది స్నానమాచరించారు. పదిలక్షలమంది కల్పవసిస్ ఇతర భక్తులు వీరిలో ఉన్నట్లు తేలింది. ఒక్క మకరసంక్రాంతి రోజుననే 3.5 కోట్లమంది స్నానమాచరించారు. పౌష్ పూర్ణిమ రోజున కూడా 1.7 కోట్లమంది స్నానం చేసారని అధికారులు తెలిపారు. నగరంలో జనవజీవనానికి ఎలాంటి ఇబ్బంది లేకుండా ఏర్పాట్లుచేసారు. జిల్లా యంత్రాంగం ఆంక్షలు కేవలం మహాకుంభ్‌ప్రాంతానికి మాత్రమే పరిమితంచేసారు.

# లాస్ ఏంజెలెస్‌లో మరోసారి కార్చిచ్చు

## గంటల వ్యవధిలోనే వేల ఎకరాలకు దవానలం

**కాలిఫోర్నియా, జనవరి 23:** అమెరికాలోని లాస్ ఏంజెలెస్‌లో ఇటీవల చెలరేగిన కార్చిచ్చు ఇంకా ఆరిపోలేదు. దీనికితోడు తాజాగా మరో ప్రాంతంలో కొత్తగా మంటలుచెలరేగాయి. దీంతో మళ్లీ ఆందోళనకర పరిస్థితులు నెలకొన్నాయి. కాస్టాయిక్ లేక్ సమీపంలోని కొండల ప్రాంతం నుంచి అగ్నికీలలు విస్తరిస్తున్నాయని అధికారులు వెల్లడించారు. ఇవి కేవలం కొన్ని గంటల వ్యవధిలోనే 8 వేలకుపైగా ఎకరాలకు వ్యాప్తించినట్లు తెలిపారు. దీంతో ప్రభావిత ప్రాంతాల్లోని ప్రజలు వెంటనే నివాసాలను ఖాళీ చేయాలని హెచ్చరించారు.



కాస్లాయిక్ లేక్ సమీపంలో బుధవారం ఉదయం (అమెరికా కాలమానంప్రకారం) పెద్దఎత్తున మంటలు చెలరేగాయి. కొన్ని గంటల వ్యవధిలోనే ఈ అగ్నికీలలు 39 చదరపు కిలోమీటర్ల మేర ఉన్న చెట్లను, పొదలను బూడిద చేశాయని అధికారులు వెల్లడించారు. తాజా కార్చిచ్చు మొదలైన ప్రాంతం.. ఇటీవల అగ్నికి ఆహుతైన ఈటన్, పాలిసేడ్స్‌కు కేవలం 64 కిలోమీటర్ల దూరంలోనే ఉంది. ఈ ప్రాంతాల్లో మంటలు ఇంకా ఆరలేదు. దీనికితోడు, దక్షిణ కాలిఫోర్నియా నుంచి వీస్తున్న బలమైన గాలులు మరింత ప్రమాదకరంగా మారాయి. గాలి బలంగా వీస్తుండటంతో మంటలు ఒకచోటు నుంచి మరో చోటుకు వేగంగా వ్యాపిస్తున్నాయి. అగ్నికీలల తీవ్రత దృష్ట్యా మంటలను అదుపు చేయడం అతికష్టంగా మారిందని అధికారులు వెల్లడించారు. అయితే, అగ్నిమాపక సిబ్బంది నిరంతరం శ్రమిస్తున్నారని తెలిపారు. తాజా కార్చిచ్చుతో దాదాపు 50 వేల మందికిపైగా ప్రజలు నివాసాలు ఖాళీ చేయాలని ఆదేశాలు జారీ చేశారు. ప్రస్తుతం ఇక్కడ గంటకు 67 కిలోమీటర్ల వేగంతో గాలులు వీస్తున్నాయి. గురువారం నాటికి ఇది గంటకు 96 కిలోమీటర్లకు పెరగొచ్చని అంచనావేస్తున్నారు. ఇప్పటికే విమానాలతో వాటర్‌బాంబులను జారవిడుతూ మంటలను అదుపు చేసేందుకు యత్నిస్తున్నారు. ఇటీవల లాస్ ఏంజెలెస్‌లోని హాలీవుడ్ సహా పలుప్రాంతాల్లో భీకరకార్చిచ్చు చెలరేగిన సంగతి తెలి సిందే. ఆ మంటల ధాటికి 14 వేల నిర్మాణాలు బూడిదయ్యాయి. 28 మంది ప్రాణాలు కోల్పోయారు. పాలిసేడ్స్‌లో మంటలను 68 శాతం అదుపు చేయగా.. ఈటన్‌లో ఫైర్‌ను 91 శాతం అదుపులోకి తీసుకొచ్చినట్లు అధికారులు చెబుతున్నారు. కానీ, గాలుల కారణంగా ఇవి మళ్లీతీవ్రమవుతున్నాయి.

# దేశాన్ని కుదిపేసిన రైలు ప్రమాదాలు!

**న్యూఢిల్లీ, జనవరి 23:** గత కొంతకాలంగా రైలు ప్రమాదాలు ప్రయాణికులను కలవరానికి గురిచేస్తున్నాయి. గత కొద్దిరోజులుగా రైళ్ల పట్టాలు తప్పడం, మంటలు చెలరేగడం వంటి ఘటనలు చోటుచేసుకుంటున్న విషయం తెలిసిందే. అయితే ఉత్తరప్రదేశ్‌లోని లక్నో నుంచి మహారాష్ట్రలోని ముంబయికి వెళ్తున్న పుష్పక్ ఎక్స్‌ప్రెస్ రైలు జల్గావ్ సమీపంలో ప్రమాదానికి గురైంది. రైలు పచోరాపర్దాడే స్టేషన్ సమయంలో మంటలు చెలరేగాయని ప్రచారం జరిగింది. దాంతో పలువురు ప్రయాణికులు రైలు నుంచి దూకేశారు. ఓవైపు రైలు వెళుతున్న సమయంలోనే కొందరు ప్రయాణికులు దూకడంతో పక్క ట్రాక్‌పై నుంచి వెళుతున్న కర్నాటక ఎక్స్‌ప్రెస్‌వెళ్లడంతో ఢీకొనడంతో పలువురు ప్రాణాలు కోల్పోయారు. ఈ ఘటనలో దాదాపు 13మంది వరకు దుర్మరణం పాలవగా పలువురు గాయపడ్డారు. గత కొన్ని సంవత్సరాల్లో జరిగిన రైలు ప్రమాదాలను పరిశీలిస్తే.. 6 జూన్ 1981 రోజున బీహార్‌లో ఘోర రైలు ప్రమాదం జరిగింది. రైలు వంతెన దాటుతుండగా భాగమతి నదిలో పడిపోయింది. ఈప్రమాదంలో 750మంది దుర్మరణం చెందారు. 20 ఆగస్టు 1995 రోజున ఫిరోజాబాద్ సమీపంలో కాళింది ఎక్స్‌ప్రెస్‌ను పురుషోత్తం ఎక్స్‌ప్రెస్ ఢీకొంది. ఈ ఘటనలో 305 మంది ప్రయాణికులు చనిపోయారు. 26 నవంబర్ 1998 రోజున జమ్మతావి ఎక్స్‌ప్రెస్ రైలు పంజాబ్‌లోని ఖన్నా వద్ద పట్టాలు తప్పి ఫ్రాంటియర్ గోల్డెన్‌టెంపుల్ మెయిల్ మూడు కోచ్‌లను ఢీకొట్టింది. ఈ ఘటనలో 212 మంది మృతి చెందారు. 2 ఆగస్టు 1999 రోజున కతిహార్ డివిజన్‌లోని గైసల్ రైల్వే స్టేషన్‌లో బ్రహ్మపుత్ర మెయిల్ స్టేషనరీ అవధ్ అస్సాం ఎక్స్‌ప్రెస్‌ను ఢీకొట్టింది. ఈ దుర్ఘటనలో 285 మంది మృతి చెందగా, 300 మంది గాయపడ్డారు.

# జమ్మూకాశ్మీర్ మరణాలకు కారణం విషపూరిత పదార్థాలు

## వెల్లడించిన కేంద్ర మంత్రి జితేంద్రసింగ్

**న్యూఢిల్లీ, జనవరి 23:** జమ్మూకశ్మీర్‌లో చోటు చేసుకుంటున్న మిస్టరీ మరణాలపై కేంద్రమంత్రి జితేంద్రసింగ్ స్పందించారు. వీటికి అంటువ్యాధి కారణం కాదని వెల్లడించారు. ఈ మేరకు ఆయన మీడియాతో మాట్లాడారు. జమ్ముకాశ్మీర్‌లోని రాజౌరీ జిల్లాలోని బుధాల్ గ్రామంలో నెలన్నర వ్యవధిలో 17 మంది అనూహ్యరీతిలో ప్రాణాలు కోల్పోయారు. ఈ మరణాలకు బ్యాక్టీరియా, వైరస్ కారణం కాదని ప్రాథమిక దర్యాప్తులో వెల్లడయింది. కొన్ని విషపూరిత పదార్థాలను గుర్తించాం. అవి ఏమిటో నిర్ధారించే దిశగా దర్యాప్తు జరుగుతోంది. ఇతర కోణాలను కూడా వదిలిపెట్టడంలేదు. ఏదైనా కుట్ర ఉందని తేలితే తగిన చర్యలు తీసుకుంటాం అని మంత్రి వెల్లడించారు.

ఇదిలా ఉంటే బుధాల్ గ్రామాన్ని ఇప్పటికే అధికారులు కంటైన్‌మెంట్ జోన్‌గా ప్రకటించారు. ఇకపై గ్రామంలో ఎటువంటి ప్రభుత్వ, ప్రైవేట్ సమావేశాలు జరపకూడదని నిషేధాజలు జారీ చేశారు. అయితే బాధిత కుటుంబాలు, వారి సన్నిహితులు ప్రభుత్వ అధికారులు అందించే ఆహారాన్ని మాత్రమే తీసుకోవాలని, వారి ఇళ్లలో ఉన్న ఇతర పదార్థాలను వినియోగించకూడదని హెచ్చరికలు జారీ చేశారు.

కేసు దర్యాప్తులో భాగంగా బాధిత కుటుంబాల ఇళ్లలోని ఆహార పదార్థాలను స్వాధీనం చేసుకుని పరీక్షించాలని ప్రభుత్వం ఆదేశించింది. 11 మందితో కూడిన బృందం ఈ మిస్టరీ మరణాలపై దర్యాప్తు చేస్తోంది.

# నిజంగా పొడిచాడా లేక పొడిచినట్లు నటించాడా?

## సైఫ్ ఆలీఖాన్‌కు కత్తిపోట్లపై మంత్రి నితేష్ రాణే



**పూణె, జనవరి 23:** బాలివుడ్‌నటుడు సైఫ్ ఆలీఖాన్‌పై దాడికి పాల్పడినట్లు చెపుతున్న బంగ్లాదేశ్ నిందితుడు నిజంగానే సైఫ్‌ను పొడిచాడా లేక పొడిచినట్లు నటించాడా అన్న అనుమానాలు పెరుగుతున్నాయని మహారాష్ట్ర మంత్రి నితేష్‌రాణే అనుమానం వ్యక్తంచేసారు. దాడికి సంబంధించిన వివరాలను పరిశీలిస్తే అసలు నిజంగా దాడిజరిగిందా లేక చిత్రంలో నటిస్తున్నట్లు జరిగిందా అని ఆయన వ్యాఖ్యానించారు. పూణెలో జరిగిన సభలో ఆయన మాట్లాడుతూ అసలు నిజంగా సైఫ్‌ను పొడిచాడా లేక నటించాడా అన్నది కూడా నిర్ధారణ కావాల్సి ఉందన్నారు. బంగ్లాదేశీయులు ముంబయిలో ఏంచేస్తున్నారో ఈసంఘటన రుజువుచేసిందని, రోడ్లక్రాసింగ్‌వద్ద ఉండేవారిని ఇపుడు వారు ఇళ్లలోకి ప్రవేశిస్తున్నారని గుర్తుచే సారు. అవసరం అయితే సైఫ్‌నుతీసుకెళ్లినా తీసుకుపోతారని అన్నారు. వ్యర్థాలను తొలగించడం మంచిదేనని, ఆసుపత్రినుంచి బయటకు వచ్చేటపుడు సైఫ్‌ను చూసానని పరిస్థితులుచూస్తే ఆతడిని పొడిచారా లేక సైఫ్ యాక్టింగా అన్నది అర్థం కాలేదని రాణే అన్నారు. నడుసునడుస్తూ డ్యాన్సులు చేసిన సైఫ్ అంతత్వరగా కోలుకోగలరా అని సందేహాలు వ్యక్తంచేసారు. ఆయనకు తోడు కేంద్ర మంత్రి నారాయణ్‌రాణె ఎన్సీపీ నాయకులు సుప్రియా సూలే,జితేంద్ర అవధ్‌లను కూడా విమర్శించారు. సైఫ్ ఆలీఖాన్, షారూక్‌ఖాన్, నవాబ్ మాలిక్‌లపై ఆందోళన వ్యక్తం చేయడాన్ని కేంద్ర మంత్రి తప్పుపట్టారు.ఒక హిందూ నటుడు తనకు అవమానం జరిగిందని వాపోయినా పట్టించుకోని నాయకులు ఇపుడు విచారం వ్యక్తం చేయడం విడ్డూరంగా ఉందన్నారు. సైఫ్ ఆలీఖాన్, షారూక్‌ఖాన్ ఇలా ఎవరైనా ఇబ్బందిపడితే ప్రతిఒక్కరూ వారిగురించే ప్రస్తావిస్తుంటారని, ఒక హిందూ నటుడు సుశాంత్‌సింగ్ రాజ్‌పుత్ హింసకుగురయితే ఏఒక్కరు కూడా ముందుకురా లేదని ముంబయి జీతుద్దీన్, బారామతి తాయ్‌లు అప్పుడు ఎందుకు మాట్లాడలేదని ప్రశ్నించారు.



# ఎవరీ ఉషావాన్స్?

## గూగుల్‌లో తెగ వెతికిన అమెరికన్లు

**వాషింగ్టన్, జనవరి 23:** అమెరికాలో కొత్త ప్రభుత్వం కొలువుదీరిన వేళ తన ఆహార్యంతో ఉషావాన్స్ అందరి దృష్టిని ఆకర్షించారు. అమెరికా నూతన ఉపాధ్యక్షుడు జెడి వాన్స్ సతీమణి, భారత సంతతి మహిళ అయిన ఆమె గురించి తెలుసుకొనేందుకు అమెరికన్లు ఆసక్తి చూపిస్తున్నారు. మతం, పౌరసత్వం వంటి వక్తిగత సమాచారం కోసం గూగుల్‌లో సెర్చ్ చేశారు. ఉషా చిలుకూరి అమెరికాలో కాలిఫోర్ని యాలోని శాండియాగో ప్రాంతంలో పుట్టి పెరిగిన తెలుగమ్మాయి. యేల్ యూనివర్సిటీ నుంచి చరిత్రలో బ్యాచిలర్ డిగ్రీ పొందారు. కేంబ్రిడ్జి విశ్వవిద్యాలయం నుంచి తత్వశాస్త్రంలో మాస్టర్స్ పూర్తిచేశారు. న్యాయవిభాగంలో సుదీర్ఘకాలం పనిచేశారు. యేల్ లా స్కూల్‌లోనే ఉషా, జెడి వాన్స్ తొలిసారి కలుసుకున్నారు. ఈ క్రమంలోనే పరస్పరంఇష్టపడ్డారు. 2014లో కెంటకీలో వారు వివాహం చేసుకున్నారు. హిందూ సంప్రదాయంలో వీరి వివాహం జర గడం విశేషం. ఈ దంపతులకు ముగ్గురు సంతానం. భర్త విజయంలో ఉష కీలక పాత్ర పోషించారు. తన కెరీర్ అడుగడుగునా ఆమె అండగా ఉంటుందని వాన్స్ గతంలో వెల్లడిం చారు.భర్త క్రిస్టియానిటీ, ఆమె హిందూ మతాన్ని అనుసరిస్తున్నారు. వలస వచ్చిన వారికి అమెరికా గడ్డపై పిల్లలు పుడితే.. ఆ చిన్నారులకు సహజంగా పౌరసత్వాన్ని అందించే చట్టాన్ని ట్రంప్ రద్దు చేసిన సంగతి తెలిసిందే. అమెరికా రాజ్యాంగంలో 14వ సవరణ ప్రకారం పిల్లలకు ఈహక్కు సంక్రమిస్తుంది. దీనిపై ట్రంప్ ఎగ్జిక్యూ టివ్ ఆర్డర్ జారీ చేశారు. జన్మతః పౌరసత్వం పొందిన ఉషా వాన్స్‌పై ఈ ఆర్డర్ వల్ల ఎలాంటి ప్రభావం ఉండదు. అది అమలులోకి వచ్చిన తర్వాత పుట్టిన పిల్లలకు మాత్రమే ఆ నిబంధన వర్తిస్తుంది. ఇదిలా ఉంటే.. జెడి వాన్స్ ప్రమాణ స్వీకార సమయంలో ఆమె తన ముగ్గురు చిన్నారులను చూసుకుంటూ.. మరోవైపు భర్త పక్కనే ఉంటూ ప్రతి ఒక్కరిని ఆకర్షించారు.

# గగన్‌యాన్ పరీక్షలో కీలక పరిణామం



**శ్రీహరికోట (తడ), జనవరి 23 ప్రభాతవార్త:** శ్రీహరికోట నుంచి త్వరలో ప్రయోగించనున్న గగన్‌యాన్-1 ప్రయోగానికి సంబంధించి కీలక పరిశోధన పూర్తి చేశారు. ఇప్పటికే వివిధ అంశాలుగా గగన్‌యాన్ ముందస్తు పరీక్షలు జరుగుతున్నాయి. ఈ ఏడాది షార్ నుంచి మానవ రహిత గగన్‌యాన్-1 మిషన్‌ను ఇస్రో ప్రయోగించాలని వడివడిగా అడుగులు వేస్తోంది. కేవలం ప్రయోగం తర్వాత మాత్రమే కాకుండా అంతరిక్షం నుంచి క్రూమాడ్యూల్‌ను స్వేచ్ఛగా వదిలిన తర్వాత జరిగే పరిణామాలు అనుకూలంగా ఉండాలని కొన్ని పరీక్షలు చేపట్టింది. ఇందులో భాగంగా క్లిష్టమైన లిక్విడ్ ప్రొపల్షన్ సిస్టంను రోబోలతో వెళ్లే క్రూ మాడ్యూల్‌తో విజయవంతంగా అనుసంధానం చేసింది. ఇస్రో ఎల్‌పిఎస్‌సి వద్ద ఈ కీలక ఘట్టాన్ని పూర్తి చేసి అనంతరం విఎస్ఎస్‌సికి పంపించారు. అక్కడ కొన్ని పరీక్షలు, ముఖ్యంగా విద్యుత్ వినియోగం వంటి కార్యక్రమాలను పరిశోధన చేసి అనంతరం బెంగళూరులోని యుఆర్ రావు శాటిలైట్ సెంటర్‌కు తరలిస్తారు. అక్కడి నుంచి ఆఖరుగా గగన్‌యాన్ ప్రయోగం జరిపే శ్రీహరికోటలోని సతీష్‌ధవన్ స్పేస్ సెంటర్‌కు తీసుకొస్తారు. ఈ పరికరం అంతరిక్షంలోకి క్రూమాడ్యూల్‌ను తీసుకెళ్లిన తర్వాత భూమి దిశగా వచ్చేటప్పుడు వేగ నియంత్రణ, పారాచూట్ల సాయంతో నెమ్మదిగా సముద్రంలోకి దిగేందుకు అవసరమైన సాంకేతిక పరిజ్ఞానం కలిగి ఉంటుంది. కిందకు పడేటప్పుడు మొదట రోబోలు గాని, అనంతరం వ్యోమగాములుగాని ఎటువంటి ఇబ్బంది లేకుండా స్వేచ్ఛగా, సూటిగా భూ వాతావరణంలోకి ప్రవేశించి వారికి రక్షణ కల్పించడం ఈ పరిశోధన లక్ష్యం.

**29న 100వ రాకెట్ ప్రయోగం**

శ్రీహరికోట నుంచి ఈ నెల 29న ఉదయం జిఎస్ఎల్‌వి-ఎఫ్15 రాకెట్‌ను ప్రయోగిస్తున్నారు. ఇందుకు సంబంధించి ఏర్పాట్లు చకచకా జరుగుతున్నాయి. భారతీయ నావిగేషన్ ఉపగ్రహాల శ్రేణిని పెంపొందించడం, మన వాహనాల దిక్సూచికి మార్గం ఏర్పడేలా నావిక్ ఉపగ్రహాన్ని రూపొందించి జిఎస్ఎల్‌వి-ఎఫ్15 ద్వారా ప్రయోగిస్తున్నారు.

పశ్చిమగోదావరి,ఏలూరు వార్త

# విశాఖ ఉక్కు కు జవసత్వాలు

**భీమవరం జనవరి 23 ప్రభాతవార్త :** ఎన్.డి.యే ప్రభుత్వం ఆంధ్రుల మనోభావాలను గౌరవిస్తూ విశాఖ ఉక్కు కర్మాగారంకు జవసత్వాలు నింపిందని,ఇప్పటి వరకు 13 వేల 90 కోట్ల నిధులను అందించి కష్టాల్లో వున్న పరిశ్రమకు ఊపిరి పోసిన ఘనత భారత ప్రధాని నరేంద్ర మోడీకి దక్కిందని కేంద్ర ఉక్కు, భారీ పరిశ్రమల శాఖ సహాయ మంత్రివర్యులు భూపతిరాజు శ్రీనివాస వర్మ స్పష్టం చేసారు. గురువారం స్థానిక భీమవరం నరసయ్య అగ్రహారంలోని బి.జే.పి ఎంపీ కార్యాలయంలో ఆయన విలేకరులతో మాట్లాడుతూ ఆంధ్రులకు అండగా ఎన్డీయే ప్రభుత్వం నిలిచిందని, ఆర్థిక సంక్షోభంతో కూరుకుపోయిన విశాఖ స్టీల్ ప్లాంట్ పునరుద్ధరణకు మంత్రులు కుమార స్వామి, నిర్మలా సీతారామన్ లు, ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్, బి.జే.పి రాష్ట్ర అధ్యక్షురాలు పురంధరేశ్వరి వంటి అనేక మంది మాత్రుల సమన్వయ కార్యాచరణ తో విశాఖ స్టీల్ ప్లాంట్ ను ప్రైవేటీకరణ ఆలోచనలను రూపుమాపే దిశగా నడిపేందుకు తామంతా ఉక్కు సంకల్పంతో వున్నామని ఆయన ఉద్ఘాటించారు. స్టీల్ పరిశ్రమలో భారత దేశం మొదటి స్థానం లో ఉంచాలన్న లక్ష్యం దిశగా ఎన్డీఏ ప్రయాణం కొనసాగుతుందని తెలిపారు. ప్రభుత్వం ఇచ్చిన హామీలను దృష్టిలో ఉంచుకుని ఉక్కు సంకల్పంతో దీర్ఘకాలిక ప్రయోజనాల కొరకు ప్రభుత్వం పనిచేస్తుందని తెలిపారు. గత ప్రభుత్వం స్టీల్ ప్లాంట్ సామర్థ్యానికి మించి ఖర్చులు చేసి అప్పుల ఊబిలో కూరికిపోయేలా చేసిందని తెలిపారు. బాధ్యత లేకుండా కొందరు మాట్లాడటం చూస్తుంటే హాస్యాస్పదంగా ఉందని అన్నారు. విశాఖ స్టీల్ ప్లాంట్ పై రాయబోరెల్లిలో 2020,2021 నాటికి 2 వేల 1 వంద అనవసరపు ఖర్చులు పెట్టి నేడు 2024 లో అమ్ముకున్న గత ప్రభుత్వ ఆలోచనలు బాధ్యతరాహిత్యంగా ఉన్నాయని అన్నారు. ఆంధ్రాలో ఉక్కు పరిశ్రమలకు కావలసిన మయినింగ్ లను ఏవిధంగాఅయితే దిగుమతి



చేసుకుంటుందో అదే తరహాలో అతికొత్తి కాలంలోనే వైజాగ్ స్టీల్ ప్లాంట్ కూడా స్థితిని మార్చుకుంటుందని అన్నారు. అదేవిధంగా కార్మికుల జీతాల కొరకు రూ 2 వందల 38 కోట్ల ను అతి త్వరలో అందించి కార్మికులను ఆదుకున్నట్లు స్పష్టం చేశారు.

# కోళ్ళకు అంతుచిక్కని వైరస్ బర్డ్ ఫ్లూ అంటూ పుకార్లు

- సహజంగా వచ్చి పోయే వైరస్ అంటున్న అధికారులు
- పందెం కోళ్ళు సైతం గంటల వ్యవధిలోనే మృత్యువాత
- కోళ్ల పెంపకందారుల ఆందోళన



**తణుకు, జనవరి 23 (ప్రభాత వార్త) :** సంక్రాంతి పండుగ ముగిసినా జనాల నోట కోళ్ల మాట ఆగలేదు. కోళ్ళకు ఉన్నట్టుండి అంతుచిక్కని వైరస్ పట్టి పీడిస్తున్నది. సాయంత్రం ఆరోగ్యంగా కనిపించే కోడి ఉదయానికి మృత్యువాత పడుతున్నాయి. జిల్లాలో కొన్ని రోజులుగా సుమారు లక్షకు పైగా కోళ్ళు మృత్యువాత పడినట్లు తెలుస్తోంది. సంక్రాంతి పండుగ సుమారు నెల రోజుల ముందు నుంచి అధిక సంఖ్యలో కోళు మృత్యువాత పడుతున్నాయి. పందేల కోసం నెలల తరబడి కంటికి రెప్పలా పెంచిన పందెం కోళ్లు కూడా చాలా వరకు మృతి చెందాయి. కోళ్ల పెంపకందారులు లక్షల రూపాయలు నష్టపో యారు. కోళ్ల సంఖ్య తగ్గిపోవడంతో చాలా బరుల్లో పందేలు కూడా పస లేనట్లుగా సాగాయి. కనీసం జోడీలు కూడా దొరకలేదు. అయితే ఇటువంటి వైరస్ నాలుగేళ్ళ క్రితం కూడా వచ్చిందని కోళ్లకు వచ్చిన ఈ వ్యాధి కొత్తదేమి కాదనీ రైతులు చెబుతున్నారు. నాలుగు సంవత్సరాల క్రితం ఈ వ్యాధి సోకి అనేక కోళ్లు మృత్యువాత పడ్డాయి. కారణం తెలియకుండా ఎందుకు చనిపోతున్నాయో తెలియని అయోమయ పరిస్థితిలో పెంపకందారులు తీవ్ర ఆవేదన చెందుతూ వచ్చారు. వైరస్ సోకడంతో అమ్మకాలు కూడా గణనీయంగా తగ్గిపోయాయి. దీంతో ధరలు పూర్తిగా పతనమయ్యాయి. పెంపకందారులు, హెూల్‌సేల్, రిటైల్ వ్యాపా రస్తులు తీవ్రంగా నష్టపోయారు. వైరస్ తగ్గుముఖం పట్టడానికి అప్పుడు చాలా రోజులు సమయం తీసుకుంది. ఇప్పుడు మరలా అదే వైరస్ కోళ్లకు వచ్చినట్లుగా సంకేతాలు కనిపిస్తున్నాయి. ఈ వైరస్ లక్షణాలు పౌల్ట్రీ రైతులు సైతం అంచనా వేయలేరు. ఈ వైరస్ సోకిన కోడికి వైరస్ లక్షణాలు ఏమీ కనబడవు. ఉదయం ఆరోగ్యంగా ఉన్న కోడికి ఒకవేళ వైరస్ సోకితే తిరుగుతూనే చనిపోతుంది. ఈ వైరస్ నేరుగా కోడి గుండెపై ప్రభావం చూపుతుందని వైద్యులు చెబుతున్నారు. వైరస్ సోకిన కోడికి గుండెనిండా నీరు పట్టేయడం వల్ల గుండెపోటు లాంటిది సంభవించి చనిపోతుంది. ఒకవేళ వైరస్ సోకిన కోడిని కనిపెట్టి వ్యాక్సిన్ వేయించినా ఫలితం ఏ మాత్రం ఉండదు. గురువారం సాయంత్రానికి తణుకు పరిసర ప్రాంతాల్లో సుమారు 200 కోళు చనిపోయినట్లు తెలిసింది. కోళ్ల కళేబరాలను సంచులలో కట్టి రోడ్లు ప్రక్కన విసిరివేయటం ప్రభాత వార్త గమనించింది. పౌల్ట్రీ రైతులు తమ వాట్సాప్ గ్రూపులో సైతం వైరస్ పట్ల జాగ్రత్తగా ఉండాలని ఒకరినొకరు హెచ్చరించుకుంటున్నారు. జిల్లాలో లక్షకు పైగా కోళ్లకు వైరస్ సోకినట్లు తెలు స్తోంది. దీంతో పెంపకం నిర్వాహకులు ఆర్థికంగా చాలా వరకు నష్టపోయారు. వైరస్ ఇంకా ప్రబలితే గతం మాదిరిగా ముందు ముందు కోడి ధరలు ఎక్కడ పతనమమైపోతా యోనని పెంపకం దారులు ఆందోళన చెందుతున్నారు. ఈ కోళ్ల మాంసం తినకూడదని డాక్టర్లు హెచ్చరిస్తున్నారు. ఏలూరు జిల్లాలో ఇప్పటికే వైరస్ బలపడకుండా ఆర్డిఎఫ్ వన్, ఆర్ డి కె, పాల్ పాక్స్ టీకాలు వేస్తున్నట్లు పశు సంవర్ధక శాఖ సంచాలకులు తెలిపారు. ఈ వైరస్ సోకిన కోడి కారణంగా సుమారు 3 కిల్లోమీటర్ల దూరంలో ఉండే మరో కోడికి వైరస్ సోకే ప్రమాదం ఉందని వైద్యులు తెలిపారు. దీంతో ఈ వ్యాధి తీవ్రత ఎంతో దారుణంగా ఉందో తెలుసుకోవచ్చు. పౌల్ట్రీల్రో ఒక కోడికి వైరస్ సోకితే మిగిలిన అన్ని కోళ్లకు కూడా గంటల వ్యవధిలోనే వైరస్ సోకి కోళ్లు మొత్తం మృత్యువాత పడతాయి. వైరస్ కారణంగా మృత్యువాత పడిన కోళ్లను చాలా మంది సంచులలో వేసి రహ దారుల పక్కనే పడేస్తున్నారు. ఇది చాలా ప్రమాదమని వైద్యులు హెచ్చరిస్తున్నారు. ఇలా చేయడం వల్ల చుట్టు పక్కల ఉండే కోళ్లకు అతి వేగంగా ఈ వైరస్ సోకే అవకాశం ఉందంటూ హెచ్చరిస్తున్నారు. వైరస్ కారణంగా కోళ్లు చనిపోతే వాటిని ఊరికి దూరంగా తీసుకువెళ్ళి కాల్చేయడం గాని లేదా సుమారు 3 అడుగుల గొయ్యిని తీసి అందులో సున్నం వేసి పూడ్చటం గాని చేయాలంటున్నారు. లేకపోతే చనిపోయిన కోళ్ల కారణంగా మరిన్ని కోళ్లు మృత్యువాత పడతాయంటూ హెచ్చరిస్తున్నారు. దీనిపై వివరణ కోరడానికే ప్రయత్నించగా పశ్చిమ గోదావరి జిల్లా సంచాలకులు మురళి కృష్ణ అందుబాటులోకి రాలేదు.

# ఫిబ్రవరి 1 నుండి క్యారీ బ్యాగులు, డిస్పోజల్ టీ గ్లాసులు నిషేధం.


## జిల్లా కలెక్టర్ నాగరాణి

**భీమవరం జనవరి 23 ప్రభాతవార్త :** భీమవరం పట్టణంలో క్యారీ బ్యాగ్ లు, డిస్పోజబుల్ టీ కప్స్ ఫిబ్రవరి 1 నుండి నిషేధానికి కట్టుదిట్టమైన చర్యలను తీసుకున్నట్లు జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి తెలిపారు. గురువారం కలెక్టర్ క్యాంప్ కార్యాలయం నందు జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి జిల్లా జాయింట్ కలెక్టర్, డిఆర్వో, మున్సిపల్, డి ఆర్ డి ఎ, డిపిఓ, మెప్మా అధికారులు, స్వచ్ఛంద సంస్థల ప్రతినిధులతో సమావేశమై ప్లాస్టిక్ నిరోధానికి చేపట్టవలసిన చర్యలపై సమీక్షించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి మాట్లాడుతూ భీమవరం పట్టణాన్ని ప్లాస్టిక్ ఫ్రీ గా తీర్చిదిద్దేందుకు అడుగులు వేస్తున్నామన్నారు. తొలి అడుగుగా జిల్లా కలెక్టరేట్లో వాటర్ బాటిల్స్, డిస్పోజబుల్ ప్లేట్స్, టీ గ్లాసులు స్థానంలో అన్నింటిని స్టీల్ ఐటమ్స్ ను ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. ఇప్పటికే పట్టణంలో వినియోగం లో ఉన్న క్యారీ బ్యాగులు, డిస్పోజబుల్ టీ గ్లాసులను ఫిబ్రవరి మొదటి వారం నుండి ఎట్టి పరిస్థితుల్లో అనుమతించడం జరగదని గట్టిగా హెచ్చరించారు. వీటికి ప్రత్యామ్నాయంగా ఈ లోపు 120 మైక్రాన్లు లోపు క్యారీ బ్యాగులు లేదా గుడ్డ సంచులు, టీ వినియోగానికి గాజు గ్లాసులు లేదా సిరామిక్ కప్పులను సిద్ధంగా ఉంచుకోవాలన్నారు. ఫిబ్రవరి మొదటి రోజు నుండి షాపులు, స్టాల్స్ నందు టీములు ఆకస్మిక తనిఖీలు చేపట్టనున్నాయని తెలిపారు. నిబంధనలను అతిక్రమించి వ్యాపారం నిర్వహిస్తున్న వారిపై తొలి విడతగా అపరాధ రుసుమును విధించడం జరుగుతుందని స్పష్టం చేశారు. ప్రజలు, వ్యాపారస్తులు ఆలోచన ధోరణిలో మార్పు వస్తేనే అనుకున్న లక్ష్యాలను వేగంగా సాధించగలమన్నారు. త్వరలో ఫంక్షన్ హాల్స్, వివిధ అసోసియేషన్స్ యాజమాన్యాలతో సమావేశం నిర్వహించే వివిధ స్థాయిల్లో వినియోగిస్తున్న ప్లాస్టిక్ కు ప్రత్యామ్నాయంగా ఏ ఏ వస్తువులను వినియోగించాలో సూచించడం, సలహాలను స్వీకరించడం జరుగుతుందని తెలిపారు. దశల వారీగా జిల్లా అంతట డిస్పోజబుల్ ప్లాస్టిక్ వస్తువులపై ఆంక్షలకు ప్రత్యేక ప్రణాళికను రూపొందించి అమలు చేయడం జరుగుతుందని తెలిపారు. ప్లాస్టిక్ వినియోగంతో ఏ విధంగా జబ్బుల బారిన పడుతున్నామో ప్రత్యేకంగా ఏ ఒక్కరికి చెప్పనవసరం లేదని అన్నారు. క్లాత్ బ్యాగులను కూడా పెద్ద ఎత్తున తయారు చేసి మార్కెట్లో అందుబాటులో ఉంచడానికి చర్యలు చేపట్టడం జరిగిందని తెలిపారు.



# 25 న జాతీయ ఓటర్ల దినోత్సవం

**అత్తిలి - జనవరి 23 ( ప్రభాత వార్త ):** జనవరి 25 న జాతీయ ఓటర్ల దినోత్సవం సందర్భంగా సీనియర్ సిటిజన్స్ ను , విభిన్న ప్రతిభావంతులను సత్కరించనున్నట్లు అత్తిలి తహసీల్దార్ దశిక వంశీ తెలిపారు. ఈ సందర్భంగా వారికి టీ షర్ట్స్ , టోపీలు , బ్యాడ్జి లను అందచేస్తున్నట్లు తెలిపారు.





టెండరు ప్రకటన

ఆర్.సి.నెం. 1/2025 — గ్రామ పంచాయతీ కార్యాలయము, పెనుగొండ. తేది: 22-01-2025

పెనుగొండ మండలం, పెనుగొండ గ్రామ పంచాయతీ నందు ... [illegible] ... తేది.27-01-2025 తేది సోమవారం మధ్యాహ్నం 4.00గంటలలోపు పెనుగొండ గ్రామ పంచాయతీ కార్యాలయం నందు సీల్డు కవర్ టెండర్లు ... [illegible] ... మరియు ది. 28-01-2025 తేది మంగళవారం ఉదయం 11.00 గంటలకు పెనుగొండ గ్రామ పంచాయతీ వద్ద ... [illegible]

| వ.నెం. | వివరం | చెల్లించవలసిన టెండరు ధరావత్తు |
| --- | --- | --- |
| 1. | OHSR ట్యాంకును dismantling చేయుటకు (1,20,000లీటర్ల కెపాసిటీ) | ఒక్కొక్కరు రూ. 200/- |
| 2. | OHSR ట్యాంకు గల స్థలములో గల చెట్లు తొలగించుట | ఒక్కొక్కరు రూ. 200/- |

సర్పంచ్
గ్రామపంచాయతీ - పెనుగొండ

ఇట్లు : గ్రామ పంచాయతీ కార్యదర్శి
పెనుగొండ

## గ్రామాభివృద్ధే కూటమి ప్రభుత్వ ధ్యేయం: జిఎస్ఎన్. రాజు

**పోడూరు, జనవరి -23, ప్రభాత వార్త :** గ్రామాలను అభివృద్ధి చేయడమే తెదేపా జనసేన భాజపా కూటమి ప్రభుత్వం ముఖ్య ధ్యేయం అని టిడిపి మండల అధ్యక్షుడు గొట్టుముక్కల సూర్యనారాయణరాజు అన్నారు. పోడూరు మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు గొట్టుముక్కల సూర్యనారాయణరాజు ఆధ్వర్యంలో వేడంగి పాలెంలో అంతర్గత సిసి రహదారి నిర్మాణ పనులకు శంకుస్థాపన చేశారు. వేడంగి సర్పంచి సర్పంచి చెల్లబోయిన పద్మ శారద భూమి పూజలో పాల్గొన్నారు. టిడిపి నాయకులు మేడిశెట్టి బుజ్జి, గుడాల వెంకట సత్యనారాయణ, ఎంపీటీసీ మాజీ సభ్యుడు కోటి మధుసూదనరావు, మీసాల సత్యనారాయణ, లంకలపల్లి ప్రసాద్, గుడాల నారాయణరావు తదితర నాయకులు హాజరై



మాట్లాడారు, గత ఐదు ఏళ్లలో వైసీపీ ప్రభుత్వం ఎక్కడ అభివృద్ధి పనులను చేసిందే లేదన్నారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే అభివృద్ధి పనులకు శ్రీకారం చుట్టింది అన్నారు. కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి సీతారామరాజు టిడిపి, జనసేన, భాజపా నాయకులు పాల్గొన్నారు.

## నేడు విద్యుత్ సరఫరలో అంతరాయం

పోడూరు, జనవరి-23, ప్రభాతవార్త: పోడూరు మండల పరిదిలోని పెనుమధం 33/11 కేవి సబ్ స్టేషన్ నందు 11 k.v. గుమ్ములూరు 11 కేవి ఫీడెర్ నందు వాటర్ వర్క్స్ ఫీడర్స్ లైన్ పై మరమ్మత్తులు మరియు చెట్లు కొమ్మలు తొలగించడం కారణం చేత పెనుమదం, గుమ్ములూరు పైడవా, వద్దిపర్రు మరియు అప్పన చెరువు గ్రామాలకు నేడు ఉదయం 7:00 గంటల నుండి మధ్యాహ్నం 2:00 గంటల వరకు విద్యుత్ సరఫరా నిలిపివేయబడుతుందని నరసాపురం ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ కె.మధుకుమార్ గురువారం తెలిపారు. విద్యుత్ వినియోగదారులందరూ దరూ సహకరించాలని ఆయన కోరారు.

# మహనీయులను మరవరాదు

**చాట్రాయి, జనవరి 23, ప్రభాతవార్త :** స్వాతంత్రం కోసం ప్రాణాలను సైతం త్యాగం చేసిన మహనీయులను ఎన్నటికీ మనవరాదని మల్లపాలెం జిల్లా పరిషత్ హై స్కూల్ ప్రధానోపాధ్యాయులు బక్కయ్య అన్నారు. చాట్రాయి మండలం తుమ్మగూడెం ఉర్దూ పాఠశాలలో గురువారం నేతాజీ సుభాష్ చంద్రబోస్ జయంతి కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ శాంతియుతం ద్వారా స్వాతంత్రం సిద్ధించటం కష్టమని భావించిన సుభాష్ చంద్రబోస్ హిందూ ఫౌజ్ సంస్థను స్థాపించి ఎంతోమంది సైనికులను తయారు చేశారని చెప్పారు. బ్రిటిష్ వాళ్ళను తరిమి కొట్టాలంటే అహింస ఒక్కటే మార్గం కాదని దేశభక్తులను తయారుచేసి చైతన్యం చేసిన ఘనత ఆయనకే దక్కిందని చెప్పారు. ఈ కార్యక్రమంలో ఉర్దూ పాఠశాల ప్రధానోపాధ్యాయులు వెంకట్రావు, విద్యార్థులు పాల్గొని నేతాజీ చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు.



## రహదారి భద్రత వారోత్సవాల్లో భాగం గా వాక్ థన్ కార్యక్రమం

**ఏలూరు టౌన్, జనవరి 23,ప్రభాత వార్త :** రహదారి ప్రమాదాలను నివారించడం ప్రతీ ఒక్కరూ భాగస్వాములు కావాలని ఏలూరు శాసనసభ్యులు బడేటి రాధాకృష్ణయ్య (చంటి) చెప్పారు. జాతీయ రహదారి భద్రతా వారోత్సవాల్లో భాగముగా గురువారం స్థానిక ఫైర్ స్టేషన్ సెంటర్ వద్ద ఇంచార్జి ఉప రవాణా కమిషనరు కె.ఎస్. ఎం.వి. కృష్ణారావు ఆధ్వర్యములో జిల్లా రవాణా శాఖ అధికారులు వాక్ దాన్ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమములో ముఖ్య అతిథులుగా ఏలూరు శాసన సభ్యులు బడేటి రాధా కృష్ణయ్య, దెందులూరు శాసన సభ్యులు చింతమనేని ప్రభాకర్, ఏలూరు నగరపాలక సంస్థ మేయర్ నూర్జహాన్, కో ఆప్షన్ సభ్యులు ఎస్.ఎం.ఆర్.పెదబాబు తదితరులు పాల్గొని విద్యార్థులతో పాటుగా రహదారి భద్రతా నియమాలను ప్రజలకు వివరిస్తూ జూట్ మిల్ కూడలి వరకు వాక్ దాన్ కార్యక్రమము





కొనసాగింది. దారిపొడవునా రహదారి భద్రతా నియమాలు వివరించే రవాణా శాఖ కరపత్రాలను ప్రజలకు అందించారు. ద్విచక్ర వాహనదారులు హెల్మెట్ తప్పక ధరించాలని, డ్రైవింగ్ లైసెన్స్ లేకుండా వాహనాలు నడుపరాదని, రాష్ డ్రైవింగ్ వద్దని, ఇద్దరికి మించి ద్విచక్ర వాహనంపై ప్రయాణించవద్దని మరియు ప్రమాదాల స్థాయిని తగ్గించడములో ప్రజలు భాగస్వాములు కావాలని ప్రజాప్రతినిధులు, రవాణా అధికారులు కోరారు. ఈ కార్యక్రమములో రవాణా శాఖ పరిపాలన అధికారులు ఎం. రాము, ఎం. ఆనంద్ కుమార్, వాహన తనిఖీ అధికారులు ఎస్.బి. శేఖర్, ఎండి, విఠల్, అజ్మీరా బద్దు, ఎస్. జగదీష్ బాబు, నెహ్రు, జి.స్వామి, కళ్యాణి, ఏం.డి. జమీర్, పి.నరేంద్ర డి.ప్రజ్ఞ పాల్గొన్నారు.

# నేడు కరెంటు కోత ప్రాంతాలు ఇవే

**తణుకు, జనవరి 23 (ప్రభాతవార్త) :** శుక్రవారం కరెంటు కోత విధించే ప్రాంతాల వివరాలను తాడేపల్లిగూడెం డివిజనల్ ఇంచార్జ్ కే నరసింహమూర్తి విడుదల చేశారు. తణుకు, పైడిపర్రు, అత్తిలి, కొమ్మర సబ్ స్టేషన్లలో మెయింటినెన్స్ చేసే నిమిత్తం శుక్రవారం విద్యుత్ సరఫరా నిలిపివేస్తున్నట్లు తెలిపారు. ఈ మేరకు నేడు అనగా శుక్రవారం తణుకు మండలంలో పైడిపర్రు మండపాక గ్రామాలతో పాటు తేతలి ఇండస్ట్రియల్ ఏరియాలో కూడా కరెంటు కోత విధిస్తారు. తణుకు పట్టణంలో రామకృష్ణ మఠం సజ్జాపురం యాపిల్ హాస్పిటల్ తో పాటు బిపిఎల్ షోరూం నుంచి నరేంద్ర సెంటర్ వరకు కోత విధించనున్నారు. వీటితోపాటు అత్తిలి మండలంలోని అన్ని గ్రామాలకు సరఫరాను నిలిపివేయనున్నట్లు పత్రికా ప్రకటన విడుదల చేశారు.

## పితాని చేతుల మీదుగా క్యాలెండర్ ఆవిష్కరణ



**పెనుమంట్ర, జనవరి-23, ప్రభాతవార్త:** ఆలిండియా వీవర్స్ ఫెడరేషన్ ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర శాఖ నూతన సంవత్సర-2025 క్యాలెండర్ ను గురువారం ఆచంట శాసనసభ్యులు పితాని సత్యనారాయణ చేతుల మీదుగా ఆయన కార్యాలయంలో ఆవిష్కరణ చేశారు. ఈ కార్యక్రమంలో బి వి కే శివన్నారాయణ అధ్యక్షులు కరికాల భక్తులు, కైకాల కైకోలన్, సింగండం, సెంగుందర్, చేనేత కులాల రాష్ట్ర సంక్షేమ సంఘం, జిల్లా దేవాంగ సంక్షేమ సంఘం ప్రసార కార్యదర్శి రొబ్బి భాస్కరరావు, వెంకటకృష్ణ, నాయుడు సత్యనారాయణ, కాసా గణపతిరావు, చల్లా స్వామి లింగం, తిప్ప సత్యనారాయణ చేనేత కులాల సంఘ నాయకులు పాల్గొన్నారు.

## టిడిపి నాయకుడు సిరగాని సాయంతో చెక్కులను అందించిన ఎమ్మెల్యే.

**అత్తిలి - జనవరి 23 ( ప్రభాత వార్త ):** రాష్ట్ర మంత్రి నారా లోకేష్ పుట్టినరోజు సందర్భంగా అత్తిలి మండలం మంచిలి గ్రామంలో తెలుగుదేశం పార్టీ నాయకుల ఆధ్వర్యంలో పుట్టినరోజు వేడుకలు తణుకు ఎమ్మెల్యే అరిమిల్లి రాధాకృష్ణ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. తెలుగుదేశం పార్టీ గ్రామ నాయకుడు సిరగాని నాగేశ్వరరావు ఆర్థిక సాయంతో పలువురికి ఎమ్మెల్యే అరిమిల్లి రాధాకృష్ణ చేతుల మీదగా చెక్కులను అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మానవతా సంస్థకు లక్ష రూపాయలు, అయ్యప్ప స్వామి గుడి అభివృద్ధికి రెండు లక్షలు, పెద్దింట్లమ్మ తల్లి గుడి అభివృద్ధికి రెండు లక్షలు, 35 మందికి నెలకు సరిపడా నిత్యవసర వస్తువులు, 2500 రూపాయలు నగదు ను అందించడం అభినందనీయమని అన్నారు. లోకేష్ పుట్టినరోజు నాడు మంచి కార్యక్రమాలు చేపట్టిన నాగేశ్వరావు ని అభినందించారు.కేవలం పరిపాలనే కాకుండా పార్టీ కార్యకర్తల సంక్షేమం కోసం కూడా కృషి చేస్తున్నటువంటి



వ్యక్తి నారా లోకేష్ అని అన్నారు. గతంలో ఆయన పడిన కష్టాన్ని ప్రతి ఒక్కరు అభినందిస్తున్నారని అన్నారు.ఈ కార్యక్రమం లో మండల టీడీపీ అధ్యక్షుడు ఆనాల ఆదినారాయణ రావు , దాసం బాబ్జి , శిరగాని భగవాన్ , సీతాల శ్రీనివాస్ , పోలిశెట్టి చంటి , కొరిపల్లి హరి , బోడపాటి సూర్యచంద్రరావు తదితరులు పాల్గొన్నారు .

# సారా స్వాధీనం బెల్లం ఊట ధ్వంసం

**చాట్రాయి, జనవరి23, ప్రభాతవార్త :** చాట్రాయి మండలంలోని మంకొల్లు, పోతనపల్లి గ్రామాలలో జరిపిన దాడులలో 20 లీటర్ల సారాను స్వాధీనం చేసుకుని బెల్లం ఊటను ధ్వంసం చేసినట్లు చాట్రాయి మండలం మంకొల్లు గ్రామములో జరిపిన దాడులలో 20 లీటర్ల నాటు సారాయిని స్వాదిన పరచుకొన్నట్లు ఏలూరు జిల్లా అసిస్టెంట్ కమిషనర్ ఆఫ్ ప్రొహిబిషన్ నాగ ప్రభు కుమార్ చెప్పారు.నాటు సారాయి తయారికి సిద్దముగా ఉంచిన 600 లీటర్ల బెల్లపు ఊటను ద్వంసం చేసి, నాటు సారా రవాణాకు ఉపయోగించిన హెూండా షైన్ మోటార్ సైకిల్ ను స్వాదిన పరచుకొని నేర స్తలము నుండి పారిపోయిన తాళం రాము పై కేసు నమోదు చేసి అనంతరం పోతనపల్లి చిన్న తండ లో జరిపిన దాడులలో నాటు సారాయి తయారికి సిద్దముగా ఉంచిన 1000 లీటర్ల బెల్లపు ఊటను ద్వంసం చేసి నేర స్తలము నుండి



పారిపోయిన వడిత్య సక్రు పై కూడా కేసు నమోదు చేసినట్లు ఏలూరు జిల్లా అసిస్టెంట్ కమిషనర్ ఆఫ్ ప్రొహిబిషన్ మరియు ఎక్సైజ్ కే.వి.యన్. నాగ ప్రభు కుమార్ తెలిపినారు. ఈ దాడులలో నూజివీడు ప్రొహిబిషన్ మరియు ఎక్సైజ్ స్టేషన్ సిబ్బంది మరియు ఎన్ ఫోర్స్ మెంట్ సిబ్బంది పాల్గొన్నారు.

## తణుకు జిల్లా ఆసుపత్రిలో కొలువు తీరిన నూతన కమిటీ

### -కేంద్ర మంత్రి జిల్లా కలెక్టర్ ఆధ్వర్యంలో పలు తీర్మానాలు

తణుకు, జనవరి 23(ప్రభాతవార్త): తణుకు జిల్లా కేంద్ర ఆసుపత్రికి నూతన కమిటీ ఎన్నికయింది. కేంద్రమంత్రి భూపతి రాజు శ్రీనివాస వర్మ ఆధ్వర్యంలో జరిగిన ఈ ఎన్నికలో జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి, తణుకు ఎమ్మెల్యే అరిమిల్లి రాధాకృష్ణలు చైర్మన్, కో చైర్మన్లుగా ఎన్నుకోబడ్డ ఈ కమిటీలో మొత్తం 11 మంది నూతనంగా బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా కేంద్రమంత్రి భూపతి రాజు శ్రీనివాస వర్మ సిబ్బందికి కమిటీకి పలు సూచనలు చేసి కొన్ని హామీలు ఇచ్చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తణుకులో జిల్లా కేంద్రప్రభుత్వ ఆసుపత్రి అభివృద్ధికి కూటమి ప్రభుత్వం కట్టుబడి ఉందని కేంద్ర మంత్రి పేర్కొన్నారు. తణుకు ప్రభుత్వ ఆసుపత్రి అభివృద్ధి కమిటీ సమావేశంలో ముఖ్యఅతిధిగా పాల్గొన్న ఆయన అనంతరం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడారు. గత ప్రభుత్వంలో వైద్య రంగాన్ని పూర్తిగా నిర్లక్ష్యం చేసిన విషయాన్ని ఆయన గుర్తు చేశారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత వైద్యరంగాన్ని అభివృద్ధి చేయడంలో భాగంగా రాష్ట్రవ్యాప్తంగా ప్రభుత్వ ఆసుపత్రుల్లో మౌలిక సదుపాయాల కల్పనకు చర్యలు తీసుకుంటున్నట్లు చెప్పారు. ఈ సమావేశంలో జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి మాట్లాడుతూ జిల్లా కేంద్ర ప్రభుత్వ ఆసుపత్రిలో వైద్యులు, సిబ్బంది కొరత సమస్యను పరిష్కరించడానికి చర్యలు తీసుకుంటామన్నారు. ఇందుకు సంబంధించి రాబోయే రోజుల్లో అభివృద్ధి కమిటీ సమావేశాల్లో చర్చించి నిర్ణయాలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. తణుకు ఎమ్మెల్యే ఆరిమిల్లి రాధాకృష్ణ మాట్లాడుతూ గత టిడిపి ప్రభుత్వ హయాంలో తణుకు ప్రభుత్వ ఆసుపత్రిని జిల్లా కేంద్రప్రభుత్వ ఆసుపత్రిగా వర్గోన్నతి చేసిన ఘనత నారా చంద్రబాబునాయుడికే దక్కుతుందన్నారు. అయితే గత వైసీపీ ప్రభుత్వ హయాంలో తణుకు జిల్లా కేంద్ర ప్రభుత్వ ఆసుపత్రిని పూర్తిగా నిర్లక్ష్యం చేశారన్నారు. రాబోయే రోజుల్లో ఆసుపత్రిలో మౌలిక సదుపాయాలు మెరుగుపరచి మరింత అభివృద్ధి చేయడానికి చర్యలు తీసుకుంటామన్నారు. ఈ కార్యక్రమంలో ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ పి.అరుణ, బీజేపీ జిల్లా అధ్యక్షురాలు ఐనంపూడి శ్రీదేవి, వైద్యులు, సిబ్బంది పాల్గొన్నారు.

**అభివృద్ధి కమిటీ ఇలా...**

అభివృద్ధి కమిటీ ఛైర్‌పర్సన్‌గా జిల్లా కలెక్టర్ నాగరాణి, కో ఛైర్‌పర్సన్‌గా తణుకు ఎమ్మెల్యే ఆరిమిల్లి రాధాకృష్ణ వ్యవహరించనుండగా సభ్యులుగా కేంద్ర మంత్రి, నరసాపురం ఎంపీ భూపతిరాజు శ్రీనివాసవర్మ, వల్లూరి రంగారావు, సుంకర ప్రసాద్, ఇన్‌ఛార్జి డీఎంఅండ్‌హెచ్‌వో డాక్టర్ భానునాయక్, నర్సింగ్ సూపరింటెండెంట్ వి.జాన్ లిల్లీ, తణుకు మున్సిపల్ కమిషనర్ టి.రామ్‌కుమార్, ఎం.ఎస్.వై రాజు, కామర్సు ధనలక్ష్మి కిరణ్మయి, విజవత్ కాన్‌రాజు, డాక్టర్ పి.సూర్యనారాయణ, డాక్టర్ ఆయేషా ఖాన్ పఠాన్ తదిరతులు ఎన్నికయ్యారు.

## కలరాయనగూడెం లో ఉచిత పశు ఆరోగ్య శిబిరం..

. లింగపాలెం జనవరి 23 ప్రభాతవార్త : లింగపాలెం మండలం కలరాయన గూడెం గ్రామంలో మండలపశువైద్య అధికారి డా.బి మహేష్ ఉచిత పశు ఆరోగ్య శిబిరం ఏర్పాటు చేయటం జరిగింది ఈ కార్యక్రమంలో గొర్రెలు మేకలు ఆవులు గేదలు దూడలు కోళ్ల కు నిట్టల నివారణ ఉచితంగా మందులు ఇవ్వటం జరిగింది ఈ పశు వైద్య శిబిరాలు ఈనెల 20వ తేదీ నుండి 31వ తేదీ వరకు నిర్వహించడం జరుగుతుందని మండల పశువైద్య అధికారి డా.బి. మహేష్ తెలిపారు మండల పశు వైద్య అధికారి డా.బి మహేష్ మాట్లాడుతూ ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా ఈ కార్యక్రమం పాడి రైతులకు మేకలు గొర్రెలు, కోళ్ల రైతులకు ఎంతగాను ఉపయోగ కరమని ప్రతి ఒక్కరైతు సోదరులు ఈ ఉచిత పశువైద్య శిబిరాలను సద్వినియోగం చేసుకోవాలని అన్నారు.



ఈ కార్యక్రమంలో రైతులు. నాయకులు నందిగం సీతారాం తిలక్ (బాబి ) నందిగం చిన్నబాబు. మాజీ సర్పంచ్ సాగర్ సెక్రటరీ చందు రైతులు పాల్గొన్నారు

## అత్తిలి లో లోకేష్ జన్మదిన వేడుకలు .

అత్తిలి - జనవరి 23 ( ప్రభాత వార్త ): అత్తిలి తెలుగుదేశం పార్టీ కార్యాలయం లో ఎమ్మెల్యే ఆరమిల్లి రాధాకృష్ణ ఆధ్వర్యంలో రాష్ట్ర ఐటీ శాఖ మంత్రి నారా లోకేష్ పుట్టినరోజు సందర్భంగా కేక్ కోసి నారా లోకేష్ కి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. . ఈ సందర్భంగా ఆరిమిల్లి రాధాకృష్ణ మాట్లాడుతూ నారా లోకేష్ యువగళం పాదయాత్రలో ప్రజల అందరితో మమేకమై అనేక వర్గాల వారిని కలిసి వారి బాధలను తెలుసుకుంటూ కూటమి ప్రభుత్వం ఏర్పాటులో కీలకమైన పాత్ర వహిం చార ని అన్నారు. కూటమి ప్రభుత్వం ఏర్పడడానికి యువగళం పాదయాత్ర ద్వారా చేసిన కృషి అందరికీ తెలుసన్నారు. పార్టీ కార్యకర్తల సంక్షేమం కోసం కృషి చేస్తున్నటువంటి వ్యక్తి నారా లోకేష్ అని అన్నారు. కార్యకర్తల సంక్షేమ నిధిని ఏర్పాటు చేసి వారికి అండగా నిలబడుతూ వారికి అన్ని రకాల సహాయ సహకారాలు అందిస్తూ బాధ్యతగా కార్యకర్తల సంక్షేమ మే ధ్యేయంగా పనిచేస్తున్నటువంటి వ్యక్తి నారా లోకేష్ అని అన్నారు. ఈరోజు కోటి మంది పైగా సభ్యత్వంతో తెలుగుదేశం పార్టీని పెద్ద కుటుంబం గా చేసినటువంటి వ్యక్తి లోకేష్ అని అన్నారు. తెలుగుదేశం పార్టీ ప్రతిష్టకు కార్యకర్తల సంక్షేమానికి నిరంతరము కృషి చేస్తున్న వ్యక్తి నారా లోకేష్ ని అందరం అభినందించాలన్నారు. లోకేష్ భవిష్యత్తులో ఎన్నో పదవులు చేపట్టాలని ఈ రాష్ట్రానికి సేవ చేసే విధంగా ఉండాలని అన్నారు. మండల టీడీపీ అధ్యక్షుడు ఆనాల ఆదినారాయనరావు , కార్యదర్శి ఆల్తి సత్యనారాయణ , ఎఎంసి మాజీ చైర్మన్ పోలిశెట్టి చంటి ,మాజీ ఎంపిపి కేతా సత్యనారాయణ , బోడపాటి సూర్యచంద్రరావు , పుప్పాల అర్జునరావు , కొరిపల్లి హరి, కాసాగాన హనుమంతరావు ,ఏడుకొండలు కూటమి నాయకులు ,ప్రజలు ,పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## ఎంపీ మహేష్ కుమార్ ఆధ్వర్యంలో
### ఘనంగా నారా లోకేష్ జన్మదిన వేడుకలు.

లింగపాలెం జనవరి 23 ప్రభాతవార్త : తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి, మంత్రి నారా లోకేష్ జన్మదిన వేడుకలు ఏలూరు ఎంపీ పుట్టా మహేష్ కుమార్ ఆధ్వర్యంలో గురువారం ఘనంగా నిర్వహించారు. ఎంపీ మహేష్ కుమార్ ఆదేశాల మేరకు యువనేత నారా లోకేష్ పుట్టినరోజు సందర్భంగా కూటమి నాయకులు, ఎంపీ కార్యాలయం సిబ్బంది మొదట ప్రభుత్వ సర్వజన ఆస్పత్రిలో రోగులు, సిబ్బందికి పండ్లు పంపిణీ చేశారు. అనంతరం కైకలూరు రోడ్డులోని ప్రేమాలయం వృద్ధాశ్రమంలో వృద్ధుల సమక్షంలో కూటమి నాయకులు కేక్ కట్ చేసి, మిఠాయిలు పంపిణీ చేశారు. అనంతరం ప్రేమాలయంలోని వృద్ధులకు భోజన వసతి కల్పించారు. నాయకులు, ఎంపీ కార్యాలయం సిబ్బంది వృద్ధులకు దగ్గరుండి భోజనం వడ్డించారు. కార్యక్రమంలో నాయకులు నందిగం సీతారామ్ తిలక్ ( బాబి), కాట్రు బాలకృష్ణ (బాలు),



వీర్ల ప్రతాప్, ఆలూరి రమేష్, మన్నె అశోక్ గజపతి రాజు, కిలారపు జగదీష్, శాఖమూడి మహేష్, తదితరులు పాల్గొన్నారు

## ధర్మాజీ గూడెంలో యువగలం రథసారథి నారా లోకేష్ జన్మదిన వేడుకలు

లింగపాలెం జనవరి 23 ప్రభాతవార్త : యువగళం రథసారథి నవ్యాంధ్ర బాట సారథి మంగళగిరి శాసనసభ్యులు మరియు ఐటీ శాఖ మంత్రివర్యులు శ్రీ నారా లోకేష్ అన్నకు ధర్మాజీ గూడెం కోటమి నాయకులు శుభాకాంక్షలు తెలిపి సాయిబాబా గుడి లో పూజలు నిర్వహించి కేక్ ను కట్ చేశారు ఈ కార్యక్రమంలో లింగపాలెం టిడిపి పార్టీ అధ్యక్షులు గరిమళ్ళ. చలపతిరావు. గ్రామ పార్టీ అధ్యక్షులు పాతూరి శ్రీనివాసరావు. నీటి సంఘం అధ్యక్షులు. మోరంపూడి ప్రసాద్. లింగపాలెం మండల తెలుగు యువత అధ్యక్షులు గారపాటి సాయి. చెరువుగట్టు రామ్మోహన్రావు. నిమ్మగడ్డ. సుధా. పల్లి శ్రీను. మాజీ ఎంపీటీసీ.



భూపతి.సాంబశివరావు. గజ్జ వెంకటేశ్వరరావు నాయకులు కార్యకర్తలు అభిమానులు పాల్గొన్నారు

## మల్లవల్లిని పరామర్శించిన మంత్రి కొలుసు.





ఆగిరిపల్లి జనవరి 23 ప్రభాతవార్త :ఆగిరిపల్లి తెలుగుదేశం మండల అధ్యక్షుడు మల్లవల్లి కోటేశ్వరరావు ఇటీవల అనారోగ్యం కారణంగా ఆసుపత్రిలో వైద్య చికిత్సలు చేయించుకోవడం జరిగింది. గురువారం గృహ నిర్మాణ పౌరు సంబంధాల శాఖ మాత్యులు కొలుసు పార్థసారథి కోటేశ్వరరావు ని పరామర్శించి ఆయన ఆరోగ్య వివరాలు అడిగి తెలుసుకున్నారు. అనంతరం పెన్నమరెడ్డిపల్లి టిడిపి గ్రామ అధ్యక్షులు కొంపటి కోటేశ్వరరావు భార్య సుజాత ఇటీవల అనారోగ్యంతో మరణించగా మంత్రి పార్థసారథి వారి స్వగృహాన్ని చేరుకొని ఆమె చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు కుటుంబ సభ్యులు పరామర్శించడం జరిగింది. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ బీసీ సెల్ అధ్యక్షులు ఆరేపల్లి శ్రీనివాసరావు ఆగిరిపల్లి టౌన్ అధ్యక్షులు పామర్తి నరసయ్య దేశం నాయకులు చౌటుపల్లి విక్టర్ బాబు బండారు నాగరాజు శ్రావణ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా లోకేష్ పుట్టినరోజు వేడుకలు.



ఆగిరిపల్లి జనవరి 23 ప్రభాతవార్త. విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ పుట్టినరోజు సందర్భంగా గురువారం నూగొండపల్లి గ్రామంలో పుట్టినరో జు వేడుకలు ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా మంత్రివర్యులు కొలుసు పార్థ సారథి ఆర్థిక సహకారంతో వికలాంగుడు అయినటువంటి బొగ్గవరపు కుటుంబరావు కు మూడు చక్రాల సైకిల్ ను అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలోగ్రామ పార్టీ అధ్యక్షులు మట్టా వేణు గ్రామ మాజీ సర్పంచ్ మోర్ల నాగరాజు , మండల పార్టీ అధ్యక్షులు మల్లవల్లి కోటేశ్వరరావు గ్రామ పార్టీ నాయకులు కార్యకర్తలు అభిమానులు పాల్గొన్నారు.

## ఘనంగా నారా లోకేష్ జన్మదిన వేడుకలు

ఏలూరుటౌన్ , జనవరి 23, ప్రభాత వార్త : తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి, మంత్రి నారా లోకేష్ జన్మదిన వేడుకలు ఏలూరు ఎంపీ పుట్టా మహేష్ కుమార్ ఆధ్వర్యంలో గురువారం ఘనంగా నిర్వహించారు. ఎంపీ మహేష్ కుమార్ ఆదేశాల మేరకు యువనేత నారా లోకేష్ పుట్టినరోజు సందర్భంగా కూటమి నాయకులు, ఎంపీ కార్యాలయం సిబ్బంది మొదట ప్రభుత్వ సర్వజన ఆస్పత్రిలో రోగులు, సిబ్బందికి పండ్లు పంపిణీ చేశారు. అనంతరం కైకలూరు రోడ్డులోని ప్రేమాలయం వృద్ధాశ్రమంలో వృద్ధుల సమక్షంలో కూటమి నాయకులు కేక్ కట్ చేసి, మిఠాయిలు పంపిణీ చేశారు. అనంతరం ప్రేమాలయంలోని వృద్ధులకు భోజన వసతి కల్పించారు. నాయకులు, ఎంపీ కార్యాలయం సిబ్బంది వృద్ధులకు దగ్గరుండి భోజనం వడ్డించారు. కార్యక్రమంలో నాయకులు నందిగం సీతారామ్ తిలక్ ( బాబి), కాట్రు



బాలకృష్ణ (బాలు), వీర్ల ప్రతాప్, ఆలూరి రమేష్, మన్నె అశోక్ గజపతి రాజు, కిలారపు జగదీష్, శాఖమూడి మహేష్, తదితరులు పాల్గున్నారు.

## డాక్టర్లు వర్మ, నరేష్ లకు సత్కారం

భీమవరం జనవరి 23 ప్రభాతవార్త :అభిమానుల సంఘాలు చేస్తున్న సమాజ సేవా కార్యక్రమాలు స్ఫూర్తిదాయకమని ప్రముఖ వైద్యులు పీఆర్కే వర్మ, నరేష్ అన్నారు. చిరంజీవి, ప్రభాస్, బాలకృష్ణ, శోభన్ బాబు, కృష్ణంరాజు, కృష్ణ తదితర అభిమాన సంఘాల ఆధ్వర్యంలో భీమవరం జెపి రోడ్డులో కనకరాజు సూరి, వైద్యులు వర్మ, నరేష్ లను సత్కరించారు. ఈనెల 20న ఉచిత మెగా షుగర్ వ్యాది మెడికల్ క్యాంప్ లో విశేష సేవలందించిన వారిని సత్కరించారు.



## వశిష్ట గోదావరి పెరుగులంక భూములు పేదలకు పంచాలి: సిపిఎం

పోడూరు(ఆచంట ),జనవరి-23, ప్రభాతవార్త: పెనుగొండ మండలం సిద్ధాంతం గోదావరి మధ్యలంక వెంబడి పెరిగిన సుమారు 200 ఎకరాలు పేదలకు పంచాలని సిపిఎం పార్టీ డిమాండ్ చేసింది. గురువారం సిపిఎం పార్టీ జిల్లా నాయకత్వం ఆధ్వర్యంలో మండల బృందం గోదావరి పరివాహక ప్రాంతంలోని లంక భూములలో పర్యటించింది. ఈ సందర్భంగా సిపిఎం పార్టీ జిల్లా సెక్రటేరియట్ సభ్యులు కే గోపాలన్ మాట్లాడుతూ గత 30 సంవత్సరాలుగా పెరుగు లంక భూములను పంచాలని డిమాండ్ చేస్తున్నా ప్రభుత్వం పట్టించుకున్న సందర్భం లేదని విమర్శించారు. సిద్ధాంతం గ్రామంలో వందలాది నిరుపేద కుటుంబాలకు కాయ కష్టం తప్ప సెంటు సాగు భూమి లేని దుస్థితి ఉందన్నారు. ఇటీవల తూర్పుగోదావరి జిల్లా నుండి పల్లెపాలెం గ్రామానికి చెందిన కొందరు రైతులు సుమారు 50 ఎకరాలు లంక భూమి ఆక్రమించుకుని సాగు చేస్తున్నారు. ఇప్పటికే సుమారు 400



ఎకరాలు పట్టా సాగుదారులు ఉంటున్న భూముల వెంబడి ఉన్న 200 ఎకరాలను పేదలకు పంచడం ద్వారా వారికి పెద్ద ఎత్తున ఉపాధి కల్పించాలని సిపిఎం డిమాండు చేస్తున్నది. ఈ కార్యక్రమంలో సిపిఎం పార్టీ జిల్లా కమిటీ సభ్యులు ఎస్ వెంకటేశ్వరరావు, మండల కార్యదర్శి షేక్ పాదుషా, మండల కమిటీ సభ్యులు కప్పల రత్నరాజు, ఆవుల శ్రీనివాసరావు, గుమ్మడి భాను తదితరులు పాల్గొన్నారు.

## భీమవరం టిడిపి ఆధ్వర్యంలో లోకేష్ జన్మదిన వేడుక

భీమవరం జనవరి 23 ప్రభాతవార్త :ఏపీ ఐటి,మానవవరుల శాఖ మంత్రి వర్యులు టిడిపి ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ జన్మదిన వేడుకను భీమవరం నియోజకవర్గ తెలుగుదేశంపార్టీ కార్యాలయంలో ఘనంగా నిర్వహించారు.పట్టణ మండల కమిటీల అధ్యక్ష కార్యదర్శులు,తెలుగు యువత నాయకులు టిడిపి రాష్ట్ర పోలిట్ బ్యూరో సభ్యురాలు నియోజకవర్గ ఇన్చార్జి తోట సీతారామలక్ష్మి కేక్ కట్ చేసిన అనంతరం లోకేష్ కు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఈసందర్భంగా నియోజవర్గ ఇన్చార్జి తోట సీతారామలక్ష్మి మాట్లాడుతూ టిడిపి కార్యకర్తలను కంటికి రెప్పలా కాపాడుకుంటూవచారన్నారు. టిడిపి రాష్ట్ర కార్యదర్శులు కోళ్ల నాగేశ్వరరావు వేంద్ర శ్రీనివాస్ మాట్లాడుతూ ఏపీ అభివృద్దే లక్ష్యంగా దావోస్ దేశంలో పర్యటిస్తూ పారిశ్రామికవేత్తలను ఆంధ్ర వైపు తీసుకొచ్చే విధంగా కృషి చేస్తున్న లోకేష్ కు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం రాయలంలోని రెడ్ క్రాస్ సొసైటీ బ్లడ్ బ్యాంకులో తెలుగు యువత నాయకులు రక్తదానం చేశారు.

**తోట కుటుంబానికి తెదేపా శాశ్వత సభ్యత్వం :** తెలుగుదేశం పార్టీ రాష్ట్ర పోలిట్ బ్యూరో సభ్యురాలు భీమవరం నియోజకవర్గ ఇన్చార్జి తోట సీతారామలక్ష్మి వారి కుమారుడు తోట జగదీష్ కుమారుడు తోట మౌర్య ముగ్గురు మరియు బొంబే స్వీట్స్ పోత్తూరీ బాపిరాజు ఒక్కొక్కరు లక్ష రూపాయలు చెల్లించి తెదేపా శాశ్వత సభ్యత్వాన్ని స్వీకరించారు. వారికి టిడిపి రాష్ట్ర కార్యదర్శులు కోళ్ల నాగేశ్వరరావు వేంద్ర శ్రీనివాస్ రసీదులు అందజేశారు. ఈసందర్భంగా తోట సీతారామలక్ష్మీ మాట్లాడుతూ తెలుగుదేశం పార్టీ కార్యకర్తల సంక్షేమానికి కృషి చేస్తున్న నారా చంద్రబాబు లోకేష్ పిలుపుమేరకు తెలుగుదేశం పార్టీ శాశ్వత సభ్యత్వాన్ని లోకేష్ పుట్టినరోజు సందర్భంగామా కుటుంబ సభ్యులము తీసుకున్నామని భవిష్యత్తులో నాకుమారుడు జగదీష్ నామనవడు మౌర్య తెలుగుదేశంపార్టీ బలోపేతానికి కృషి చేస్తారని తెలిపారు.



## చింతలపూడిలో నారా లోకేష్ పుట్టినరోజు వేడుకలు.

చింతలపూడి ప్రభాత వార్త: ఆంధ్రప్రదేశ్ విద్యాశాఖ మంత్రివర్యులు నారా లోకేష్ పుట్టినరోజు సందర్భంగా చింతలపూడి పట్టణంలోని లోకేష్ పుట్టినరోజు వేడుకలు ఘనంగా నిర్వహించారు. ముందుగా సాయిబాబా గుడిలో నారా లోకేష్ పేరు మీద ప్రత్యేకమైన పూజలు నిర్వహించారు అనంతరం నందమూరి తారక రామారావు విగ్రహం దగ్గర కూటమి నాయకులతో కలిసి కేక్ కటింగ్ చేసి లోకేష్ బాబుకు శుభాకాంక్షలు తెలిపిన చింతలపూడి ఎమ్మెల్యే సొంగా రోషన్ కుమార్



## నేతాజీ సుభాష్ చంద్రబోస్ 128వ జయంతి వేడుకలు

చింతలపూడి... ప్రభాత వార్త: స్థానిక ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ప్రిన్సిపాల్ డాక్టర్.పి. శ్రీనివాసరావు అధ్యక్షతన చరిత్ర విభాగం వారు అధిపతి డాక్టర్. సంతోషరావు ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపాల్ మాట్లాడుతూ, భారత స్వాతంత్ర్య ఉద్యమంలో అతివాదా విధానాలతో భారత స్వాతంత్ర్యం కొరకు అలుపెరగని పోరాటం చేసి, అజాద్ హింద్ ఫౌజ్ ద్వారా అంగ్లేయులకు భారతదేశం నుండి తరిమివేయడానికి పోరాటం చేసి, మరణించిన భారతమాట ముద్దుబిడ్డ నేతాజీ సుభాష్ చంద్రబోస్ అని కొనియాడారు. అదేవిధముగా చరిత్ర అధ్యాపకులు డాక్టర్ సంతోషరావు మాట్లాడుతూ ఆంగ్ల పాలనా నుండి భారతదేశాన్ని విముక్తి చెయ్యడానికి అంగ్లేయులకు శత్రువులైన హిట్లర్, ముస్సోలిని మొదలగు వారితో చేతులుకలిపి వారి సహాయంతో ఉద్యమాన్ని కొనసాగించాలని తలచాడు. ఈ సందర్భంగా హిట్లర్ ని కూడా కలవడం జరిగింది. ఇందులో భాగముగా మణిపూర్ లోని ఇంపాల్ వరకు బోస్ ఆక్రమించడం



జరిగింది. ప్రతికూల పరిస్థితుల కారణం చేత, వెనుదిరగవలసి వచ్చింది. ఆ తరువాత 1945 ఆగష్టు 18 న నేటి తైవాన్ లో విమాన ప్రమాదం లో మరణించాడని ఒక ఊహ, కానీ ఈ సంఘటనపై మూడు కమిషన్ లు నియమించిన అసలు విషయం ఇప్పటికి తెలియదు. ఈ కార్యక్రమం లో కళాశాల వైస్ ప్రిన్సిపాల్ నరేంద్ర కుమార్, దేవానందం కోఆర్డినేటర్ హసీమ బి. శ్రీనివాసరావు పోలయ్య జి. శ్రీనివాస్ మౌనిక సరస్వతి విన్నీతేజ లవకుశ రాజబాబు సురేష్ అచ్చిబాబు సుబ్బారావు మరియు విద్యార్థిని విద్యార్థులు ఈ కార్యక్రమం లో పాల్గొని విజయవంతం చేసారు.





నరసాపురంలో మంత్రి తెలుగుదేశం పార్టీ జాతీయ కార్యదర్శి లోకేష్ పుట్టినరోజు సందర్భంగా పార్టీ కార్యాలయంలో పొత్తూరి రామరాజు నాయకత్వంలో పలు సేవా కార్యక్రమాలు నిర్వహించారు. భారీ కేక్ కట్ చేశారు.
ప్రభాతవార్త నరసాపురం

## ఘనంగా నారా లోకేష్ జన్మదిన వేడుకలు



పోడూరు(పెనుగొండ ), జనవరి-23, ప్రభాతవార్త: మండల కేంద్రం పెనుగొండలో రాష్ట్రమంత్రి నారా లోకేష్ జన్మదిన వేడుకలు గురువారం తెలుగు దేశం పార్టీ కార్యాలయంలో ఆ పార్టీ శ్రేణులు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పెనుగొండ సర్పంచ్ నక్కా శ్యామల సొని, పెనుగొండ టీడీపీ నాయకులు కటికి రెడ్డి నానాజీ, వేంద్ర రాము, రొక్కాల సురేష్, కౌరు శ్రీను, వేంద్ర మురళి, చింతలపూడి రాంబాబు, నూలి గణేష్, తుమ్మలపల్లి రవి, మల్లుల అప్పారావు, పెచ్చెట్టి నాగరాజు, షేక్ సుజీయాయుద్ధిన్ షేక్, బాబ్జి, చీకట్ల స్టాలిన్, పలివెల జాకొబ్ తదితరులు పాల్గొన్నారు.

## నేషనల్ హ్యాండ్ రైటింగ్-డే



పోడూరు(పాలకొల్లు ),జనవరి-23, ప్రభాతవార్త: పాలకొల్లు యునైటెడ్ కాపు సర్వీస్ క్లబ్ ఆధ్వర్యంలో గవర్నర్ మండటరీ ప్రోగ్రామ్ లో భాగంగా స్థానిక దీప్తి స్కూల్ నందు నేషనల్ హ్యాండ్ రైటింగ్-డే గురువారం ఘనంగా జరిగింది. ముఖ్య అతిథులుగా హోజరైనా ఇంటర్నేషనల్ డైరెక్టర్ డా.ముచ్చర్ల సంజయ్, గవర్నర్ పెనుమాక రామోహనరావు విజేతలకు బహుమతులు అందచేశారు. ఈ కార్యక్రమంలో క్లబ్ అధ్యక్ష కార్యదర్శులు జక్కంపూడి మదన్, వేరుకొండ దుర్గాప్రసాద్, కానూరి ప్రభాకర్, రావూరి అప్పారావు, గాదె ఆంజనేయులు, పస్యావుల రవి, మంగిన సాయి, కర్రా నరసింహ రావు, లంకలపల్లి ఖగరాజు తదితరులు పాల్గొన్నారు.

## సేవాతత్పారులను అభినందించిన శ్యామలాదేవి

భీమవరం జనవరి 23 ప్రభాతవార్త : ఈనెల 20న జరిగిన ఉచిత మెగా షుగర్ వ్యాది మెడికల్ క్యాంప్ లో అభిమానులు అందించిన సేవాలు అద్వితీయమని కేంద్ర మాజీ మంత్రి కృష్ణంరాజు సతీమణి శ్యామలాదేవి, కేంద్ర సహాయ మంత్రి శ్రీనివాస వర్మ సతీమణి వెంకటేశ్వరి దేవి, లండన్ వైద్యులు డా వేణు అన్నారు. ప్రముఖ వైద్యులు పీఆర్కే వర్మ, రాష్ట్ర క్షత్రియ కార్పొరేషన్ చైర్మన్ వేగేశ్న కనకరాజు సూరి పర్యవేక్షణలో గత 20 రోజులుగా ఉచిత మెగా మెడికల్ క్యాంప్ కు సహకరించి ఎంతో కృషి చేసిన ప్రభాస్ జిల్లా ప్యాన్స్ అధ్యక్షులు ఉండి వాసుని, చిరంజీవి ప్యాన్స్ పట్టణ అధ్యక్షుడు చల్లా రాముని శ్యామలాదేవి ప్రత్యేకంగా అభినందించి ప్రశంసా పత్రాలను అందించారు.





## పాలకొల్లులో ఘనంగా జరిగిన నారా లోకేష్ పుట్టినరోజు వేడుకలు

## రక్తదాన శిబిరం దివ్యాంగులు, వృద్ధులు,
### నిరుపేదలకు బియ్యం, దుస్తులు పంపిణీ.



పాలకొల్లు: ప్రభాతవార్త : పాలకొల్లులో గురువారం రాష్ట్ర మంత్రి, టిడిపి జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ పుట్టినరోజు వేడుకలు ఘనంగా నిర్వహించారు. మంత్రి నిమ్మల రామానాయుడు తన తండ్రి పేరిట ధర్మారావు ఫౌండేషన్ ఆధ్వర్యంలో జరిపిన ఈ వేడుకల్లో రక్తదాన శిబిరంతోపాటు దివ్యాంగులు, వృద్ధులకు బియ్యం, దుప్పట్లను పంపిణీ చేశారు. స్థానిక క్లాత్ యారన్ మర్చంట్స్ అసోసియేషన్ భవనంలో జరిగిన ఈ కార్యక్రమంలో నియోజక వర్గానికిచెందిన టిడిపి, జనసేన, బిజెపి కూటమి నాయకులు పాల్గొన్నారు. ముందుగా 104 వ రక్తదాన శిబిరంలో యువకులు రక్తదానం ఇచ్చారు. దివ్యాంగులు, వృద్ధులకు నాయకులుగండేటి వెంకటేశ్వరరావు, పెచ్చెట్టి బాబు,కోడి విజయభాస్కర్, గొట్టుముక్కల సూర్యనారాయణ రాజు, మామిడి శెట్టి పెద్దిరాజు, బొనం చిన్నబాబు, ఉన్నమట్ల కమర్థి, పొట్నూరి శ్రీనివాస్, పీతల శ్రీనివాస్, పాముల రజిని కుమార్, బొప్పన హరి కిషోర్ , కడలి గోపి,సెడగం సురేంద్ర, తులా రామలింగేశ్వరరావు, మందాది అవినాష్, కొండేటి నరేష్, మేడిశెట్టి కేశవ, దీప్తి అప్పారావు, ముప్పిరి సత్యనారాయణ, ఇంటి శ్రీరాముడు తదితరుల చేతుల మీదగా అందజేశారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ మంత్రి రామానాయుడు ఆధ్వర్యంలో ధర్మారావు ఫౌండేషన్ ద్వారా దివ్యాంగులు, వృద్ధులను ఆదుకునేలా సేవా కార్యక్రమాలు జరపడం అభినందనీయమన్నారు. మంత్రి రామానాయుడు స్వగ్రామైన ఆగర్తిపాలెం గ్రామంలోను వృద్ధులు, వితంతువులకు బియ్యం , దుస్తులు అందజేశారు. లోకేష్ పుట్టినరోజు సందర్భంగా మంత్రి రామానాయుడు మాట్లాడుతూ 90 రోజుల్లో కోటి తెలుగుదేశం పార్టీ సభ్యత్వాలు సాధించి దేశంలోనే పార్టీ గుర్తింపు పొందిందంటే నారా లోకేష్ ఘనత అన్నారు. గతంలో జరిగిన రాక్షస, నియంతృత్వ, నిరంకుశ ఆటంకాలు, అవరోధాలు అక్రమ కేసులను ఎదుర్కొంటూ లోకేష్ సుదీర్ఘ 3132 కిలోమీటర్లు జరిపిన యువగళం పాదయాత్ర ప్రతి ఒక్కరిలో స్ఫూర్తినింపిందని అన్నారు. ఎన్టీఆర్ మనవడిగా, చంద్రబాబు కుమారునిగా, బాలకృష్ణ అల్లుడుగా కాకుండా యూఎస్ఏ స్టాన్ఫోర్డ్ యూనివర్శిటీలో చదివిన ఉన్నత విద్యావంతునిగా రాజకీయాల్లో స్వశక్తితో రాణిస్తున్న వ్యక్తి నారా లోకేష్ అని అన్నారు. టిడిపి కార్యకర్తలకు అండగా సభ్యత్వ నమోదు తో రూ 5 లక్షల ప్రమాద బీమా కల్పించిన ఘనత లోకేష్ కే దక్కిందన్నారు. యువతకు స్ఫూర్తిగా నిలిచిన యువ నాయకులు నారా లోకేష్ అని టిడిపి జాతీయ ప్రధాన కార్యదర్శిగా ఒక వైపు పార్టీని బలోపేతం చేస్తూ, కార్యకర్తల సంక్షేమానికి పెద్ద పీట వేస్తున్నారని అన్నారు. మరోవైపు ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఐటీ మరియు మానవ వనరుల శాఖ మంత్రిగా రాష్ట్ర సర్వతో ముఖాభివృద్ధి కోసం ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయకత్వములో విశేష కృషి చేస్తున్న నారా లోకేష్ కి హృదయ పూర్వక జన్మదిన శుభాకాంక్షలు తెలియ చేస్తున్నామని అన్నారు. డీఎస్సీ ద్వారా 16,500 పోస్టులకు నోటిఫికేషన్ జారీ చేసి వచ్చే విద్యా సంవత్సరంలోపుగా ఉపాధ్యాయులు నియమిస్తామన్నారు. రానున్న ఐదు సంవత్సరాలలో 20 లక్షల ఉద్యోగాలను యువతకు కల్పిస్తామన్నారు. రాష్ట్రంలో లక్షలాది మంది విద్యార్థులకు, యువత భవిష్యత్తుకు బంగారు బాటలు వేయడం కోసం నారా లోకేష్ విశేష కృషి చేస్తున్నారని తెలిపారు. ఆ భగవంతుడు వారికి అన్నింటా ఆశీస్సులు అందించాలని కోరుకుంటున్నానని మంత్రి అన్నారు.



# 'సంక్రాంతికి వస్తున్నాం' విక్టరీ నా కెరీర్‌లో ఓ హిస్టరీ


డైరెక్టర్ అనిల్ రావిపూడి

ఈ పదేళ్ళు ప్రతి సినిమా ఒక వండర్ ఫుల్ ఎక్స్‌పీరియన్స్. ప్రతి హీరోతో ఒక అద్భుతమైన రిలేషన్. నేను ఏ జోనర్ సినిమా చేసిన ఆడియన్స్ గొప్పగా సపోర్ట్ చేశారు. ప్రతి సినిమాకి ఒకొక్క మెట్టు ఎక్కిస్తూ ఫైనల్‌గా ఈ పొంగల్‌కి సంక్రాంతికి వస్తున్నాంతో ఓ అద్భుతమైన విజయం ఇచ్చారు. సంక్రాంతికి వస్తున్నాం విక్టరీ నా కెరీర్‌లో ఓ హిస్టరీ అన్నారు బ్లాక్ బస్టర్ డైరెక్టర్ అనిల్ రావిపూడి. దర్శకుడిగా ఆయన జర్నీకి జనవరి 23తో పదేళ్ళు. ఈ సందర్భంగా విలేకరుల సమవేశంలో ముచ్చటించారు అనిల్ రావిపూడి.

**దర్శకుడిగా ఈ పదేళ్ళ జర్నీ ఎలా అనిపించింది? ఎలాంటి హైస్, లోస్ చూశారు?**

లక్కీగా ఆడియన్స్ సపోర్ట్‌తో అన్నీ హైసే చూశాను. ఈ పదేళ్ళలో చేసిన ప్రతి సినిమా ఒక ఎక్స్‌పీరియన్స్. నేను ఏ జోనర్ సినిమా చేసిన ఆడియన్స్ గొప్పగా సపోర్ట్ చేశారు. ప్రతి సినిమాకి ఒకొక్క మెట్టు ఎక్కిస్తూ ఫైనల్‌గా ఈపొంగల్‌కి సంక్రాంతికి వస్తున్నాంతో అద్భుతమైన విజయం ఇచ్చారు. ప్రేక్షకులకు హృదయపూర్వక కృతజ్ఞతలు.

**మీరు కెరీర్ మొదలుపెట్టినప్పుడు అనుకున్న గోల్‌కి రీచ్ అయ్యారా?**

డైరెక్టర్ కావడం నా డ్రీం. అది పటాస్‌తో తీరిపోయింది. ఇదంతా బోనస్‌గా భావిస్తున్నాను. నాకు లైఫ్ ఇచ్చింది ఆడియన్స్. వారికి పైసా వసూల్ ఎంటర్ టైన్మెంట్ ఇవ్వడమే నా టార్గెట్. అదే చేసుకుంటూ వస్తున్నాను.

**పదేళ్ళ కెరీర్‌లో ఏం సంపాదించగలిగారు?**

నా సినిమాని చూస్తూ సపోర్ట్ చేస్తున్న ఆడియన్స్ ప్రేమ. ఈ పదేళ్ళుగా నాకు వచ్చిన ఆస్తి అదే. దీన్ని సినిమా సినిమాకి పెంచుకుంటూ వెళ్తున్నా. సంక్రాంతికి వస్తున్నాంతో నా ఆస్తి విలువేంటో ఆడియన్స్ మళ్ళీ చూపించారు. ఆడియన్స్ ప్రేమ పరంగా నేను మల్టీ మిలీనియర్‌ని (నవ్వుతూ).

**సంక్రాంతికి వస్తున్నాం కథ రాసుకున్నప్పుడే ఇంత పెద్ద విజయాన్ని ఊహించారా?**

ఎఫ్ 2 లాంటి మంచి ఎంటర్ టైనర్ తీద్దామని అనుకున్నాను. ఎఫ్ 2 లా ఆడితే చాలు అనుకున్నా, ఇది మా అంచనాలుకు మించి ఆడుతోంది. ఎనిమిదో రోజు కూడా సినిమా ఫిగర్స్, రెవెన్యు షాకింగ్‌గా వుంది. ఇది చాలా సర్ ప్రైజింగ్‌గా వుంది. ఫైనల్ నంబర్ కూడా అందరూ సర్‌ప్రైజ్ అయ్యే నంబర్ ఉండబోతోంది.

# 'డాకు మహారాజ్' విజయోత్సవం

వరుస ఘన విజయాలతో దూసుకుపోతున్న గాడ్ ఆఫ్ మాసెస్ నందమూరి బాలకృష్ణ, ఈ సంక్రాంతికి డాకు మహారాజ్ చిత్రంతో మరో భారీ విజయాన్ని సొంతం చేసుకున్నారు. బ్లాక్ బస్టర్ దర్శకుడు బాబీ కొల్లి ఈ చిత్రానికి దర్శకత్వం వహించారు. శ్రీకర స్టూడియోస్ సమర్పణలో సితార ఎంటర్‌టైన్‌మెంట్స్, ఫార్చ్యూన్ ఫోర్ సినిమాస్ పతాకాలపై సూర్యదేవర నాగ వంశీ, సాయి సౌజన్య భారీ బడ్జెట్‌తో డాకు మహారాజ్‌ను నిర్మించారు. తమన్ సంగీతం అందించిన ఈ చిత్రంలో బాబీ డియోల్, ప్రగ్యా జైస్వాల్, శ్రద్ధా శ్రీనాథ్, ఊర్వశి రౌతేలా కీలక పాత్రలు పోషించారు.



డాకు మహారాజ్ చిత్రం సంక్రాంతి కానుకగా జనవరి 12న ప్రపంచ వ్యాప్తంగా భారీస్థాయిలో విడుదలైంది. అన్ని వర్గాల ప్రేక్షకులను మెప్పిస్తూ సంచలన వసూళ్ల సాధిస్తున్న ఈ సినిమా బాలకృష్ణ కెరీర్‌లోనే అతిపెద్ద విజయంగా నిలిచింది. ఈ నేపథ్యంలో అనంతపురములో అభిమానుల సమక్షంలో డాకు మహారాజ్ విజయోత్సవ వేడుకను వైభవంగా నిర్వహించిన చిత్ర బృందం, ఇంతటి విజయాన్ని అందించిన ప్రేక్షకులకు కృతజ్ఞతలు తెలిపింది. ఈ వేడుకలో బాలకృష్ణ స్వయంగా గణ గణ గణ ఆంధ్ర తెలంగాణ పాటను పాడి అభిమానుల్లో ఉత్సాహం నింపడం ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. విజయోత్సవ వేడుకలో గాడ్ ఆఫ్ మాసెస్ నందమూరి బాలకృష్ణ మాట్లాడుతూ, దేశానికి ఒక రాష్ట్రపతిని ఇచ్చింది రాయలసీమ. అభివక్త ఆంధ్రప్రదేశ్‌కి ఆరు ముఖ్యమంత్రులను ఇచ్చింది రాయలసీమ. తెలుగుజాతి కోసం పిడికిలి బిగించిన ఒక మహనీయుడిని గుండెల్లో పెట్టుకుంది రాయలసీమ. ఇది రాయలసీమ కాదు రాయల్ సీమ. డాకు మహారాజ్ చిత్రానికి ఇంతటి విజయాన్ని అందించిన అభిమానులకు, ప్రేక్షకులకు నా హృదయపూర్వక ధన్యవాదాలు. ప్రతి సినిమాకి ఏదో కొత్తగా చూపించాలనే ఉద్దేశంతో ఎంతో రీసెర్చ్ చేస్తుంటాము. డాకు మహారాజ్ కోసం కూడా ఎంతో రీసెర్చ్ చేశాము. ఆదిత్య 369లో నేను పోషించిన కృష్ణదేవరాయ పాత్ర ప్రేక్షకుల హృదయాల్లో చిరస్థాయిగా నిలిచిపోయింది. అలాంటి గుర్తుండి పోయే పాత్రలు చేయాలనే ఆలోచన నుంచి డాకు మహారాజ్ పాత్ర పుట్టింది. కోవిడ్ సమయంలో సాహసించి అఖండ సినిమాను విడుదల చేశాము. ఆ సినిమా అఖండ విజయం సాధించింది. ఆ తర్వాత వీరసింహారెడ్డి, భగవంత్ కేసరి, ఇప్పుడు డాకు మహారాజ్‌గా ప్రేక్షకుల ముందుకు వచ్చాను. ఈ సినిమాలు అభిమానులకు నచ్చడమే కాకుండా.. డిస్ట్రిబ్యూటర్లు, ఎగ్జిబిటర్లు అందరూ సంతోషంగా ఉండేలా చేశాయి. నా తండ్రి, గురువు, దైవం నందమూరి తారక రామారావు నాకు అభిమానుల రూపంలో ఇంతటి కుటుంబాన్ని ఇచ్చారు. ఆయన బిడ్డగా పుట్టడం నా జన్మజన్మల పుణ్యఫలం. నేను సినిమా కలెక్షన్స్ గురించి పట్టించుకోను. నా అభిమానులే నా ప్రచార కర్తలు. వాళ్లకు తెలుసు.. నా రికార్డు లన్నీ ఒరిజినల్ అని, నాకలెక్షన్స్ అన్నీ ఒరిజినల్ అని, నా అవార్డ్స్ అన్నీ ఒరిజినల్ అని, నా రివార్డ్స్ అన్నీ ఒరిజినల్ అని.

# మన్మథుడు బ్యూటీ అన్షు అంబానీ..



అన్షు అంబానీ.. ఈ మధ్యకాలంలో బాగా ఫేమస్ అయినాపేరు. మజాకా ఈవెంట్‌లో ఈ చిన్నదాని పైనే డైరెక్టర్ త్రినాథరావు నక్కిన అనుచిత కామెంట్స్ చేశాడు. మన్మథుడు హిట్ తరువాత రాఘవేంద్ర, మిస్సమ్మ లాంటి సినిమాల్లో నటించింది. అవేమి ఆమెకు పేరు తీసుకురాలేదు. ఇక ఈ సినిమాల తరువాత ఇండస్ట్రీకి దూరమైంది అన్షు. సచిన్ సాగ్గర్ అనే బిజినెస్ మ్యాన్‌ను పెళ్ళాడి విదేశాలకు వెళ్ళిపోయింది. ఇక మన్మథుడు రీ రిలీజ్ సమయంలో అమ్మడు సోషల్ మీడియా ద్వారా మళ్లీ అందరి ముందుకు వచ్చింది. దీంతో ఆమె రీఎంట్రీ ఇవ్వాలని అభిమానులు కోరుకున్నారు. అన్షు అప్పుడు ఎలా ఉందో.. ఇప్పుడు అలానే ఉంది. కాకపోతే బాగా బక్కచిక్కి జీరో సైజ్‌లో మారింది. మజాకా సినిమాతో రీఎంట్రీ ఇస్తున్న ఈ భామ నిత్యం హాట్ హాట్ ఫొటోస్‌తో అభిమానులను అలరిస్తుంది. తాజాగా బ్లాక్ కలర్ బాడీ కాన్ డ్రెస్‌లో అన్షు అదరగొట్టేసింది. అన్షు ఫొటోస్ నెట్టింట వైరల్‌గా మారాయి. అమ్మడి అందానికి ఫ్యాన్స్ ఫిదా అవుతున్నారు. కుర్ర హీరోయిన్స్ కూడా కుళ్లుకోనేలా ఉందని కామెంట్స్ పెడుతున్నారు.

# మృణాల్‌కి లక్కీ ఛాన్సే..

సీతారామంతో సూపర్ హిట్ అందుకున్న మృణాల్ ఠాకూర్ తెలుగులో ఊహించని క్రేజ్ సొంతం చేసుకుంది. సీతారామం తర్వాత వెంటనే హాయ్ నాన్న పడటం అది కూడా హిట్ అవ్వడంతో అమ్మడికి తిరుగు లేదని అనుకున్నారు. ఐతే థర్డ్ సినిమాగా చేసిన ఫ్యామిలీ స్టార్ షాక్ ఇవ్వడంతో కాస్త డల్ అయ్యింది. ఐతే మృణాల్ ఇటు టాలీవుడ్ లోనే కాదు బాలీవుడ్‌లో కూడా దూసుకెళ్తుంది. అక్కడ కూడా వరుస సినిమాలతో అదరగొట్టేస్తుంది. మృణాల్ ఠాకూర్ సౌత్ క్రేజ్‌ని బాలీవుడ్ మేకర్స్ కూడా వాడుకోవాలని ఫిక్స్ అయ్యారు. అందుకే ఆమెకు వెరైటీ పాత్రలు ఇస్తున్నారు. బాలీవుడ్‌లో తనకు సరైన పాత్రలు రావట్లేదని ఆ మధ్య ఓ ఇంటర్వ్యూలో చెప్పిన మృణాల్ ఇప్పుడు అక్కడ కూడా తనని గుర్తిస్తున్నందుకు సంతోషిస్తుంది. ఐతే లేటెస్ట్ ఆ అమ్మడి ఖాతాలో ఒక క్రేజీ సినిమా వచ్చి చేరింది. 2013 లో రాజమోళి డైరెక్షన్‌లో వచ్చిన మర్యాద రామన్న రీమేక్ గా బాలీవుడ్ లో సన్ ఆఫ్ సర్దార్ సినిమా వచ్చింది. ఆ సినిమాకు సీక్వెల్‌గా పార్ట్ 2 చేస్తున్నారు. సన్ ఆఫ్ సర్దార్ 2లో మృణాల్ ఠాకూర్‌కి ఛాన్స్ వచ్చింది. అజయ్ దేవగన్ నటిస్తున్న ఈ సినిమాలో అవకాశం రావడం పట్ల అమ్మడు సంతోష పడుతుంది. రాజమోళికి ఈ సన్ ఆఫ్ సర్దార్2కి ఏమాత్రం సంబంధం లేదు. ఐతే ఈ సీక్వెల్ మాత్రం ఆడియన్స్‌ని సర్ ప్రైజ్ చేస్తుందని అంటున్నారు మేకర్స్. ముఖ్యంగా మృణాల్‌కి ఇదొక మంచి అవకాశమని అంటున్నారు. తెలుగులో సీతారామం, హాయ్ నాన్న, ఫ్యామిలీ స్టార్ సినిమాల్లో తన అభినయంతో మెప్పించిన మృణాల్‌కి బాలీవుడ్ లో కూడా అలాంటి ఛాన్స్ వచ్చిందని అంటున్నారు. సన్ ఆఫ్ సర్దార్ 2లో ఆమెది కూడా మంచి పాత్ర అని.. సినిమాలో ఆమె సీన్స్ కూడా హైలెట్‌గా నిలుస్తాయని అంటున్నారు. సన్ ఆఫ్ సర్దార్ 2 తర్వాత మృణాల్ ఠాకూర్ కెరీర్ మళ్లీ జోష్ అందుకుంటుందని చెబుతున్నారు. మృణాల్ కూడా సౌత్ నార్త్ అనే తేడా లేకుండా తన దాకా వచ్చిన ప్రతి సినిమా చేస్తూ అలరిస్తుంది. మరి సన్ ఆఫ్ సర్దార్2 మృణాల్‌కి ఎలాంటి క్రేజ్ తెచ్చిపెడుతుందో చూడాలి. రాజమోళి రిఫరెన్స్ ఉన్న సినిమా సీక్వెల్ అనేయగానే మృణాల్ మరో ఆలోచన లేకుండా ఈ సినిమా చేసేందుకు ఓకే చెప్పిందని టాక్.




శ్రద్ధా శ్రీనాథ్ నయా లుక్

# మార్చి 27న 'వీర ధీర సూరన్ పార్ట్ 2'

చియాన్ విక్రమ్ యాక్షన్ ప్యాక్డ్ మూవీ వీర ధీర సూరన్ పార్ట్ 2 మేకర్స్ సినిమా రిలీజ్ డేట్‌ని అఫీషియల్‌గా అనౌన్స్ చేశారు. సక్సెస్ ఫుల్ డైరెక్టర్ ఎస్.యు. అరుణ్ కుమార్ దర్శకత్వం వహించిన ఈ చిత్రంలో చియాన్ విక్రమ్, ఎస్.జె. సూర్య, సూరజ్ వెంజరాముడు, దుషార విజయన్ వంటి అద్భుతమైన నటులు ఉన్నారు. జి.వి. ప్రకాష్ కుమార్ సంగీతం అందించిన ఈ చిత్రానికి తేని ఈశ్వర్ సినిమాటోగ్రఫీ అందిస్తున్నారు. జి.కె. ప్రసన్న ఎడిటింగ్ వర్క్ పర్యవేక్షిస్తున్నారు సి.ఎస్. బాలచందర్ ఆర్ట్ డైరెక్టర్. హెచ్.ఆర్. పిక్చర్స్ రియా శిబు నిర్మించిన వీర ధీర సూరన్ పార్ట్ 2 ఒక యాక్షన్ థ్రిల్లర్, ఇది ప్రేక్షకులకు సీట్ ఎడ్జ్ సినిమాటిక్ ఎక్స్‌పీరియన్స్ ఇస్తుంది. సినిమా షూటింగ్ ఇప్పటికే పూర్తయి నందున, పోస్ట్ ప్రొడక్షన్ పనులు శరవేగంగా జరుగుతున్నాయి. సినిమా గ్లింప్స్, టీజర్, ఫస్ట్ సింగిల్ విడుదలైనప్పటి నుండి సినిమాపై అంచనాలు మరింత పెరుగుతున్నాయి, ఇవన్నీ మిలియన్ల వ్యూస్ మైలురాయిని చేరుకున్నాయి. ఇప్పుడు, ఈ చిత్రం మార్చి 27, 2025న తమిళం, తెలుగు, హిందీ భాషలలో ఒకేసారి ప్రపంచవ్యాప్తంగా థియేటర్లలో విడుదల అవుతుందని మేకర్స్ అఫీషియల్‌గా ప్రకటించారు. తెలుగులోఎన్వీఆర్ సినిమాస్ ద్వారా ఈ సినిమా గ్రాండ్‌గా విడుదలకానుంది. చియాన్ విక్రమ్‌దర్శకుడు ఎస్.యు. అరుణ్ కుమార్ నిర్మాత రియా శిబుల అద్భుతమైన కొలాబరేషన్‌లో వస్తున్న వీరధీర సూరన్ పార్ట్ 2పై ట్రేడ్ వర్గాలు, ప్రేక్షకులలో చాలా అంచనాలున్నాయి.



# 31న 'మదగజ రాజా' రిలీజ్

హీరో విశాల్ లేటెస్ట్ సెన్సేషనల్ హిట్ మద గజ రాజా. సుందర్.సి దర్శకత్వంలో జెమినీ ఫిలిం సర్క్యూట్ నిర్మాణంలో సంక్రాంతి సందర్భంగా తమిళ్‌లో విడుదలై ఈ చిత్రం బ్లాక్‌బస్టర్ విజయాన్ని సొంతం చేసుకుని, 50 కోట్లకు పైగా వసూలు చేసి, సంక్రాంతికి విడుదలైన తమిళ సినిమాలన్నిటిలో నంబర్ వన్ చిత్రంగా రికార్డ్ సృష్టించింది. ఇప్పటికీ భారీ వసూళ్లతో విజయవంతంగా దూసుకు వెళుతున్న యాక్షన్ కామెడీ జానర్‌లో రూపొందిన మద గజ రాజా ఆడియన్స్‌కి మెమరబుల్ ఎక్స్‌పీరియన్స్‌ని అందించే ఎంటర్ టైనర్. హీరో విశాల్ తన పవర్ ప్యాక్డ్ యాక్షన్ తో అదరగొట్టారు. సంతానం కామెడీ స్పెషల్ ఎట్రాక్షన్‌గా నిలిచింది. డైరెక్టర్ సుందర్.సి అన్ని కమర్షియల్ ఎలిమెంట్స్‌తో హోల్సమ్ ఎంటర్ టైన్మెంట్ అందించారు. విజయ్ ఆంటోని పాటలన్నీ ప్రేక్షకులని ఆకట్టుకున్నాయి. తమిళ్‌లో ఘన విజయం సాధించి ఈ చిత్రం తెలుగు ప్రేక్షకులని కూడా అద్భుతంగా అలరిస్తుందని మేకర్స్ తెలియజేశారు. ఈ చిత్రంలో సంతానం, వరలక్ష్మి, అంజలి, శరత్ సక్సేనా, సోనూ సూద్ కీలక పాత్రలు పోషించారు. ఈ చిత్రానికి రిచర్డ్ ఎం.నాథన్ డీవోపీగా పని చేశారు. విజయ్ ఆంటోని సంగీతం అందించారు. శ్రీకాంత్ ఎన్ బి ఎడిటర్. మాటలు శశాంక్ వెన్నెలకంటి రాశారు. నటీనటులు: విశాల్, సంతానం, వరలక్ష్మి, అంజలి, శరత్ సక్సేనా, సోనూ సూద్, మణివణ్ణన్ (లేట్), నితిన్ సత్య, సదగొప్పన్ రమేష్, ఆర్.సుందర్ రాజన్, మొట్టా రాజేంద్రన్, మనోబాల (లేట్), స్వామినాథన్, జాన్ కొక్కెన్, టార్జాన్, విచ్చు విశ్వనాథ్, లొల్లు సభ మనోహర్, కెఎస్.జయలక్ష్మి, అజయ్ రత్నం, సుబ్బరాజు, ముత్తుకలై, అజగు మాస్టారు, సాంకేతిక సిబ్బంది: నిర్మాణం: జెమినీ ఫిలిం సర్క్యూట్, కథ, స్క్రీన్‌ప్లే, దర్శకత్వం: సుందర్.సి, తెలుగు రిలీజ్: సత్య కృష్ణన్ ప్రొడక్షన్ సినిమాటోగ్రఫీ: రిచర్డ్ ఎం.నాథన్, సంగీతం: విజయ్ ఆంటోని, మాటలు: శశాంక్ వెన్నెలకంటి, ఎడిటర్: శ్రీకాంత్ ఎన్‌బి, ఆర్ట్ డైరెక్టర్: గురురాజ్, స్టంట్ సూపర్ సుబ్బరాయన్, కొరియోగ్రఫీ: బృందా,షోబీ ప్రొడక్షన్ ఎగ్జిక్యూటివ్: ఆర్.పి.బాలగోపి పీఆర్వో: వంశీ శేఖర్.



# తమిళంలోనూ శ్రీలీల సత్తా

తెలుగులో స్టార్ హీరోయిన్ ఎవరంటే అందరు ఠక్కున శ్రీలీల పేరునే చెబుతారు. గత రెండు సంవత్సరాల్లో ఆమె నటించిన సినిమాలే దీనికి కారణం. గత రెండేళ్లలో ఆమె నటించిన సినిమాలు గ్యాప్ లేకుండా బాక్సాఫీస్‌పై దాడి చేశాయి. సీనియర్ దర్శకుడు రాఘవేంద్రరావు దర్శకత్వంలో పెళ్లి సంధ సినిమాతో శ్రీలీల హీరోయిన్‌గా ఎంట్రీ ఇచ్చింది. శ్రీకాంత్ తనయుడు రోషన్ ఈ సినిమాలో హీరోగా పరిచయం అయ్యాడు. పెళ్లి సంధ సినిమా బాక్సాఫీస్ వద్ద మంచి విజయాన్ని నమోదు చేసింది. ఈ సినిమా తర్వాత శ్రీలీల హీరో రవితేజతో జోడీగా ధమాకా సినిమాలో నటించింది. ఈ సినిమా బాక్సాఫీస్ వద్ద సూపర్ హిట్‌గా నిలిచింది. దీంతో శ్రీలీలకు వరుస ఆఫర్లు వెలువెత్తాయి. ఈ క్రమంలోనే స్కంద, భగవంత్ కేసరి, గుంటూరు కారం, ఎక్స్‌ట్రాఆర్డినరీ మ్యాన్ వంటి సినిమాల్లో శ్రీలీల నటించింది. పవన్ కల్యాణ్ ఉస్తాద్ భగత్ సింగ్, విజయ్ దేవరకొండ కొత్త సినిమాలో కూడా ఛాన్స్ కొట్టేసిన శ్రీలీల..తెలుగులో బిజీహీరోయిన్‌గా మారింది. ఇదే సమయంలో తమిళంలో కూడా తన సత్తా చాటుతోంది ఈ అమ్మడు. అయితే గత కొంతకాలంగా శ్రీలీల హవా తగ్గిందనే చెప్పాలి. ఆమె నటించిన సినిమాలు బాక్సాఫీస్ వద్ద ఫెయిల్ కావడంతో తెలుగులో శ్రీలలకు ఆఫర్లు తగ్గాయి. దీంతో శ్రీలీల ఆఫర్ల కోసం కొత్త దారిని వెతుకుతోన్నట్టు కనిపిస్తోంది. ఇటీవల గ్లామర్ ట్రీట్‌తో అదరగొడుతోంది. తాజాగా ఈ భామ తన అందాలను అర బోసిన ఫొటోలను తన సోషల్ మీడియాలో షేర్ చూసింది. మత్తెక్కించే చూపులతో కుర్రాళ్లను మైమరిపిస్తోంది. రకరకాల ఫోజులిస్తూ కుర్రకారుకు నిద్ర లేకుండా చేసింది ఈ బ్యూటీ. ముఖ్యంగా ఇన్నర్ వేర్ కనిపించేలా ఇచ్చిన ఫోజులు హైలెట్ అని చెప్పాలి. కొంటె చూపులతో కుర్రాళ్ల మతులు పోగొడుతుంది. మరోసారి తనదైన అందంతో అదరగొట్టింది. ఈ ఫొటోల్లో శ్రీలీల మరింత అందంగా కనిపించడంతో కుర్రకారు పిచ్చెక్కిపోతున్నారు. శ్రీలల అందానికి ఎన్ని మార్కులు ఇచ్చిన తప్పు లేదంటూ అభిమానులు కామెంట్ చేస్తున్నారు. ప్రస్తుతం శ్రీలీల ఫొటోలు సోషల్ మీడియా వైరల్‌గా అవుతోంది.




# 'పరదా' టీజర్ లాంచ్ ఈవెంట్

తన తొలి సినిమా సినిమా బండి ప్రశంసలు అందుకున్న దర్శకుడు ప్రవీణ్ కండ్రేగుల ఇప్పుడు తన రెండవ చిత్రం పరదాతో వస్తున్నారు. ఫ్యామిలీ మ్యాన్ సిరీస్‌తో పాపులరైన రాజ్, డికె ఈ చిత్రానికి మద్దతు ఇస్తున్నారు. శ్రీనివాసులు పివి, శ్రీధర్ మక్కువతో కలిసి విజయ్ డొంకడ ఆనంద మీడియా బ్యానర్‌పై ఈ సినిమాని నిర్మిస్తున్నారు. మోస్ట్ ట్యాలెంటెడ్ అనుపమ పరమేశ్వరన్, దర్శన రాజేంద్రన్ ప్రముఖ నటి సంగీత వంటి అద్భుతమైన తారాగణం వుంది. ఫస్ట్ లుక్ పోస్టర్, కాన్సెప్ట్ వీడియోకు అద్భుతమైన స్పందన వచ్చింది. ఈరోజు దుల్కర్ సల్మాన్ ఈ చిత్ర టీజర్‌ను లాంచ్ చేశారు. ఈ టీజర్ కథానాయిక సుబ్బు పాత్రను అనుపమ పరమేశ్వరన్ వాయిస్ ఓవర్ ద్వారా పరిచయం చేస్తుంది. కథకుడి ప్రకారం, సుబ్బు చాలా దూరం ప్రయాణించి తన జీవితాన్ని ముగించడానికి 70 లక్షలు చెల్లిస్తుంది. ఆ తర్వాత సుబ్బు, దర్శన రాజేంద్రన్, సంగీత పోషించిన మరో ఇద్దరు ప్రధాన పాత్రలతో కలిసి సాహసోపేతమైన యాత్రకు బయలు దేరడం ఆసక్తిగా వుంది. అయితే, సుబ్బు ప్రయాణంలో సీక్రెట్ ఎజెండా వుంది. టీజర్ ముందుకు సాగుతున్న కొద్దీ, గ్రామంలోని పాత ఆచారాలు, సంప్రదాయాలు, మూఢనమ్మకాలను రివిల్ చేస్తుంది, వాటిలో మహిళలు ముఖాలను కప్పుకోవడం, సతి లాంటి ఆచారం ఉన్నాయి. చివర్లో, అనుపమ పరమేశ్వరన్ ముఖం రివిల్ కావడం మిస్టిరియస్ ఎక్స్‌పీరియన్స్ ఇస్తోంది. తన మొదటి చిత్రం సినిమా బండి లాగానే, పరదా దర్శకుడు ప్రవీణ్ కాండ్రేగుల చేసిన మరొక యూనిక్ ప్రయత్నం. కథలోకి ఒక గ్లింప్స్ అందించే ఈ టీజర్, గొప్ప కథనం, అత్యున్నత స్థాయి నిర్మాణ సాంకేతిక ప్రమాణాలతో ఆకట్టుకుంటుంది. అనుపమ పరమేశ్వరన్ రూరల్ అమ్మాయి పాత్రలో అద్భుతంగా నటించింది, మరియు ఆమె పాత్రకు సరిగ్గా సరిపోతుంది. దర్శన రాజేంద్రన్మ సంగీత ఉండటం ఈ చిత్రానికి గ్రేట్ వాల్యూస్ యాడ్ చేశారు. మృదుల్ సుజిత్ సేన్ విజువల్స్ అద్భుతంగా ఉన్నాయి, హిమాచల్ ప్రదేశ్ ప్రాంతాలను, గ్రామీణ పరిస్థితులను అందంగా చూపించారు. గోపీ సుందర్ నేపథ్య సంగీతం ఎక్స్ పీరియన్స్‌ని మరింత పెంచుతుంది, ధర్మేంద్ర కాకరాల ఎడిటింగ్ షార్ప్‌గా వుంది. ఆనంద మీడియా ప్రొడక్షన్ వాల్యూస్ టాప్ క్లాస్‌లో వున్నాయి. మొత్తంమీద, టీజర్ తెలుగు, మలయాళ భాషలలో విడుదలకు సిద్ధమవుతున్న ఈ చిత్రంపై భారీ అంచనాలను నెలకొల్పింది. టీజర్ లాంచ్ ఈవెంట్‌లో హీరోయిన్ అనుపమ పరమేశ్వరన్ మాట్లాడుతూ.. అందరికీ నమస్కారం. టీజర్ ప్లే చేసినప్పుడు నా పదేళ్ళ జర్నీ కనిపించింది. చాలా ఎమోషనల్ అయ్యాను. ఈ రోజు ఆనందంతో పాటు ఒక బాధ్యత కనిపిస్తోంది. మిమల్ని అలరించడానికి ఇలాంటి మంచి పాత్రలు మరిన్ని చేయాలనే రెస్పాన్స్ బులిటీ. నేను ఇండస్ట్రీకి వచ్చి పదేళ్ళు అవుతుంది. ఈ పదేళ్ళలో నా మోస్ట్ ఫేవరేట్ ఫిలిం పరదా, మోస్ట్‌ఫేవరేట్ క్యారెక్టర్ సుబ్బు. ఈ సినిమా అందరూ ఇష్టపడిచేసిన సినిమా, అందరూ ఫ్యామిలీతో చూడాల్సిన సినిమా. టీం అందరికీ అడ్వాన్స్ కంగ్రాట్స్. నన్ను నమ్మి బిలీవ్ చేసిన విజయ్‌కి ప్రవీణ్ థాంక్ యూ. మీఅందరి సపోర్ట్‌కి థాంక్ యూ అన్నారు. హీరోయిన్ దర్శన మాట్లాడుతూ, మీ అందరి ప్రేమకి థాంక్ యూ. ప్రవీణ్ చాలా హార్ట్ ఫుల్‌గా ఈ సినిమా తీశారు. ఇలాంటి సినిమా చేయడం చాలాకష్టం. చాలా టఫ్ ఛాలెంజ్ తీసుకున్నాడు. ఈ సినిమాలో ఇద్దరు గర్ల్ ఫ్రెండ్స్ వున్నారు. అనుపమ, సంగీతతో వర్క్ చేయడం గ్రేట్ ఎక్స్‌పీరియన్స్. వారి నుంచి చాలా నేర్చుకున్నాను.



# దేశసేవలో 'బిలియన్ బేబి'


ఆస్తా

అది 2000వ సంవత్సరం. ఢిల్లీలోని సఫ్దర్ జంగ్ ఆసుపత్రిలో ఓ పాప పుట్టింది. విషయం తెలిసి... నాయకులంతా ఆ పాపను చూడటానికి వెళ్లారు. పాప ఫొటోకోసం జాతీయస్థాయితో పాటు విదేశీ మీడియా కూడా పోటీపడింది. ఇదంతా చూసి ఏ ప్రముఖుల పాపాయో అనిపిస్తుంది కదా కానీ ఆ చిన్నారి ఓ చిరుద్యోగి కూతురు. అయినా ఎందుకింత పాపులారిటీ అంటే.. తను భారతి 'బిలియన్ బేబీ', తన రాకతోనే దేశజనాభా వందకోట్లకు చేరింది. అలా పుట్టుకతోనే సెలబ్రిటీ అయ్యింది 'ఆస్తా ఆరోడా'! పుస్తకం చదివినా... పార్కులో ఆడుతున్నా... స్కూల్లో అడుగు పెట్టిన వార్తే. తనకి 'గూగుల్ బేబీ' అన్న కితాబు దక్కింది. ఆనాటి మంత్రులు తనకు ఉచిత చదువు, రైల్వేలో ఉచిత ప్రయాణం వంటి హామీలూ గుప్పించారు. దీంతో అందరిచేత అదృష్టవంతురాలు అనిపించుకుంది. ఇది గతం. ఈ గుర్తింపు, చేసిన హామీలు అంతా ఉత్తిదేనని ఆస్తా తల్లిదండ్రులకి కొన్నాళ్లకే అర్థమైంది. ఉచిత చదువు ఆమెకు రాలేదు మరి. తండ్రి జీతంతో ఇల్లు గడవడమే కష్టం. దీంతో చదువు కొనసాగించడమే సవాలైంది ఆస్తాకి ఇక ఖిడార్కర్ఖి కల ఎలా నెరవేర్చు కోగలదు? కాకపోతే తను పుట్టినప్పుడు యునైటెడ్ నేషన్స్ పాపులేషన్ ఫండ్ నుంచి ఆస్తాకి రూ.2లక్షలు వచ్చాయి. వాటిని అప్పుడే ఫిక్స్ డ్ డిపాజిట్ చేశారు వాళ్ల నాన్న, తనకు 18ఏళ్లు వచ్చేసరికి అవి చేతికొచ్చాయి. వాటితో నర్సింగ్ కోర్సు చేసింది ఆస్తా. ఆపై ఓ ప్రైవేటు సంస్థలో నర్సు చేరింది. కాళ్లు విరిగిన వ్యక్తికి సపర్యలు చేయడం, క్యాన్సర్ బాధితులకు ధైర్యం చెప్పడం, అప్పుడే పుట్టిన చిన్నారిని చేతుల్లోకి తీసుకోవడం... రోజుకో అనుభూతి. అప్పటివరకూ 'వందకోట్ల పాప' అనిపించుకోవడం కన్నా... నర్స్ ఆస్తా అనిపించుకోవడం గొప్పగా అనిపించిందామెకు. ఆస్తా వాళ్ల నాన్నకి ఆర్మీలో చేరాలనే కోరిక ఉంటుంది. కానీ కాలి సమస్య వల్ల ఆయన ఎంపిక కాలేకపోయారు. ఇది తెలుసుకున్న ఆస్తా ఆ దిశగా తన ప్రయత్నాలు ప్రారంభించింది. ఆర్థికంగా కష్టమైనా ఉద్యోగాన్ని వదిలిపెట్టింది. చిన్న పిల్లలకు ట్యూషన్లు చెబుతూ సన్నద్ధత సాగించింది. మిలిటరీ నర్సింగ్‌కు ప్రయత్నించి ఎంపికైంది. ప్రస్తుతం నర్సింగ్ లెఫ్టినెంట్గా ఆర్మీలో సేవందిస్తోంది. ఇదే తనకి అసలైన గుర్తింపు అంటోన్న 24ఏళ్ల ఆస్తాని అభినందించాల్సిందే కదూ!

# పంట వ్యర్థాలతో ఫ్యాషన్ బ్రాండ్‌గా..


శిఖ

**రంగు రంగుల దుస్తులను ధరించి మురిసిపోతుంటాం కదా! వాటి తయారీలో విడుదలయ్యే గ్రీన్ ఉద్గారాలు ఎంత హాని చేస్తాయో తెలుసా? అలానే, పంటలు పండించాక... ఆ వ్యర్థాల నుంచి విడుదలయ్యే కాలుష్యం పర్యావరణానికి ఎంతటి నష్టం చేకూరుస్తుందో ఎన్నడైనా గమనించారా? లేదు కదా కానీ... ఈ ఆలోచనే అహ్మాదాబాద్‌క చెందిన శిఖాషాను పర్యావరణహిత నూలు, వస్త్రాలను తయారు చేసే వ్యాపారం దిశగా నడిపించింది.**

శిఖాషాది అహ్మాదాబాద్. తండ్రి విష్ణు ఆటోమొబైల్ వ్యర్థాలను లోహాలుగా రీసైక్లింగ్ చేసే వ్యాపారంలో ఉన్నారు. తల్లి గృహిణి, దాంతో వాళ్లింట్లో ఎప్పుడూ 'వృథాను విలువైన వస్తువులుగా మార్చగలిగే అంశంపైనే చర్చలు జరిగేవట. వాటిని వింటూ పెరగడంతో తానూ రీసైక్లింగ్ బిజినెస్‌ని కెరియర్‌గా ఎంచుకోవాలనుకున్నారట. అందుకు తగ్గట్లుగానే శిఖా అహ్మాదాబాద్ లోని నిర్మా యూనివర్సిటీ నుంచి బిజినెస్ మేనేజ్ మెంట్‌లో డిగ్రీ అమెరికాలోని బాబ్సన్ యూనివర్సిటీ నుంచి లీడర్‌షిప్ అండ్ మేనేజ్‌మెంట్‌లో ఎంఎస్ చేశారు. పిజి చేసేటప్పుడు 'టెక్స్ టైల్ పరిశ్రమలు జనపనార వినియోగం' అనే అంశంపై ప్రాజెక్ట్ చేయబడింది. అప్పుడు వస్త్రాల తయారీవల్ల కలిగే పర్యావరణ కాలుష్యం గురించి తెలుసుకున్నారట. దుస్తుల ఉత్పత్తికి నీటి వాడకం ఎక్కువ. 3 జతల జీన్స్‌ని ఉత్పత్తి చేయడానికి కనీసం 10,000 లీటర్లకు పైగా నీళ్ల కావాలి. ఇది ఒక వ్యక్తి మూడేళ్లపాటు జీవించడానికి అవసరమైన మొత్తమని ఓ అంచనా. ఇక్క నూలుకి ముడిసరకైన పత్తి సాగులోనూ విచ్చలవిడిగా రసాయన ఎరువులు, మందులూ వాడు తున్నారు. దీంతో నీరు, నేల.. కలుషితమవు తున్నాయి. ఇదే నన్ను సహజంగా నూలు తీసే మార్గాలపై దృష్టి పెట్టేలా చేసింది' అంటారు శిఖ.

**రైతులకు ఆదాయం:** 2021లో అహ్మాదాబాద్ కేంద్రంగా టిటైల్ నిపుణులు, వ్యవసాయ శాస్త్రవేత్తలు, సాంకేతిక నిపుణులతో ఓ బృందాన్ని ఏర్పాటు చేసుకున్నారు. సహజంగా నూలుని తీయగలిగే మార్గాలపై పరిశోధన ప్రారంభించారు. అప్పుడే, పంట వ్యర్థాలతో పర్యావరణం కలుషితమవుతోందన్న అంశం ఆమె దృష్టికి వచ్చింది. ఈ రెండింటికీ కలిపి ఒకే పరిష్కారం ఆలోచించగలిగితే అనుకున్నారు. ఆ ప్రయోగం ఫలించింది. పండ్లు, నూనె గింజలు, ఔషధ పంటల వ్యర్థాలను నేచురల్ ఫైబర్స్ మార్చాలను కున్నారు. ఇందు కోసం పది లక్షల రూపా యల పెట్టుబడితో 'అల్ట్యూ' సంస్థను ఆరం భించారు. సాగు వ్యర్థాలను సేకరించినందుకు రైతులకు డబ్బులు చెల్లించడం ద్వారా వారికి ఆదాయాన్నీ అందిస్తున్నారు.

**దేశవిదేశీ బ్రాండ్లనూ....** మొదట్లో శిఖ ఆలోచనను కాలేజీ ప్రాజెక్టుగా లెక్కేసేవారు. ఇప్పుడది పారిశ్రామిక సంస్థగా రూపాంతరం చెందడం చూసి ఆశ్చర్యపోతున్నారట. ప్రస్తుతం ఏటా 40 లక్షల వస్త్రాలకు (షర్టులు, టీషర్టులు) అవసరమైన ఫైబర్‌ని తయారుచేస్తోంది సంస్థ, వీటి విలువ 30 కోట్ల రూపాయల పైమాటే ప్రస్తుతం ప్రపంచ స్థాయి బ్రాండ్ హౌస్‌లతో కలిసి పనిచేస్తోంది సంస్థ. యాంటీ బాక్టీరియల్, యాంటీ యూవీ లక్షణాలతో, చెమటను పీల్చుకునేలాతయారు చేసిన ఈ దుస్తులు తక్కువ కాలంలోనే ఆదరణ పొందాయి.

**ప్రపంచ దేశాలకు ఎగుమతి...** ఈ పర్యావరణహిత ఫ్యాబ్రిక్‌ని 'అల్ట్రాంగ్' అనే బ్రాండ్ నేమ్తో మార్కెట్లోకి తెచ్చారు. ఈ వస్త్రాల్ని మన దేశంతో పాటు ఐరోపా, అమెరికా దేశాలకు ఎగుమతి చేస్తున్నారు. ప్రస్తుతం ఈ సంస్థకు ప్రపంచంలోని ఫార్చ్యూన్ 500 కంపెనీలెన్నో ఖాతాదారులుగా ఉన్నాయి. అంతేకాదు. ఈ ప్రక్రియలో విడుదలైన బై ప్రొడక్ట్స్‌ను సస్టైనబుల్ పేపర్, ప్యాకేజింగ్ మెటీరియల్గా వినియోగిస్తూ జీరోవేస్ట్ కంపెనీగానూ పేరు తెచ్చుకుంది. శిఖ సస్టైనబుల్ పెన్యూర్గా నీతి ఆయోగ్ నుంచి 'ఉమెన్ ట్రాన్స్ ఫార్మింగ్ ఇండియా' అవార్డు, అటల్ ఇన్నోవేషన్ మెడల్ అందుకున్నారు. కేంద్ర టెక్స్‌టైల్స్ మంత్రిత్వ శాఖ ప్రశంసలను పొందారు.

# కుంగిపోతున్న 'శాండ్‌విచ్ కేరర్లు'

వీళ్లెవరు?! అనుకుంటున్నారా... కుటుంబ బాధ్యతలు, పనుల్లో పడి తమ గురించి పట్టించుకోకుండా అనారోగ్యాన్ని తెచ్చిపెట్టుకుంటున్నవాళ్లే. ఉద్యోగం చేసినా, గృహిణిగా ఉన్నా సరే వాళ్లపై ఉండే పనులభారం ఎక్కువే కదా! ఇక ఇంట్లో చిన్న పిల్లలు ఉన్నప్పుడు మనకంటూ దొరికే సమయం కూడా తగ్గిపోతుంది. దానికితోడు మనపై ఆధారపడిన వృద్ధులు ఉంటే మరింత భారమవుతుంది. ఇలా అటు పిల్లల్నీ ఇటు వృద్ధుల్నీ ఒకే సమయంలో సంరక్షణ చేసే వాళ్ల కాలంలో అనేక శారీరక, మానసిక సమస్యలు ఎదుర్కొంటున్నారని యూనివర్సిటీ కాలేజ్ డన్ చేసిన అధ్యయనాలు చెబుతున్నాయి. ఇలాంటివారిని 'శాండ్విచ్ కేరర్లు' అంటున్నారు. నిపుణులు. అంటే పిల్లలూ, పెద్దలూ ఇద్దరి బాధ్యతల నడుమ వీళ్ల శాండ్విచ్లా వెలిగిపోతారన్నమాట. ఈ పరిస్థితిని తల్లిదండ్రులిద్దరూ ఎదుర్కొంటున్నా... మహిళలు మరింత ఎక్కువగా ప్రభావితమవుతున్నారట. ఈ పరిశోధన కోసం వాళ్లు 4వేల మందిని ఎంపిక చేసుకున్నారు. అందులో సగం మంది శాండ్విచ్ కేరర్లు, మరో సగంమంది నాన్ శాండ్విచ్ కేరర్లు. తొమ్మిదేళ్లకాలంలో ఈ రెండు గ్రూపుల్లో ఉన్నవారి శారీరక, మానసిక ఆరోగ్యాల్లో ఎలాంటి మార్పులు వచ్చాయో తెలుసుకున్నారు. ముఖ్యంగా శాండ్విచ్ కేరర్ అవ్వక ముందు, అయ్యాక వచ్చిన మార్పులను స్టాటిస్టికల్ మోడల్ ద్వారా కనుగొన్నారు. శాండ్విచ్ కేరర్లు కానివారితో ప్రస్తుత వీళ్ల మానసిక ఆరోగ్యం ఎక్కువగా క్షీ ణించిందట. కుంగుబాటు, ఆందోళన, బరువు పెరగడం లాంటి అనేక సమస్యలు ఎదుర్కొన్నారట. 30 49 మధ్య వయసున్న వాళ్లు ఎక్కువగా దీని బారిన పడ్డారట. అంతేకాదు, అప్పుడు వచ్చిన మానసిక సమస్యలు ఏళ్లపాటు కొనసాగాయి. మరీ ముఖ్యంగా రోజుకి 20గంటల పాటు ఈ సంరక్షణ బాధ్యతల్లోనే ఉండేవారు మరింతగా కుంగిపోతున్నారట. అందుకే, ఇలాంటి వారిని గుర్తించి కుటుంబ సభ్యులు, సమాజమూ సహకరించాలని, వర్క్ ప్లేస్ ఫ్లెక్సిబిలిటీ, అవసరమైన సాయం అందించాలని, బాధితులు కూడా తమ ఆరోగ్యంపై దృష్టిపెట్టాలని పరిశోధకులు సూచిస్తున్నారు. మరి మీరూ శాండ్విచ్ కేరర్లేనా?



# రాగి పాత్రల్ని మెరిపిస్తాయివి !



**రాగి పాత్రలు మనందరి ఇళ్లలో ఉండేవే! పూజగదిలో వెండి తర్వాత స్థానం రాగిదే.. ఈ కాలంలో కాపర్ కోటింగ్ ఉన్న పాత్రలో కొలువుదీరాయి. అయితే వాటిని శుభ్రం చేయడం కాస్త కష్టమైన పనే. కానీ వంటింట్లో దొరికే కొన్ని పదార్థాలతో సులభంగా మెరిపించచ్చంటున్నారు నిపుణులు.**



**ఉప్పు, వెనిగర్:** ఉప్పు, వెనిగర్ మిశ్రమాన్ని రాగి పాత్రల మీద అప్లై నెమ్మదిగా రుద్దాలి. ఆపై కుళాయి నీటితో కడిగి మెత్తని గుడ్డతో తుడిచేస్తే సరిపోతుంది. ఉప్పు, వెనిగర్ తో మరో విధంగా రాగి పాత్రల్ని శుభ్రం చేయాలి. ఒక పెద్ద గిన్నెలో నీళ్ల తీసుకొని, అందులో టేబుల్ స్పూన్ ఉప్పు, ఒక కప్పు వెనిగర్ వేసి బాగా కలపాలి. అవి కరిగిపోయాక అందులో రాగి పాత్రల్ని వేసి, ఈ గిన్నెను స్టౌ మీద పెట్టాలి. నీళ్ల మరిగే వరకు అలాగే ఉంచాలి. ఈ సమయంలో వాటి మురికి క్రమంగా వదలడం గమనించవచ్చు. ఆ తర్వాత సబ్బుతో మరోసారి రుద్ది.. కడిగేస్తే పాత్రలు తళతళ మెరిసిపోతాయి.

**నిమ్మకాయతో...** నిమ్మకాయతో రాగి పాత్రల్ని సులభంగా శుభ్రం చేసేయచ్చు. నిమ్మకాయను సాగానికి కట్ చేసి, ఒక ముక్కతో రాగి వస్తువులపై రుద్దాలి. లేదంటే నిమ్మ చెక్కకు ఉప్పు అది కూడా పాత్రల్ని రుద్దచ్చు. ఫలితంగా అవి శుభ్రపడతాయి. అంతే కాదు.. నిమ్మరసాన్ని గిన్నెలో పిండి.. అందులో ఉప్పు వేసి కలపాలి. ఈ మిశ్రమంలో ఒక మెత్తని గుడ్డని ముంచి దానితో రాగి పాత్రల్ని క్లీన్ చేయడం వల్ల కూడా ఫలితం ఉంటుంది. ఈ రాగి పాత్రలపై గీతలు పడకుండా కూడా జాగ్రత్తపడచ్చు.



**కెచప్ కూడా!** కెచప్ కూడా రాగి పాత్రల్ని శుభ్రం చేయచ్చు. వాటిపై పడిన కఠినమైన మొండి మరకల్ని సైతం ఇది తొలగి స్తుంది. నమూనా కెచప్ని ఓ పొరల రాగి పాత్రలపై పూయాలి. పది నిమిషాలయ్యాక మెత్తటి గుడ్డతో బాగా రుద్దాలి. ఆపై పాత్రల్ని వేడి నీటితో కడిగి.. పొడిగుడ్డతో తుడిచేస్తే అవి తళతళ లాడతాయి.

# చుండ్రుతో చిక్కులా?

**ఏ కాలమైనా ఇబ్బంది పెట్టే సమస్య ఏదంటే చుండ్రీ గుర్తొస్తుంది. దీనికి కాలుష్యం, చలి, పదార్థాల్లో రసాయనాలు... ఇలా కారణాలు. షాంపూలతో ప్రయోజనం లేదా... సహజమైనవి చూడండి.**

చలివేళ తలస్నానం చేయాలి అనిపించదు కానీ... వారానికి రెండుసార్లయినా తప్పక చేయాల్సిందే. లేదంటే మాడు మీద దుమ్ము పేరుకునిపోయి ఇన్ఫెక్షన్‌కి దారి తీస్తుంది. కాబట్టి... వేపాకు, కలబంద, మెంతులను ఒక గ్లాసు నీటిలో పదినిమిషాలు మరిగించి, నీటిని వడకట్టండి. ఆపై ఆ నీటిలో షాంపూ కలిపి తలస్నానం చేయాలి. జుట్టు మెత్తగా మారుతుంది, చుండ్రు బెడద తప్పుతుంది.

తలకు నూనె పెట్టి, ఆపై తలస్నానం చేస్తే... కురులకు వచ్చే మెరుపే వేరు. కానీ చుండ్రు ఉన్నప్పుడు నూనె పెడితే సమస్య పెద్దది అవుతుందని భయం. అలాంటప్పుడు పావుకప్పు కొబ్బరినూనెకు అరచెంచా టీట్రీ ఆయిల్ కలిపి తలకు పట్టించండి. అరగంటయ్యాక తలస్నానం చేస్తే సరి. కురులకు పోషణ అందుతుంది, టీట్రీఆయిల్‌లోని యాంటీ ఫంగల్, యాంటీ బ్యాక్టీరియల్ గుణాలు చుండ్రుకీ చెక్ పెడ తాయి. ఇదే కాదు... లావెండర్, రోజెమెరీ, పెప్పర్మెంట్ నూనెలను ప్రయత్నించినా కోరుకున్న ఫలితం దక్కుతుంది. పైగా ఇవి మనసునీ తేలికపరు స్తాయి. కలబంద గుజ్జులోనూ యాంటీ ఇన్ఫ్లమేటరీ, యాంటీ ఫంగల్ గుణాలెక్కువే ఇవి మాడు ఆరోగ్యాన్ని సంరక్షి స్తాయి. తల స్నానానికి అరగంట ముందు కలబంద గుజ్జును మాడు నుంచి కురుల వరకు పట్టిస్తే సరి. లేదంటే తలస్నానం పూర్తయ్యాక మగ్గులో కప్పుచొప్పున నీళ్ల, యాపిల్ సిడార్ వినెగర్ తీసుకుని ఆ మిశ్రమాన్ని తలపై పోసుకోవాలి. అయిదు నిమిషాలు మృదువుగా మర్దన చేసి, గోరువెచ్చని నీటితో కడిగేసినా



చుండ్రు బాధ తగ్గుతుంది. పోషకాహారం తీసుకోకపోవడం, సరిగా నీళ్ల తాగకపోవడం, ఒత్తిడి కూడా చుండ్రు సమస్యను పెంచేవే కాబట్టి, వీటిపైనా దృష్టి పెట్టాలి.

# తెలుసుకుందాం..



మన చేతివేళ్లలో కుడిచేయి మధ్య వేలి గోరు వేగంగా పెరుగుతుందట. అదే ఎడమచేయి వాటం ఉన్నవారికైతే ఎడమచేతి మధ్యవేలు వేగంగా పెరుగుతుందట. మనం ఆ చేయిని ఎక్కువగా ఉపయోగించడమే అందుకు కారణం.

# జ్ఞానభక్తి, ప్రేమభక్తి

**ముగ్గురు స్నేహితులు అడవిలో నడుస్తున్నారు.** హఠాత్తుగా పెద్దపులి ఎదురు పడింది. మొదటి వ్యక్తి భయపడి పోతూ 'మిత్రులారా? మనకు కాలం తీరిపోయింది. ఇక బతికి బట్టకట్టటం అసాధ్యం' అని నీరుగారి పోయాడు. రెండో వ్యక్తి భయపడాల్సిన పనిలేదు, భగవంతుడున్నాడు. ఆయన్ని ప్రార్థిస్తే తప్పకుండా మనల్ని రక్షిస్తాడు అని భరోసా ఇచ్చాడు. మూడో వ్యక్తి జోక్యం చేసుకుని ఇంత చిన్న విషయానికి భగవంతుణ్ణి ఎందుకు ఇబ్బంది పెట్టాలి? ఇదిగో ఈ చెట్టునెక్కి ప్రాణాలు కాపాడు కుందాం! అన్నాడు. గృహస్థభక్తులకు ఈ కథను చెప్పిన రామకృష్ణ పరమహంస కాలం తీరిపోయింది. అని ప్రాణాలపై ఆశలు వదులుకున్న వ్యక్తి నాస్తికుడు. అతడికి భగవంతుడి ఉనికే తెలియదు. ప్రార్థించి రక్షణ కోరదామన్న వ్యక్తి జ్ఞానభక్తి భగవంతుడు ఉన్నాడని, సర్వవ్యాపి అయిన ఆయనే మనల్ని కాపాడతాడని తెలిసినవాడతను. పరమాత్మను ప్రేమిస్తూ, తనను రక్షిస్తాడన్న నమ్మకం ఉన్నప్పటికీ, ఆయన్ను కష్టపెట్టకూడదన్న భావనతో స్వప్రయత్నానికి కూడా ప్రాధాన్యం ఇచ్చేవాడిది ప్రేమభక్తి అంటూ వివరించారు. సాధారణ భక్తుల్లో చాలామంది జ్ఞానభక్తుల విభాగంలోకి, బృందావన గోపికల వంటివారు ప్రేమభక్తుల వర్గంలోకి వస్తారని ప్రవచించారు. జ్ఞాన భక్తులు పరమాత్మ రాజ ప్రాసాదం వరకు వెళ్లగలరు. కానీ ప్రేమభక్తి ఉన్నవాళ్ల ఆయన అంతఃపురంలోకి కూడా ప్రవేశించగలరని పరమహంస స్పష్టం చేశారు.



ఆధ్యాత్మికం

# బరువు తగ్గించే చపాతీలు !



**బరువు తగ్గడానికి ఆహార నియమాలు పాటించడం, వ్యాయామాలు చేయడం కామన్.** ఈ ఎవరైనా రోజూ చపాతీ తింటారు. మరి, సాధారణంగా చపాతీ అంటే గోధుమ పిండితో చేసుకునే వారే ఎక్కువ. కానీ ఇదొక్కటే కాదు.. వివిధ రకాల ధాన్యాలతో చేసిన పిండి కూడా అధిక బరువును తగ్గించి, సంపూర్ణ ఆరోగ్యాన్ని సొంతం చేస్తుందని నిపుణులు భావిస్తున్నారు. ఇలా ఒక్కోసారి ఒక్కో రకమైన పిండితో చపాతీ చేసుకోవడం లేదంటే ఇతర వంట కాలు ప్రయత్నించడం వల్ల విభిన్న రుచుల్ని ఆస్వాదించొచ్చు. అలాగే వాటిలోని పోషకాలూ శరీరానికి అందుతాయి.. మరల బరువు తగ్గాలన్న లక్ష్యాన్నీ చేరుకోవచ్చు:



**ఓట్స్ పిండి :** బరువు తగ్గాలంటే వారి డైట్‌లో ఇది తప్పకుండా ఉంటుంది. అయితే చాలామంది ఓట్స్‌ను పాలలో ఉడికించి తీసుకోవడం, ఓట్స్‌తో ఉప్మా, దోసె. చూస్తుంటాం. వీటితో పాటు ఓట్స్ పిండితో మెత్తని, రుచికరమైన చపాతీలు కూడా తయారుచేసుకోవచ్చు. ఇంట్లో ఉన్న ఓట్స్నే మెత్తగా గ్రైండ్ చేసుకోవచ్చు లేదంటే మార్కెట్లో దొరికే ఓట్స్ పిండిని ఎంచుకోవచ్చు. ఓట్స్‌లో విటమిన్లు, ఖనిజాలు, ఫైబర్, యాంటీఆక్సిడెంట్లు పుష్కలంగా లభిస్తాయి.. పైగా ఇది గ్లూటెన్ రహిత పదార్థం.. ఇందులోని పోషకాలు చక్కెర స్థాయుల్ని క్రమబద్ధీకరించడంతో పాటు గుండెను మెరుగుపరుస్తాయి. అలాగే శరీరంలో కొవ్వుల్ని కరిగించి బరువు తగ్గడంలోనూ ఓట్స్ సహకరిస్తాయని పలు అధ్యయనాల్లో తేలిది.

**పజ్జ పిండి..** ప్రొటీన్లు, కార్బోహైడ్రేట్లు, ఐరన్, సోడియం..వంటి పోషకాలు పుష్కలంగా లభించే సజ్జలు బరువు తగ్గాలంటే వారికి చక్కటి ఆహారం. ఇక వీటిలో ఉండే ఫైబర్ జీర్ణశక్తిని పెంచుతుంది. రక్తంలో కొవ్వును కరిగించ దంతో పాటుగా చక్కెర శరీరంలో స్థాయుల్ని అదుపులో ఉంచితే ఈ చిరుధాన్యాలు మధుమేహానికి మంచివంటున్నారు నిపుణులు. కొన్ని రకాల క్యాన్సర్ల ముప్పునూ ఇవి దూరం చేస్తాయి. కాబట్టి సజ్జ పిండితోనూ రోటీ తయారు చేసుకొని.. కాయగూరలు/ పప్పుతో తీసుకోవచ్చు. అయితే పూర్తిగా సజ్జ పిండి ఉపయోగించి తయారుచేసిన రోటీలు గోధుమపిండి చపాతీతో పోల్చితే కాస్త గట్టిగా, మందంగా వస్తాయి. ఇలా ఇష్టపడని వారు గోధుమ పిండి, సజ్జ పిండి సమపాళ్లలో కలుపుకొని కూడా చపాతీలు తయారుచేసుకోవచ్చు.



**జొన్న పిండి..** జొన్న రొట్టె మనకు తెలిసిన విటమిన్లు, ఖనిజాలు, యాంటీ ఆక్సిడెంట్లు ఉండే జొన్నల్లో క్యాలరీలు చాలా తక్కువ మొత్తంలో ఉంటాయి. కాబట్టి వీటిని రోజూ ఆహారంలో భాగం చేసుకోవడం వల్ల బరువు పెరగకుండా జాగ్రత్తపడచ్చు. అలాగే ఇందులోని విటమిన్ 'బి' కణజాల వృద్ధికి తోడ్పడుతుంది. ఇక ప్రొటీన్లు, క్యాల్షియం, కాపర్, జింక్, పొటాషియం.. వంటి పోషకాలు అధికంగా ఉండే జొన్నలు.. రక్తంలో చక్కెర స్థాయుల్నీ అదుపు చేస్తాయం టున్నారు నిపుణులు. అందుకే బరువు తగ్గాలనుకునే వారు, మధుమేహులు జొన్న పిండితో చేసిన రొట్టెను రోజూ ఒక పూట తీసుకోవాలంటున్నారు. రొట్టెల్ని ఎక్కువగా తినే మరాఠీయులు.. గోధుమ రొట్టెల కంటే జొన్న పిండితో, చేసిన రొట్టెలకే ప్రాధాన్యమిస్తారట!

# హల్వాసన్



**కావలసినవి.** చిక్కటిపాలు అరలీటరు, పంచదార అరకప్పు, గోధుమ రవ్వ, నెయ్యి రెండు టేబుల్‌స్పూన్ల చొప్పున, గోండ్ (ఇడిబుల్‌గం) రెండు టీస్పూన్లు, మీగడ టీస్పూన్, యాలకుల పొడి పావు టీస్పూన్, జాజికాయ పొడి చిటికెడు, బాదం తురుము రెండు టేబుల్ స్పూన్లు,

**తయారీ:** వెడల్పు గిన్నెలో పాలుపోసి తక్కువ మంట మీద మరిగించాలి. మరో పాత్రలో నెయ్యి వేడిచేసి.. గోంద్ వేయించి దాన్ని పాలల్లో కలపాలి. అదే కడాయిలోని మిగిలిన నెయ్యిలో గోధుమరవ్వను వేయించి పాలల్లో కలపాలి. తర్వాత మీగడ జతచేయాలి. కడాయిలో పంచదార వేడి చేసి పాకం వచ్చిన తర్వాత పాలల్లో వేసి.. ఉండలు కట్టకుండా కలపాలి. ఇప్పుడు యాలకులు, జాజికాయ పొడులను జతచేసి.. మిశ్ర మం గట్టిపడే వరకూ గరిటెతో తిప్పు తుండాలి. చివరగా బాదం తురుము వేసి నెయ్యి రాసిన ప్లేటు లోకి మిశ్ర మాన్ని తీసుకోవాలి. అర చేతులకు నెయ్యి రాసుకుని ఉండి మధ్యలో చిన్న గుంట పడేలా ఉంది. బాదం పలుకులు వేసుకుంటే హల్వాసన్ సిద్ధం. పండగలు, విందు భోజ నాల్లో ఈ స్వీటును ఎంతో ఇష్టంగా అరగిస్తారట గుజరాతీయులు.

# కొత్తిమీర తిందాం..

**కొత్తిమీరను ఇష్టపడని వాళ్లు దాదాపుగా ఉండరు.** ఆ పరిమళం అలాంటిది. కూర, చారు, పచ్చడి.. ఎందులో వేసినా.. దాని రుచి రెట్టింపైపోతుంది. ఇది రుచికే కాదండోయ్, ఆరోగ్యానికీ మంచిదే. కొత్తిమీర మంచి పోషకాహారం. విటమిన్లు, ఐరన్, క్యాల్షియం, మెగ్నీషియం, భాస్వరం విస్తారంగా ఉన్నాయి. ఇందులో యాంటీ ఇన్ఫ్లమేటరీ గుణాలు, యాంటీ ఆక్సిడెంట్లు ఉన్నాయి. ఇది రక్తంలో చక్కెర స్థాయిని తగ్గిస్తుంది. జీర్ణప్రక్రియను మెరుగుపరుస్తుంది. కడుపుబ్బరం, మలబద్ధక సమస్యలను నివారిస్తుంది. ఇందులోని 'ఎ' విటమిన్ కళ్లకు మేలుచేస్తే, 'సి'విటమిన్ రోగనిరోధకశక్తిని పెంచుతుంది. 'ఇ' విటమిన్ కంటి కింది నల్లటి వలయాలను పోగొడుతుంది. రోజూ కాస్త కొత్తిమీర తినడం వల్ల మధుమేహం నుంచి ఉపశమనం కలుగుతుంది. దంతాలు, ఎముకలు దృఢంగా ఉంటాయి. ఓస్టియో పొరాసిస్ లాంటి సమస్యలు తలెత్తుతాయి. ఇది ఒంట్లో వేడిని తగ్గిస్తుంది, ఆకలిని పెంచుతుంది. పేగులను ఆరోగ్యంగా ఉంచుతుంది. కీళ్ల జబ్బులు తగ్గుతాయి. కొత్తిమీర నరాలకు, కాలేయానికి, ఊపిరితిత్తులకు మంచిది. ఇది నోటిపూతను, మూత్రపిండాల్లో రాళ్లను నిరోధిస్తుంది. దీని వల్ల చర్మం ఆరోగ్యంగా ఉంటుంది. రక్తప్రసరణ బాగుంటుంది. చెడు కొలెస్ట్రాల్ తగ్గించి, మంచి కొలెస్ట్రాల్‌ను పెంచుతుంది. దాంతో గుండెజబ్బులు వచ్చే అవకాశం తక్కువ. ఇది మానసిక ఒత్తిడిని తగ్గిస్తుంది. మతిమరపును రానివ్వదు. క్యాన్సర్‌ని సైతం నివారించే ఔషధ గుణాలు ఇందులో ఉన్నాయి. ఇన్ని సుగుణాలున్న కొత్తిమీరను ఏదో రూపంలో తిందాం, ఆరోగ్యంగా ఉందాం.

అండర్ -19 వరల్డ్ కప్

# అజేయంగా ఆస్ట్రేలియా, దక్షిణాఫ్రికా




**ఢిల్లీ:** మహిళల అండర్-19, టి20 ప్రపంచ కప్‌లో ఆస్ట్రేలియా, దక్షిణాఫ్రికా జట్లు అజేయంగా లీగ్ దశను ముగించాయి. గ్రూప్ డిలో భాగంగా కౌలాలంపూర్‌లో జరిగిన తమ చివరి మ్యాచ్‌లో ఆస్ట్రేలియా 83 పరుగుల తేడాతో నేపాల్ జట్టుపై గెలుపొందింది. మొదట బ్యాటింగ్ చేసిన ఆస్ట్రేలియా నిర్ణీత 20 ఓవర్లలో 6 వికెట్ల నష్టానికి 139 పరుగులు చేసింది. బ్రయ్ (34 బంతుల్లో 45 పరుగులు, 3 ఫోర్లు, 3 సిక్సులు), లారోసా (31), హస్రత్ గిల్ (30) రాణించారు. అనంతరం ఛేదనలో నేపాల్ 20 ఓవర్లలో 8 వికెట్లు కోల్పోయి 56 పరుగులకే పరిమితమైంది. ఆడిన 3 మ్యాచ్‌ల్లోనూ నెగ్గిన ఆస్ట్రేలియా 6 పాయింట్లతో గ్రూప్ డిలో టాపర్‌గా నిలిచింది. గ్రూప్ సిలో భాగంగా నైజీరియాతో జరిగిన మరో మ్యాచ్‌లో దక్షిణాఫ్రికా జట్టు డక్‌వర్త్ లూయిస్ ప్రకారం 41 పరుగుల తేడాతో గెలుపొందింది. ఆడిన అన్నీ మ్యాచ్‌లోనూ గెలిచిన దక్షిణాఫ్రికా జట్టు 6 పాయింట్లతో గ్రూప్ సిలో టాపర్‌గా నిలిచింది. అదే రోజు జరిగిన ఇతర మ్యాచ్‌ల్లో బంగ్లాదేశ్ జట్టు 17 పరుగుల తేడాతో స్కాట్లాండ్‌పైన, ఇంగ్లండ్ 8 వికెట్ల తేడా తో అమెరికా జట్టుపైన, న్యూజిలాండ్ జట్టు 67 పరుగుల తేడాతో సమోవాపై, ఐర్లాండ్ డక్వర్త్ లూయిస్ పద్ధతిలో 13 పరుగుల తేడాతో పాకిస్థాన్‌పై గెలిచాయి.

# సూపర్ సిక్స్‌లోకి భారత్

## 60 పరుగుల తేడాతో శ్రీలంక చిత్తు

**ఢిల్లీ:** అండర్19 మహిళల టీ20 ప్రపంచ కప్‌లో భారత్ వరుసగా మూడో విజయాన్ని నమోదు చేసింది. గ్రూప్ ఏలో భాగంగా శ్రీలంకతో గురువారం జరిగిన చివరి గ్రూప్ స్టేజీ మ్యాచ్‌లో భారత్ 60 పరుగుల తేడాతో ఘన విజయం సాధించింది. ఈ గెలుపుతో భారత్ గ్రూప్ ఏ టాపర్‌గా నిలిచి సూపర్ సిక్సు కు అర్హత సాధించింది. ఇక మ్యాచ్ విషయానికొస్తే తొలుత బ్యాటింగ్ చేసిన భారత్ నిర్ణీత20 ఓవర్లలో 9వికెట్ల నష్టానికి 118పరుగులు చేసింది. ఓపెనర్ గొంగడి త్రిష (44 బంతుల్లో 49; 5 ఫోర్లు, సిక్స్) మెరుపు ఇన్నింగ్స్ ఆడి టీమిండియా గౌరవప్రదప్రమైన స్కోర్ సాధించేలా చేసింది. త్రిషతో పాటు భారత్ ఇన్నింగ్స్‌లో కెప్టెన్ నికీ ప్రసాద్(11), మిథిలా వినోద్(16), వీజేజోషిత(14) మాత్రమే రెండంకెల స్కోర్లు చేశారు.జి కమలిని5, సినికఛల్కే 0,భవిక అహిరే 7,ఆయుషి శుక్లా 5, పరునిక సిసోడియా ఒక్క పరుగు చేసి ఔటయ్యారు. షబ్నమ్ షకీల్ (2), వైష్ణవి శర్మ (1) అజేయంగా నిలిచారు. లంక బౌలర్లలో ప్రముది మెత్సర, లిమాంస తిలకరత్న, అసెని తలగుణే తలో 2 వికెట్లు పడగొట్టగా, రష్మిక సేవండి, చమోది ప్రభో ప్రద, కెప్టెన్ మనుడి ననయక్కార తలో వికెట్ దక్కించుకున్నారు. 119 పరుగుల సాధారణ లక్ష్యాన్ని ఛేదించేందుకు బరిలోకి దిగిన శ్రీలంకను భారత బౌలర్లు ముప్పుతిప్పలు పెట్టారు. వైష్ణవి శర్మ (4-1-3-1), షబ్నమ్




షకీల్ (4-1-9-2), పరునిక సిసోడియ (4-0-7-2), విజే జోషిత (3-0-17-2), అయుషి శుక్లా (4-0-13-1) ధాటికి శ్రీలంక నిర్ణీత ఓవర్లు బ్యాటింగ్ చేసి కేవలం 58 పరుగులు మాత్రమే చేయగలిగింది. వైష్టవి శర్మ సంధించిన బంతులను ఎదుర్కోలేక లంక బ్యాటర్లు నానా అవస్థలు పడ్డారు. లంక ఇన్నింగ్స్‌లో ఒకే ఒక్కరు (రష్మిక (15)) రెండంకెల స్కోర్ చేశారు. మిగతా 10 మంది ఆటగాళ్లు సింగిల్ డిజిట్ స్కోర్లకే పరిమితమయ్యారు. కాగా, ఈ టోర్నీలో భారత్, వెస్టిండీస్, మలేసియా, శ్రీలంక జట్లపై ఘన విజయాలు సాధించి సూపర్-6లోకి ప్రవేశించింది. గ్రూప్ ఏలో భారత్, శ్రీలంక, వెస్టిండీస్ తొలి మూడు స్థానాల్లో ఉన్నాయి. మిగతా గ్రూప్‌ల విషయానికొస్తే, గ్రూప్ బిలో ఇంగ్లండ్, యూఎస్‌ఏ, ఐర్లాండ్. గ్రూప్ సిలో సౌతాఫ్రికా, నైజీరియా, న్యూజిలాండ్.. గ్రూప్ డిలో ఆస్ట్రేలియా, బంగ్లాదేశ్, స్కాట్లాండ్ తొలి మూడు స్థానాల్లో ఉన్నాయి.

# డోపింగ్ టెస్ట్‌లో భారత్ స్టార్లు

## బుమ్రా, సూర్య, సంజు మరో 8 మంది

## మహిళల్లో షఫాలీ, దీప్తి, రేణుక

**ఢిల్లీ:** జాతీయ డోపింగ్ నిరోధక సంస్థ (నాడా)లో కొత్తగా 14 మంది క్రికెటర్ల పేర్లు చేర్చారు. భారత్ పురుషుల క్రికెట్ టీమ్ నుండి 11 మంది మహిళల జట్టు నుండి ప్లేయర్లు ఉన్నారు. డోపింగ్ పరీక్షలు (మత్తు పదార్థాలు తీసుకోసం) నిర్వహించేందుకు వీలుగా తయారు చేసిన రిజిస్టర్ టెస్టింగ్ పూల్ (ఆర్‌టీపీ)-2025 జాబితాలో వీరిని కొత్తగా చేర్చారు. భారత్ టీ20 కెప్టెన్




సూర్యకుమార్‌యాదవ్, టాప్ పేసర్ జస్‌ప్రీత్ బుమ్రాతో పాటు, మరో 9 మందిలో భారత్ క్రికెట్ కంట్రోల్ బోర్డు కాంట్రాక్టు క్రికెటర్లు శుభ్‌మన్ గిల్, రిషబ్ పంత్, హార్దిక్ పాండ్యా, శ్రేయస్ అయ్యర్, కేఎల్ రాహుల్, యశస్వి జైస్వాల్, అర్ష్‌దీప్ సింగ్, సంజు శాంసన్, తిలక్ వర్మ పేరు కూడా డోపింగ్ జాబితాలో చేరాయి. అలాగే భారత్ మహిళా క్రికెట్ జట్టుకు సంబంధించి ముగ్గురు క్రికెటర్లలో షఫాలీవర్మ, దీప్తిశర్మ, రేణుకాసింగ్ పేర్లను కూడా డోపింగ్ టెస్టు జాబితాలో చేర్చారు. డోపింగ్ నిరోధక పరీక్షలు నిర్వహించేందుకు వీలుగా వీరిని అందుబాటులో ఉండాలని ఆదేశించింది. అంతర్జాతీయ డోపింగ్ నిరోధక సంస్థ నిబంధనల ప్రకారం ఈ ఏడాదిలో ఏ సమయంలో నైనా వీరి శాంపిల్సును అధికారులు సేకరిస్తారు. ఇందుకు అనుగుణంగా డోపింగ్ పరీక్షలకు అందుబాటులో వీరు ఉండాల్సి ఉంటుంది. కాగా డోపింగ్ పరీక్షలకు హాజరు కాకపోతే దానికి సదరు ఆటగాడే బాధ్యత వహించాల్సి ఉంటుంది. ఏడాది కాలంలో ఏదైనా కారణంతో మూడు సార్లు డోపింగ్ పరీక్షలకు హాజు కాకుండా ఉన్నట్లయితే డోపింగ్ నిబంధనల ఉల్లంఘన కింద జాతీయ డోపింగ్ నిరోధక సంస్థ వారిపై చర్యలు తీసుకుంటుంది. కాగా 2019 నుంచే నాడా పరిధిలోకిక్రికెటర్లు రాగా.. ఓవరాల్గా అన్ని క్రీడాంశాల్లో కలిపిప్రస్తు ప్రస్తుతం 227 మందిభారత ప్లేయర్లు ఈ జాబితాలో ఉన్నారు. తాము ఎప్పుడు, ఎక్కడ ఉంటామో చెబుతూ అధికారుల కోసం ఆటగాళ్లు అందుబాటులో ఉండాలి. తమ చిరునామా, ప్రాక్టీస్, ప్రయా ప్రణాలు, మ్యాచ్‌ల షెడ్యూల్ వంటి వివరాలు కూడా వారు అందజేయాల్సి ఉంటుంది.



# వారి పైనే ఆశలు

## ఐపిఎల్ తొలి ట్రోఫీ గెలవడమే లక్ష్యం

## వ్యూహాత్మకంగా రాయల్ ఛాలెంజర్ బెంగళూరు

**ఢిల్లీ:** క్రికెట్ అభిమానులు ఆసక్తిగా ఎదురుచూస్తున్న ఇండియన్ ప్రీమియర్ లీగ్ (ఐపీఎల్)-2025 సీజన్ త్వరలో ప్రారంభం కాబోతోంది. ఈ ఐపీఎల్‌లో రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు తమ తొలి ట్రోఫీ గెలిచే అవకాశం పై ఆశలు పెట్టుకుంది. విజయ్ హజారే ట్రోఫీ 2024-25లో రాణించిన రాయల్ ఛాలెంజర్స్ ఆటగాళ్లు ఈ సీజన్‌లో తమ ఫామ్‌తో ప్రత్యేకంగా నిలిచారు. మిగతా జట్లపై పైచేయి సాధించడంలో కీలక పాత్ర పోషించగల ముగ్గురు ఆటగాళ్లపై బెంగుళూరు ఫ్రాంచైజీ దృష్టి సారించింది. విజయ్ హజారే ట్రోఫీ 2024-25లో రజత్ పాటిదార్, కృనాల్ పాండ్యా, దేవదత్ పడిక్కల్ అద్భుత ప్రదర్శన చేశారు. పాటిదార్ తన స్థిరత్వంతో, కృనాల్ తన ఆల్‌రౌండ్ ప్రతిభతో, పడిక్కల్ తన స్ట్రాంగ్ ఆరంభాలతో ఆకట్టుకున్నారు. దీంతో ఇప్పుడు రాయల్ ఛాలెంజర్స్ ఐపీఎల్ 2025లో ఈ ముగ్గురు ఆటగాళ్ల ప్రదర్శనతో తమ జట్టు విజయాలపై ఆశలు పెట్టుకుంది. గత ఐపీఎల్ సీజన్లలో రాయల్ ఛాలెంజర్స్ బెంగుళూరు తరపున నిలకడగా రాణించిన రజత్ పాటిదార్, ఈ సారి విజయ్ హజారే ట్రోఫీలో మరో అద్భుత ప్రదర్శన చేశాడు. మధ్యప్రదేశ్‌కు ప్రాతినిధ్యం వహిస్తూ, 6 ఇన్నింగ్స్‌లలో 56.50 సగటుతో 226 పరుగులు చేసి ఆకట్టుకున్నాడు. ఇందులో 132 పరుగుల అద్భుత ఇన్నింగ్స్, అతని స్థిరత్వం, దూకుడును రుజువు చేసింది. ఇక బరోడాకు ప్రాతినిధ్యం వహించిన కృనాల్ పాండ్యా, బ్యాట్‌తో పాటు, బాల్‌తో కూడా అద్భుతమైన ప్రదర్శన ఇచ్చాడు. 7 ఇన్నింగ్స్‌లలో 256 పరుగులు సాధించి, రెండు అర్ధశతకాలు నమోదు చేశాడు. బౌలింగ్‌లో 11 వికెట్లు తీసి తన ఆల్‌రౌండ్ ప్రతిభను చూపించాడు. రాయల్ ఛాలెంజర్స్‌లో కృనాల్ పాత్ర కీలకంగా ఉంటుంది. ఇక ఎడమచేతి ఓపెనర్ దేవదత్ పడిక్కల్ విజయ్ హజారే ట్రోఫీలో మంచి ప్రదర్శన చేశాడు. 3 ఇన్నింగ్స్‌లలో 196 పరుగులు సాధించి, ఒక శతకం, ఒక అర్ధశతకం నమోదు చేసుకున్నాడు. 84.55 స్ట్రైక్ రేట్, 65.33 సగటు అతని స్థిరత్వాన్ని చూపించాయి. ఆరంభంలో పటిష్ట భాగస్వామ్యాలు అందించడంలో పడిక్కల్ కీలకంగా ఉంటాడు. పాటిదార్ స్థిరత్వం, కృనాల్ ఆల్‌రౌండ్ ప్రతిభ, పడిక్కల్ స్థిరమైన ఆరంభాలు జట్టుకు విజయాలను అందించడంలో కీలక పాత్ర పోషించనుండటంతో ఈ సీజన్‌లో వీరి ప్రదర్శన ఐపీఎల్ ట్రోఫీగెలవడానికి ముఖ్యమైన పాత్రగా నిలుస్తుందని రాయల్ ఛాలెంజర్స్ బెంగుళూరు ఫ్రాంచైజీ భావిస్తోంది.

## ఆరంభంలోనే ఓటమిపాలైన

# సింధు, ఆకర్షి, అనుపమ

**ఢిల్లీ:** ఇండోనేసియా మాస్టర్స్-500 టోర్నీలో భారత్ మహిళా స్టార్‌లు తీవ్ర నిరాశ పరిచారు. పివి సింధు, ఆకర్షి కశ్యప్, అనుపమ ఉపాధ్యాయ్, రక్షిత శ్రీ, తాన్యా హేమంత్‌లు ఆరంభంలోనే ఓటమి పాలయ్యారు. ఈ ఏడాది బరిలోకి దిగిన రెండో టోర్నమెంట్‌లోనూ భారత స్టార్ షట్లర్ పీవీ సింధుకు నిరాశ ఎదురైంది. క్వార్టర్ ఫైనల్లో నిష్క్రమించిన సింధు ఇండోనేసియా మాస్టర్స్-500 టోర్నమెంట్‌లో తొలి రౌండ్లోనే ఇంటిదారి పట్టింది. జకార్తాలో జరిగిన మహిళల సింగిల్స్ తొలి రౌండ్‌లో ప్రపంచ 32వ ర్యాంకర్ వియత్నాంకు చెందిన థుయి లిన్ నుయెన్ 22-20, 21-12తో సింధుపై సంచలన విజయం సాధించింది. చేజేతులా తొలి గేమ్‌ను చేజార్చుకున్న సింధు రెండో గేమ్‌లోనూ తడబడింది. ఆరంభంలోనే 1-6తో వెనుకబడిన సింధు, ఆ తర్వాత కోలుకో లేకపోయింది. ఇక మహిళల సింగిల్స్‌లో పోటీపడ్డ ఇతర భారత క్రీడాకారిణులు ఆకర్షి కశ్యప్, అనుపమ ఉపాధ్యాయ్, రక్షిత శ్రీ, తాన్యా హేమంత్ కూడా తొలి రౌండ్‌లోనే ఓడిపోయారు. ఆకర్షి 10-21, 13-21తో ప్రపంచ మాజీ ఛాంపియన్ జపాన్‌కు చెందిన నోజోమి ఒకుహారా చేతిలోను, అనుపమ 12-21, 5-21తో పారిస్



ఒలింపిక్స్ కాంస్య పతక విజేత ఇండోనేసియాకు చెందిన గ్రెగోరియా మరిస్కా టున్ జుంగ్ చేతిలో, తాన్యా 14-21, 11-21తో ప్రపంచ మాజీ చాంపియన్, థాయ్‌లాండ్‌కు చెందిన రచనోక్ చేతిలో, రక్షిత శ్రీ 17-21, 19-21తో జపాన్‌కు చెందిన టొమోక మియకాజి చేతిలో పరాజయం పాలయ్యారు. కాగా మహిళల డబుల్స్ తొలి రౌండ్‌లో తనీషా క్రాస్టో-అశ్విని పొన్నప్ప (భారత్) ద్వయం 21-6, 21- 14తో థాయ్‌లాండ్‌కు చెందిన ఒర్నిచా-సుకిత్త జోడీపై గెలిచి ప్రిక్వార్టర్ ఫైనల్‌కు చేరింది. ఇక మిక్స్‌డ్ డబుల్స్ తొలి రౌండ్‌లో భారత్‌కు చెందిన గద్దె రుత్విక శివాని-రోహన్ కపూర్ జోడీ 9-21, 13-21తో ఇంగ్లండ్‌కు చెందిన గ్రెగొరీ మేర్స్-జెన్నీ మేర్స్ జంట చేతిలో ఓడిపోగా, భారత్‌కు చెందిన ధ్రువ్ కపిల-తనీషా క్రాస్టో ద్వయం 21-18, 21-14తో ఇండోనేసియాకు చెందిన అద్నాన్ మోలానా-ఇందా చాయసారి జోడీపై గెలిచింది.

# స్వల్ప లాభాల్లో ముగిసిన స్టాక్ మార్కెట్లు

**ముంబై, జనవరి 25:** దేశీయస్టాక్ మార్కెట్ సూచీలు స్వల్ప లాభాల్లో ముగిశాయి. అంతర్జాతీయ మార్కెట్లలో మిశ్రమ సంకేతాల మధ్య ఉదయం ఫ్లాట్‌గా ప్రారంభమైన సూచీలు, ఆటో, ఐటి కంపెనీల షేర్ల మద్దతుతో రాణించాయి. అల్ట్రాటెక్ సిమెంట్, మహీంద్రా అండ్ మహీంద్రా, సన్‌ఫార్మా వంటి షేర్లు సూచీలకు అండగా నిలిచాయి. దీంతో సూచీలు స్వల్ప లాభాల్లో ముగిసాయి. సెన్సెక్స్ ఉదయం 76,414.52 వద్ద ఫ్లాట్‌గా ప్రారంభమైంది. ప్రారంభంలోనే కాస్త ఒత్తిడికి లోనైన సూచి ఇంట్రాడేలో 76,202.12 పాయింట్ల వద్ద కనిష్టానికి చేరింది. ఐటి, ఆటో రంగ షేర్లలో ఇన్వెస్టర్లు కొనుగోళ్లకు దిగగా, ఇంట్రాడేలో 76,743.54 పాయింట్ల వద్ద గరిష్టానికి చేరింది. చివరికి సెన్సెక్స్ 115 పాయింట్లు లాభపడి 76,520.38 పాయింట్ల వద్ద ముగిసిందఇ. నిఫ్టీ 50 పాయింట్ల లాభంతో 23,205.35 పాయింట్ల వద్ద నిలిచింది. అల్ట్రాటెక్ సిమెంట్, మహీంద్రా అండ్ మహీంద్రా, సన్‌ఫార్మా, జొమాటో, టెక్ మహీంద్రా, టాటా స్టీల్, టాటా మోటార్స్, టైటాన్, ఐటిసి, బజాజ్ ఫైనాన్స్ వంటి షేర్లు లాభాల్లో ముగిసాయి. కోటాక్ మహీంద్రాబ్యాంకు, హెచ్‌సిఎల్ టెక్నాలజీ, పవర్ గ్రిడ్ కార్పొరేషన్, రిలయన్స్ ఇండస్ట్రీస్, ఎస్‌బిఐ, హిందు స్థాన్ యూనిలీవర్ వంటి షేర్లు నష్టాల్లో ముగిసాయి.




# ట్రంప్ వార్నింగ్‌కు బడ్జెట్‌తో నిర్మలమ్మ రియాక్షన్!

**వాషింగ్టన్, జనవరి 23:** అమెరికా 47వ అధ్యక్షుడిగా డొనాల్డ్ ట్రంప్ సోమవారం ప్రమాణ స్వీకారం చేసిన సంగతి మీ అందరికి తెలిసిందే. అయితే అమెరికా అధ్యక్షుడిగా పదవీ బాధ్యతలు చేపట్టిన తొలిరోజే తన ప్రసంగంతో ప్రపంచం దృష్టిని తన వైపు తిప్పుకున్నారు. దిగుమతులపై అదనపు సుంకాలు, పనామా కెనాల్ పునరుద్ధరణ, అక్రమ వలస దారుల బహిష్కరణపై ఆయన తన ప్రసంగంతో ప్రపంచ వ్యాప్తంగా సంచలనం సృష్టించారు. ముఖ్యంగా విదేశాలు పన్నులు వేస్తే వాటిపై కూడా పన్ను వేస్తామంటూ, డాలర్ వినియోగాన్ని తగ్గించే బాటలో పయనించే ఏ దేశంతోనైనా అమెరికా వాణిజ్య యుద్ధానికి సిద్ధమనే ధీమాను వ్యక్తం చేశారు. దీంతో ప్రపంచ వ్యాప్తంగా ట్రంప్ చేసిన వ్యాఖ్యలు పెను సంచలనం సృష్టించింది. అమెరికాకు భరత్ మంచి మిత్రదేశమే అయినప్పటికీ ట్రంప్ తొలి టర్మ్ నుంచి ఎన్నో పాఠాలు నేర్చుకుంది. ఇప్పుడు పన్నులు విధిస్తే మేం కూడా పన్నులు వేస్తామంటూ భారత్‌ను ట్రంప్ హెచ్చరించారు. ట్రంప్ టారిఫ్ బెదిరింపులను పక్కన పెడితే, భవిష్యత్తులో ఎదురయ్యే



వాణిజ్య సవాళ్లను పరిష్కరించడంలో రాబోయే కేంద్ర బడ్జెట్ కీలకపాత్ర పోషిస్తుంది. ఫెడరల్ ప్రభుత్వం యునైటెడ్ స్టేట్స్‌తో సహా అంతర్జాతీయ భాగస్వాములతో వాణిజ్య ఒప్పందాలను భారత్ తిరిగి చర్చించవచ్చు. రాబోయే కేంద్ర బడ్జెట్‌లో ఆకర్షణీయమైన ప్రోత్సాహకాలు ఆత్మనిర్భార్ భారత్‌లో మరిన్ని విదేశీ పెట్టుబడులను ఆకర్షించడంలో సహాయపడతాయి. అయితే అమెరికా సహా చైనాకాకుండా ఇతర మిత్రదేశాలతో భారతదేశ ద్వైపాక్షిక వాణిజ్య ఒప్పందాలను బలోపేతం చేయడం మన వాణిజ్య పరిధులను విస్తరించడంలో సహాయపడుతుంది. ఇండియాకి చెందిన సబ్రా మాట్లాడుతూ, దేశీయ ఉత్పత్తిని ప్రోత్సహించే లక్ష్యాలకు అనుగుణంగా వాణిజ్య విధానాలను నిర్ధారించడానికి ఇప్పటికే ఉన్న ఫ్రీ ట్రేడ్ ఒప్పందాలను కేంద్ర ప్రభుత్వం సమీక్షించవచ్చు. ఈ ఫ్రీ ట్రేడ్ ఒప్పందాల కింద ప్రిఫరెన్షియల్ దిగుమతి సుంకాల హేతుబద్ధీకరణ చౌక దిగుమతుల ప్రవాహాన్ని తగ్గించడానికి ఇంకా దేశీయ పరిశ్రమలకు మద్దతునిస్తుందని ఆయన అన్నారు. విభజన దిశగా సాగుతున్న ప్రపంచంలో అనుకూల మైన బడ్జెట్ విధానాలను ప్రవేశపెట్టడం ద్వారా ఒకే అభిప్రాయాలు కలిగిన విదేశీ భాగస్వాములతో కలిసి పనిచేయడం భారతదేశానికి సహాయం చేస్తుంది. దేశీయ ఉత్పత్తిని పెంచడానికి, కస్టమ్స్ సుంకాలను సింప్లిఫై చేయడానికి ఇంకా ఉత్పత్తి ఆధారిత ప్రోత్సాహకాలను విస్తరించడానికి చర్యలు తీసుకోవాలి.

# విప్రోలో 5వేల కొత్త ఉద్యోగాలు

**ముంబై, జనవరి 23:** ప్రపంచవ్యాప్తంగా టెక్, బ్యాంకింగ్, ఎన్బీఎఫ్సీ కంపెనీలకు ప్రస్తుతం బెస్ట్ డెస్టినేషన్ కింద భారతదేశంలోని హైదరాబాద్ కొనసాగుతోంది. అనేక జీసీసీలు కూడా తమ కెపాసిటీ సెంటర్లను ఏర్పాటు చేసుకునేందుకు తెలంగాణను ఉత్తమ ఎంపికల్లో ఒకటిగా ఇప్పటికే కొనసాగిస్తున్నాయి. ఈ సమయంలో భారతీయ టాప్ టెక్ కంపెనీలు కూడా దీనిని లెవరేజ్ చేసుకునేందుకు విస్తరణ బాట పడుతున్నాయి. అవును రెండు రోజుల కింద టాప్ టెక్ కంపెనీల్లో ఒకటిగా ఉన్న హెచ్సీఎల్ టెక్నాలజీస్ ప్రతినిధులు దావోస్ వేదికగా హైదరాబాదులో తమ కార్యకలాపాలను రానున్న నెలలో విస్తరించటం ద్వారా కొత్తగా 5000 ఉద్యోగాల కల్పన జరగనుందని ప్రకటించారు. దీనిని మరచిపోకమునుపే తాజాగా విప్రో కూడా శుభవార్త చెప్పింది. దీంతో రెండు తెలుగు రాష్ట్రాల్లోని టెక్కీలు హర్షం వ్యక్తం చేస్తున్నారు. వివరాల్లోకి వెళితే టాప్5 భారతీయ ఐటీ సేవల కంపెనీల్లో ఒకటిగా ఉన్న విప్రో తన హైదరాబాదు క్యాంపస్ విస్తరించాలనున్నట్లు ప్రకటించింది. దీనిలో భాగంగానే ఫైనాన్షియల్ డిస్ట్రిక్ట్‌లోని గోపనపల్లిలో కొత్తగా మరో ఐటీ సెంటర్ నెలకొల్పనున్నట్లు వెల్లడించింది. కొత్తగా ఏర్పాటు చేసే ఈ సెంటర్ ద్వారా దాదాపు 5000 మంది ఉద్యోగ అవకాశాలు లభిస్తాయని తెలుస్తోంది. వాస్తవానికి దావోస్ వేదికగా జరుగుతున్న వ్యాపార చర్చల్లో పాల్గొన్న విప్రో ఎగ్జిక్యూటివ్ ఛైర్మన్ రిషద్ ప్రేమ్‌జీ సీఎం రేవంత్ రెడ్డి, మంత్రి శ్రీధర్ బాబులతో చర్చల తర్వాత దీనిని ప్రకటించారు. దేశీయ ఐటీ కంపెనీలు విస్తరణకు హైదరాబాదును అనుకూలమైన నగరంగా ఎంపిక చేయటంతో సాంకేతిక రంగంలో తెలంగాణ వేగంగా వృద్ధిని సాధించటంతో పాటు స్థానిక యువత కు మెరుగైవ ఉపాధి అవకాశాలను కల్పిస్తుందని నిపుణులు అభిప్రాయపడుతున్నారు. విప్రో ప్రకటించిన కొత్త సెంటర్ నిర్మాణం పూర్తి చేసుకుని అందుబాటులోకి రావటానికి కనీసం 23 ఏళ్ల సమయం పడుతుందని తెలుస్తోంది. ప్రేమ్‌జీ ప్రకటనపై సీఎం రేవంత్ రెడ్డి హర్షం వ్యక్తం చేశారు. వ్యాపారాలకు అనువైన వాతావరణం కల్పించేందుకు తమ ప్రభుత్వం కట్టుబడి ఉందని హామీ ఇచ్చారు. ఇదే క్రమంలో విస్తరణపై స్పందిస్తూ కొత్త ఆవిష్కరణలను ప్రోత్సహించేందుకు, అవకాశాలు సృష్టించడానికి ప్రభుత్వంతో కలిసి పనిచేయటం ఆనందంగా ఉందని విప్రో ఎగ్జిక్యూటివ్ చైర్మన్ రిషద్ ప్రేమ్‌జీ పేర్కొన్నారు.




# ఉబెర్, ఓలాకు కేంద్రం నోటీసులు

**న్యూఢిల్లీ, జనవరి 23:** యాప్ ఆధారంగా క్యాబ్ సర్వీసులు అందిస్తున్న ఉబెర్ సంస్థలపై ఇటీవల ఫిర్యాదులు ఎక్కువ కావడంతో కేంద్ర వినియోగదారుల మంత్రిత్వ శాఖ స్పందించింది. ఆ రెండు సంస్థలకు నోటీసులు జారీచేసింది. ఈ తరహా యాప్‌లు ఫోన్ ధరను బట్టి ఛార్జీలు వసూలు చేస్తున్నాయంటూ ఎప్పటి నుంచో ఆరోపణలు ఉన్నాయి. ఆండ్రాయిడ్, ఐఒఎస్ అనే తేడా మాత్రమే కాకుండా ఫోన్ రేటును బట్టి కూడా ధరల్లో తేడా ఉంటోందని పలువురు వినియోగదారులు సోషల్ మీడియా వేదికగా ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఈనేపథ్యంలో ఆరోపణలపై పూర్తి వివరణ ఇవ్వాలని ఉబెర్, ఓలా సంస్థలను వినియోగదారుల మంత్రిత్వ శాఖ ఆదేశించింది. మరోవైపు ఒకే సర్వీసుకు ఈరెండు సంస్థలు వేర్వేరుఛార్జీలు వసూలు చేస్తున్నట్లు ఫిర్యాదులు వచ్చాయి. దీనిపైనా కేంద్ర వినియోగ దారుల రక్షణ సంస్థ చర్యలకు ఉపక్రమించింది. ఒకేసర్వీసుకు రెండు వేర్వేరు ధరలు ఎలా నిర్ణయిస్తున్నారో వివరణ ఇవ్వాలని ఆదేశించింది. ధరల్లో వ్యత్యాసం ఉన్నట్లు స్పష్టంగా అర్థమవుతోందని సిసిపిఎ పేర్కొంది. ఛార్జీల విషయంలో నిజాయితీ, పారదర్శకత తీసుకొచ్చేందుకు సరైన వివరణతో రావాలని పేర్కొంది.



# ఆపిల్‌కు కేంద్రం హెచ్చరిక

**వాషింగ్టన్, జనవరి 23:** ప్రముఖ టెక్ సంస్థ ఆపిల్‌కు చుక్కెదురైంది. ఐఫోన్‌లలో ఐఒఎస్ 18ప్లస్ సాఫ్ట్‌వేర్ అప్‌డేట్‌లోని లోపాలకు సంబంధించిన ఫిర్యాదులపై కేంద్ర వినియోగదారుల రక్షణ సంస్థ (సిసిపిఎ) తాజాగా నోటీసులు జారీచేసింది. ఈ విషయాన్ని వినియోగదారుల వ్యవహారాల మంత్రి ప్రహ్లాద్ జోషి గురువారం సోషల్ మీడియా వేదికగా తెలిపారు. ఇటీవల తమ ఐఫోన్‌లలో ఐఒఎస్ 18 ప్లస్ సాఫ్ట్‌వేర్ అప్‌డేట్ చేసిన తర్వాత సమస్యలు వస్తున్నట్లు యూజర్లు ఫిర్యాదు చేశారు. ఈ నేపథ్యంలో సిసిపిఎ రంగంలోకి దిగింది. వారి ఫిర్యాదుల మేరకు కేంద్ర వినియోగ దారుల రక్షణ సంస్థ ద్వారా నోటీసు లు పం పించామని మంత్రి ప్రహ్లాద్ జోషి తెలిపారు. వచ్చిన వినతులు పరిశీలించిన తర్వాతే ఈ నిర్ణయం తీసుకున్నామని వెల్లడించారు. సాఫ్ట్‌వేర్ అప్‌డేట్ తర్వాత తలెత్తిన సాంకేతిక సమస్యలపై ఆపిల్ వివరణ ఇవ్వనుంది.



# వాణిజ్యం

## ట్రంప్ మద్దతుతో 'స్టార్‌గేట్' ఎఐ ప్రాజెక్ట్..

**వాషింగ్టన్, జనవరి 23:** రెండోసారి అమెరికా అధ్యక్షుడిగా బాధ్యతలు చేపట్టిన డొనాల్డ్ ట్రంప్ ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్‌లో గ్లోబల్ ఆధిపత్యం కోసం ముగ్గురు టెక్ దిగ్గజాలను ఏకం చేసి, ప్రపంచంలోనే అతిపెద్ద ఏఐ ప్రాజెక్టను ఏర్పాటు చేశారు. ఓపెన్ఎఐ, ఒరాకిల్, సాఫ్ట్‌బ్యాంక్‌లతో కూడిన జాయింట్ వెంచర్ ప్రాజెక్ట్అయిన దీనికి స్టార్‌గేట్ అని పేరు పెట్టారు. వైట్‌హౌస్‌లో జరిగిన ప్రత్యేక విలేకరుల సమావేశంలో డొనాల్డ్ ట్రంప్ ఈ విషయాన్ని ప్రకటించారు. అయితే ఈ మెగా ప్రాజెక్టుపై టెస్లా, స్పేస్ఎక్స్, ఎక్స్‌ఏఐ సీఈఓ ఎలాన్ మస్క్ సందేహం వ్యక్తం చేశారు. ప్రతిష్ఠాత్మక ప్రాజెక్ట్‌కు నాయకత్వం వహించే బృందంలో చాట్‌జీపీటీ మేకర్, ఓపెన్ఏఐ వ్యవస్థాపకుడు సామ్ ఆల్ట్‌మాన్, ఒరాకిల్ ఛైర్మన్ లారీ ఎల్లిసన్, సాఫ్ట్‌బ్యాంక్ సీఈఓ మసయోషి సన్ ఉన్నారు. స్టార్‌గేట్



ప్రాజెక్ట్‌ను అధికారికంగా ప్రారంభించేందుకు వైట్‌హౌస్‌లో అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్‌తో కలిసి మూడు సంస్థల సీఈఓలు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ట్రంప్ మాట్లాడుతూ, ఇది చరిత్రలో అతిపెద్ద ఏఐ మౌలిక సదుపాయాల ప్రాజెక్ట్ అని పేర్కొన్నారు. వచ్చే నాలుగు సంవత్సరాలలో మొత్తం 500 బిలియన్ డాలర్ల పెట్టుబడిని కలిగి ఉంటుందని తెలిపారు. దీనిలో భాగంగా మొదటి విడతలో 100 బిలియన్ డాలర్లు తక్షణమే కేటాయించబడతాయన్నారు. ఇక ఈ ప్రాజెక్ట్ అమెరికాలో 1,00,000 కంటే ఎక్కువ ఉద్యోగాలను సృష్టిస్తుందని చెప్పారు. స్టార్‌గేట్‌పై మస్క్ విమర్శ డొనాల్డ్‌ట్రంప్ అతిపెద్దమద్దతుదారులలో ఒకరైన ఎలాన్ మస్క్ ఈ భాగస్వామ్యానికి దూరంగా ఉన్నారు. ఇటీవల ఓపెన్ఏఐ, దాని నాయకత్వంపై విమర్శలు చేసిన మస్క్, స్టార్‌గేట్ సాధ్యాసాధ్యాలపై సందేహాన్ని వ్యక్తం చేశారు. తన సోషల్ మీడియా ప్లాట్‌ఫారమ్ ఎక్స్‌లో మస్క్ ఓపెన్ఏఐ ప్రకటనపై స్పందించారు.

Printed and Published by GireeshSanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., at D.No. 396, Lower Tankbund, Hyderabad - 500 080 Phone : 2764 4999. Fax: 040-27642512, RNI No. 62142/95, Editor : *DamerlaSai Baba, *responsible for selection of news under the PRB Act. Regd.: No.HSD/337/21-22 Air Surcharge: Delhi : 40 Ps.